తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం




శనివారం డిసెంబర్ 27 2025 | సంపుటి :03 | సంచిక :176 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## మా అయ్య మొగోడు..
## తెలంగాణ తెచ్చిన మొనగాడు

- మా అయ్య పేరు బరాబర్ చెప్పకుంటా
- రేవంత్ రెడ్డి చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు
- దమ్ముంటే ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ నేర్చుకో
- ఢిల్లీకి సంచులు మోసి పదవి కాపాడుకోవడం కాదు
- ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాలి
- బిఆర్ఎస్‌లో ఉంటే ఆరికెపూడి ఎక్కడికి పోయినట్లు
- సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్



కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్‌కు సీఎం రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చస్తాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు దోసల అనిల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరస్వాగతం పలికారు. పేజి 2లో

# సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు

## అవార్డులను అందచేసిన రాష్ట్రపతి ముర్ము



### భారత క్రికెట్ యువ సంచలనం
## వైభవ్ సూర్యవంశీ
**రాష్ట్రపతి చేతుల మీదుగా బాల పురస్కార్ స్వీకరణ**

భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. 14 ఏళ్లకే వరల్డ్ రికార్డ్స్ క్రియేట్ చేస్తున్న ఈ చిచ్చరపిడుగును.. ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ వరించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అతడు శుక్రవారం పేజి 2లో




న్యూఢిల్లీ వేదికగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఢిల్లీలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిన్నారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావరణం, ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు అనే ఆరు విభాగాల్లో సృజనాత్మకత చూపించిన వారికి అందించారు. అవార్డు గెలుచుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. వారి సాహసాలు, విజ్ఞానం దేశానికి గర్వకారణం ఆమె ప్రశంసించారు. వయసుకు మించి ధైర్యసాహసాలు, ప్రతిభను ప్రదర్శించే చిన్నారులకు 'వీర్ బాల్ దివస్' సందర్భంగా ఏటా పురస్కారాలు అందిస్తారు. పేజి 2లో

# వేములవాడ రాజన్న
## ఆలయానికి పోటెత్తిన భక్తులు



వేములవాడ: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ముందు భక్తులు వేములవాడ రాజన్నకు కోడె మొక్కులతో పాటు వివిధ ఆర్జిత సేవల మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. దీనికి తోడు వరుస సెలవులు రావడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కలు చెల్లించుకొని అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని బోనాలు, పట్నం మొక్కులు చెల్లించారు. పేజి 2లో

# విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేయాలి



- బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి
- నిమ్మకూరు పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భువనేశ్వరి

# మన్మోహన్ సింగ్‌కు సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,డిసెంబర్ 26: మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మొదటి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ఘనంగా నివాళి అర్పించారు. మన్మోహన్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జూబ్లీ హిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి సిఎం తదితరులు నివాళులు అర్పించారు. ఈ క్రయక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డిలు ఉన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యింది



**గజ్వేల్ నియోజకవర్గంలోనే సర్పంచ్‌లు గెలవలేదు**
**కెఇఆర్‌కు అందుకే గుబులు పట్టుకుంది**
**మంత్రి వివేక్ వెంకటస్వామి ఎద్దేవా**

బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యిందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. అందుకే కేసీఆర్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మెదక్ జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి.. గజ్వేల్ లో తొంబైకి పైగా స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిచారని అన్నారు. దీంతో కేసీఆర్ గుండెల్లో గుబులు మొదలైందని ఎద్దేవా చేశారు. ఓటమిని భరించలేక తోలు తీస్తా అని కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలకు దిగుతున్నారని అన్నారు.

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగం మానేసి.. గంజాయి తరలిస్తూ పోలీసులకు చిక్కిన యువతి



నర్సీపట్నం అర్బన్: అనకాపల్లి జిల్లా నాతవరం పోలీసులు శుక్రవారం గంజాయి ముఠాని అరెస్టు చేశారు. కేసు వివరాలను నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు మీడియాకు వివరించారు. నిందితుల నుంచి 74 కిలోలు గంజాయి, కారు, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ మొత్తం రూ.33 లక్షలు ఉంటుందని తెలిపారు. పేజి 2లో

## కారును ఢీకొట్టిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ముగ్గురి మృతి




గుంటూరు రూరల్: ఆగి ఉన్న కారును ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. గుంటూరు జిల్లా నల్లపాడు స్టేషన్ పరిధి అంకిరెడ్డిపాలెం సమీపంలోని జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతులను తెలంగాణలోని సూర్యాపేటకు చెందిన సుశీల(64), వెంకయ్య(70), మహేశ్(28)గా గుర్తించారు. తిరుపతి నుంచి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. మృతదేహాలను నల్లపాడు పోలీసులు ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు..
## ఆరా మస్తాన్‌ను రెండోసారి విచారించిన సిట్



ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సాక్షి ఆరా మస్తాన్ సిట్ విచారణ ముగిసింది. రెండున్నర గంటల పాటు మస్తాన్‌ను విచారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు రెండో సారి ఆయన స్టేట్‌మెంట్‌ను నమోదు చేశారు. పేజి 2లో



# సంపాదకీయం

## ఇది సకాలపు సబబేనా

జిలుగువెలుగుల భారత్ గురించి మనం వినని రోజంటూ ఉండదు. ఉరుకులు పరుగులు తీస్తున్న మన ఆర్థిక వ్యవస్థ గురించీ, క్రమం తప్పకుండా ఐదేళ్లకొకసారి శాంతియుతంగా ప్రభుత్వాలను మార్చుకుంటున్న మన ప్రజాస్వామ్యం ఘనత గురించీ ఇంటా బయటా చాలా ప్రశంసలూ వినపడతాయి. ప్రశంసలన్నిటినీ వొట్టి ప్రచారాలుగా, అతిశయోక్తులుగా కొట్టేయటం తేలిక! విశ్లేషించటమే కష్టం! వాస్తవాలనూ ప్రశంసలనూ తక్కెడలో పెట్టి ఒకదానికొకటి సరిగ్గా తూగుతున్నాయా? లేదా? అని బేరీజు వేసుకుంటే దిద్దుబాట్ల అవసరాలు కనపడతాయి. వాటికి సంసిద్ధతను వ్యక్తంచేయటమే ఇప్పుడున్న పరిస్థితుల్లో చాలా సాహసంతో కూడిన పని! ఆరోగ్యకరమైన, నిర్మాణాత్మక విమర్శలు చేయటానికి ప్రజాస్వామ్యాల్లో కూడా ఏటికి ఎదురీదాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భావప్రకటనా స్వేచ్ఛకు తిరుగులేదన్న దేశంగా పేరొందిన అమెరికాలో కూడా దానికి వ్యతిరేక వాతావరణం విజృంభిస్తోంది. వ్యక్తుల సామాజిక మాధ్యమాల ఖాతాలను జల్లెడపట్టి ప్రభుత్వ వ్యతిరేక, అనుకూల భావాల వారీగా చిట్టాలను రూపొందిస్తున్నారు. అమెరికా విధానాలను ఎప్పుడో ఒకప్పుడు విమర్శించినవారూ, ఇప్పటికీ వాటితో ఏకీభావం లేనివారూ సైతం తగిన జాగ్రత్తలు తీసుకోవటంలో తలకిందులై పోతున్నారు!

అక్కడ సంగతి సరే.. మరిక్కడ సంగతేంటని ప్రశ్నించుకుంటే సంతృప్తికరమైన జవాబు లభించదు. రాజకీయాలనూ, ఆర్థిక విషయాలనూ నిర్మోహమాటంగా చర్చించటం అరుదైపోతోంది. రాజకీయంగా మావైపో, ఆవలివైపో అన్న ధోరణే ప్రబలిపోతోంది. దీనికి భిన్నంగా సమస్యలను సామాజిక, ఆర్థిక, న్యాయ దృష్టితో అంచనా వేయటం, మెరుగైన ముందడుగులు సూచించటం ఎవరైనా చేస్తే సకాలపు సబబుగా భావించాల్సి వస్తోంది. రాజకీయ, ఆర్థిక విశ్లేషణలో ఇప్పటికే గణనీయంగా కృషిచేసిన ఇద్దరు అధ్యాపకులు అతుల్ కోహ్లీ, కాంతా మురళి 'డెమొక్రసీ అండ్ ఇనీక్వాలిటీ ఇన్ ఇండియా' అన్న తమ తాజా రచనతో ఆ పనిని సమర్థంగా చేశారు. స్వాతంత్ర్యం సాధించిన నాటి నుంచి ఇప్పటివరకూ భారత్ చాలా కష్టతరమైన ప్రయాణాన్నే చేసింది. సాధించిన గణనీయ విజయాలూ ఉన్నాయి. గట్టిగా ఆశించినా చేరుకోలేని గమ్యాలూ ఉన్నాయి. మతతత్వంతో మొదటికే మోసంవస్తోన్న ప్రమాదాలూ నెలకొంటున్నాయి. వీటి వెనకున్న రాజకీయాలనూ, వాటితో ప్రభావితమవుతోన్న ఆర్థికరంగాన్నీ మనం లోతుగా అర్థంచేసుకోవటమే అసలు సమస్య.

దేన్నైనా ఏ దృక్పథంతో అర్థంచేసుకోవాలన్నది ఎప్పుడూ చిక్కుసమస్యగానే ఉంటుంది. మతదృక్పథంతో ప్రపంచాన్ని చూడటం ఒకరకంగా తేలికైన పని! కష్టాలకూ, నష్టాలకూ, అర్థాలకూ, అనర్థాలకూ, అసమానతలకూ, అదృష్టాలకూ, దురదృష్టాలకూ, అధోగతులకూ, పురోగతులకూ.. ఒక సకలాతీతశక్తినే కారణంగా భావిస్తే, అన్నిటిలోనూ యథాతథస్థితిని ఆమోదిస్తూ కాలాన్ని వెళ్లదీయొచ్చు. కానీ కాలమే మనిషిని ఆ తరహా ఆలోచనల్లో నిలువనీయటం లేదు. పాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించే ప్రజాస్వామ్య రాజకీయాలు, ఆర్థిక అసమానతలను ఒక పరిమితిలో ఉంచాలనే ఆధునిక దృక్పథాలు బలపడుతోన్న ప్రపంచంలో.. ఎక్కడి పరిస్థితులనైనా వాటికి అనుగుణంగానే విశ్లేషించాలన్న వివేచనే పదునుతేలుతోంది.ప్రజల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచటానికి తోడ్పడాల్సిన రాజకీయాల్లో కుల, మత అస్తిత్వాల ప్రాధాన్యం పెరగటం, ఆర్థిక అసమానతలు ఏ దేశంలో లేనంతగా పెట్రేగటం భారత్‌కు పెనుసవాళ్లుగా మారాయి. ఆర్థిక ప్రగతికి ప్రభుత్వ విధానాలు దోహదం చేసి.. పరిశ్రమలు, సంస్థల ఏర్పాటులో ప్రభుత్వం క్రియాశీలకపాత్ర పోషించి.. అవసరమైన చోట స్వయంగా స్థాపించి.. అభివృద్ధిఫలాలు అన్ని వర్గాలకూ హేతుబద్ధంగా అందేలా కృషిచేయాలన్న లక్ష్యం 1980ల వరకూ దేశంలో ఎంతోకొంత ఉండేది. ఆ తర్వాత నుంచీ ప్రభుత్వాలు క్రమేపీ ఆ పాత్ర నుంచి తప్పుకొని ఆర్థికాభివృద్ధిని సాధించే లక్ష్యం ప్రైవేటు పరిశ్రమాధిపతులదిగా, వ్యాపారవేత్తలదిగా మాత్రమే భావించటంతో కీలకమార్పులు రావటం మొదలయ్యాయి.

## బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యింది

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ తనను గెలిపించిన గజ్వేల్ ప్రజల సమస్యలు పట్టించుకోలేదు కానీ తోలు తీస్తాడంట. గతానికంటే ఎక్కువగా దుబ్బాక లో 56 స్థానాల్లో కాంగ్రెస్ గెలిచిందని అన్నారు. సిద్దిపేటలో సర్పంచ్ క్యాండిడేట్ దొరకడమే కష్టంగా ఉండేది.. కానీ ఇప్పుడు ప్రతి స్థానంలో అభ్యర్థిని పెట్టాం కొన్ని గెలిచాం అన్నారు. కార్యకర్తల కష్టం వల్లే ఇన్ని స్థానాలు గెలుపొందాం అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పథకాలపై ప్రజలలో మంచి స్పందన ఉందన్నారు. పార్టీ శ్రేణులు ప్రజల్లో ఉండి వారి కష్టాలు, సమస్యలు తెలుసుకోండి. అప్పుడే నాయకుడికి ప్రజలకు మధ్య బాండింగ్ ఏర్పడుతుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు ఎక్కువ నిధులు , ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వమని ముఖ్యమంత్రి కోరానని అన్నారు. జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ కు బలం లేదు అన్నారు.. ఇరవై వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందాం. గెలిచిన సర్పంచులందరినీ ముఖ్యమంత్రితో కలిపిస్తా.. మీ శ్రమ గొప్పది.. కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ సర్పంచ్ ఎన్నికల్లో చూపించారని వారిని అభినందించారు.

## వేములవాడ రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

మొదటి పేజీ తరువాయి

దీంతో క్యూలైన్లతో పాటు ఆలయ పరిసరాలు భక్తజనసంద్రంగా మారాయి. స్వామివారి దర్శనానికి 5గంటలకు పైగా సమయం పడుతోంది. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను ఈవో రమాదేవి పర్యవేక్షించారు. ఏఎస్పీ రిత్విక్ సాయి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

### ఆరా మస్తాన్‌ను రెండోసారి విచారించిన సిట్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: విచారణ అనంతరం ఆరా మస్తాన్ మాట్లాడుతూ.. గతంలో తాను చెప్పిన వివరాలనే సిట్ అధికారులు మళ్లీ అడిగారని, తనకు తెలిసిన అన్ని అంశాలను స్పష్టంగా చెప్పానన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు వెల్లడించిన అంశాలను క్రాస్ చెక్ చేసుకునేందుకే తనను మరోసారి విచారణకు పిలిచారని తెలిపారు. సిట్ అధికారులు తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన డేటాను తన ముందే ఉంచారని, ఆ డేటా ప్రకారం 2020 నుంచే తన రెండు ఫోన్లు ట్యాప్ అయినట్లు పేర్కొన్నారని ఆరా మస్తాన్ చెప్పారు. ముఖ్యమైన సాక్షులను సిట్ విచారిస్తోందని, ఉన్నత స్థాయి అధికారులతో సిట్ ఏర్పాటు చేయడంతో దర్యాప్తు తుది దశకు చేరుకుందని అభిప్రాయపడ్డారు. వారం రోజుల్లో మళ్లీ విచారణకు పిలిచే అవకాశముందని తెలిపారు. ఈ కేసు త్వరలోనే ముగింపు దశకు చేరుకుంటుందని మస్తాన్ అన్నారు.

## మన పురాణాల గురించి పిల్లలకు చెప్పాలి:



మొదటి పేజీ తరువాయి

వాటి ద్వారా చైతన్యం తెచ్చిన గొప్ప నాయకుడు ఆయన అని కొనియాడారు. రాజకీయాల్లోనూ అదే స్థాయిలో విలువలు పాటించారన్నారు. దేశాభివృద్ధికి మాజీ ప్రధాని వాజ్‌పేయి గతంలో పునాదులు వేశారని.. ఇప్పుడు ప్రధాని మోదీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో మనదేశం సూపర్ పవర్ కాబోతోందని చెప్పారు. మన దేశం, భారతీయత గురించి చర్చించేందుకు భారతీయ విజ్ఞాన సమ్మేళనం మంచి వేదికన్నారు. సంస్కృతి సంప్రదాయాలను నిలబెడుతూ.. దేశాభివృద్ధి కోసం ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కృషి చేస్తున్నారని చంద్రబాబు కొనియాడారు.

**2047 నాటికి ప్రపంచశక్తిగా భారత్**

"మన దేశంలో నాలెడ్జ్‌కు కొదవలేదు. దేశాభివృద్ధిలో అనేక రంగాలు మిళితమై ఉన్నాయి. 1991లో ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. మన దేశంలో ప్రధాని మోదీ నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వం ఉంది. 2038 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుంది. 2047 నాటికి ప్రపంచశక్తిగా ఆవిర్భవిస్తుంది. మన దేశం పేరు మార్మోగిపోతుంది. ఇప్పటికే ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులే ఉన్నారు. దశాబ్దకాలంగా చాలా దేశాల్లో జనాభా తగ్గుతుండగా.. భారత్‌లో మాత్రమే పెరుగుతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఏరోస్పేస్ సిటీ, విశాఖలో మెడ్‌టెక్ పార్కు తీసుకొస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక వేతనాలను భారతీయులు పొందుతున్నారు. గతంలో హైదరాబాద్‌లో ఐటీని ప్రోత్సహించా. దీనితో ప్రపంచంలో తెలుగువారు ఎక్కువ వేతనాలు పొందుతున్నారు. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రోత్సహిస్తున్నా. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ వచ్చింది"అని సీఎం పేర్కొన్నారు.

**బ్రహ్మోస్ క్షిపణులకు ఎంతో డిమాండ్: కేంద్రమంత్రి జితేంద్రసింగ్**

దశాబ్ద కాలంగా స్టార్టప్‌లలో భారత్ దూసుకెళ్తోందని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ అన్నారు. స్పేస్ ఎకానమీలో 8వ స్థానానికి చేరుకున్నామని చెప్పారు. ఐటీ, టెలికాం రంగాల్లో పెట్టుబడులను సరళతరం చేసినట్లు వివరించారు. భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. "గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 81వ ర్యాంక్ నుంచి 38వ ర్యాంక్‌కు చేరుకున్నాం. చంద్రుడిపై ప్రయోగాల్లో భారత్ ఘన విజయాలు సాధించింది. రక్షణరంగ ఎగుమతుల్లో గణనీయ వృద్ధి సాధించాం. మన బ్రహ్మోస్ క్షిపణులకు ఇప్పుడు ప్రపంచంలో ఎంతో డిమాండ్ ఉంది. ప్రపంచానికి కొవిడ్ వ్యాక్సిన్లు అత్యధికంగా ఎగుమతి చేసిన దేశం భారత్. శాస్త్ర, సాంకేతిక రంగాలకు మోదీ హయాంలో బడ్జెట్ పెరిగింది. అంతరిక్ష రంగంలో ప్రైవేటు పెట్టుబడులను కూడా ప్రోత్సహిస్తున్నాం. కీలక ఖనిజాల విషయంలో ప్రైవేటు సంస్థలకూ అనుమతి ఇస్తున్నాం"అని జితేంద్రసింగ్ తెలిపారు.

**క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితిలో నిలుపుతుంది: మోహన్ భాగవత్**

ప్రతి ఒక్కరూ స్వయంగా కర్తవ్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. విజ్ఞానశాస్త్రం, ధర్మశాస్త్రాల మధ్య వైరుధ్యమేమీ లేదని చెప్పారు. అనుభవంతో ఎంతో విజ్ఞానాన్ని సంపాదిస్తామన్నారు. "సరైన మార్గంలో పయనిస్తే ఏదైనా సాధ్యమని స్వామి వివేకానంద వంటివారు బోధించారు. మార్గం సరైనదైతే లక్ష్యాన్ని కచ్చితంగా చేరగలం. ప్రపంచం వేగంగా ముందుకెళ్తోంది.. పోటీపడాలంటే సాధన అవసరం. విద్యతో పాటు క్రమశిక్షణ కూడా అలవడాలి. క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితిలో నిలుపుతుంది. మానసికంగా సంతృప్తి లేకపోతే ఎంతపొందినా సుఖం కలగదు. మనమంతా ఈ విశ్వానికి ఎంతోకొంత రుణపడి ఉంటాం" అని మోహన్ భాగవత్ అన్నారు.

## విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేయాలి

మొదటి పేజీ తరువాయి

విజయవాడ,డిసెంబర్ 26: విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి అన్నారు. బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ రోజు మీరు చేసే పనే రేపటి జీవితానికి దారి చూపుతుందని వెల్లడించారు. పెద్దపెద్ద నాయకులు చాలా కష్టపడి చదువుకున్నారని.. అన్ని ఉండి చదువుకునే వారిని కాకుండా పేదరికంలో ఉండి చదువుకునే వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. శుక్రవారం నిమ్మకూరులో పర్యటించిన భువనమ్మ.. గురుకుల పాఠశాల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించి.. వారితో తన బాల్య స్మృతులను పంచుకున్నారు. స్కూల్ చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చే సమయంలో జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆంగ్లంలో ప్రతిభ కనబర్చేలా అధ్యాపకులు చూడాలన్నారు. తాను నిమ్మకూరు రావడం స్వీట్ మెమోరీ అని.. ఇది తన తాత లక్ష్మయ్య ఊరు అని తెలిపారు. చిన్నపుడు సెలవులు వస్తే అమ్మ తమను నిమ్మకూరుకు పంపేదని... వేసవి సెలవలకు ఇక్కడికే వచ్చే వాళ్ళమని చెప్పుకొచ్చారు. ఇక్కడ తన సోదరి

శారద ఉండేదని.. ఆర్టీసీ బస్‌లో పామర్రు సినిమా వెళ్ళేవాళ్ళమంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కాలం మారుతుందని.. ఇప్పుడు ఫోన్, కార్లు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. నాన్న ఇంటింటికీ తిరిగి పాలు అమ్మి కష్టపడి పైకి వచ్చారని.. తాము ఈ స్థాయిలో ఉన్నాము అంటే తమ తల్లిదండ్రుల కష్టమని గర్వంగా చెప్పుకున్నారు. సీఎం చంద్రబాబు కూడా చాలా కష్టపడి చదువుకున్నారని తెలిపారు. చంద్రబాబుపై నమ్మకంతో ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత సీఎంగా ఎన్నుకున్నారన్నారు. ఇంటింటికి రూ.15 వేలు ఇస్తామన్నారని.. 54 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం ఇస్తున్నారని.. ఇందుకోసం రూ.10 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంత సేవ చేయాలో అంత చేస్తున్నామన్నారు. తమను నమ్మి ఎంతోమంది దాతలు ముందుకు వస్తున్నారని అన్నారు.ఈరోజు ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. స్కూల్స్‌లో ఉన్న సమస్యలను సీఎం, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని భువనేశ్వరి పేర్కొన్నారు.గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.6కోట్ల నాబార్డు నిధులతో నిర్మించనున్న 30 పడకల ఆస్పత్రికి ఆమె శంకుస్థాపన చేశారు. రూ.3.5 కోట్లతో నిర్మించిన బాలుర వసతి గృహాన్ని భువనేశ్వరి ప్రారంభించారు.

## భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నాడు. క్రికెట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచినందుకు గాను ఈ అరుదైన గౌరవం లభించింది. విజయ్ హజారే ట్రోఫీలో ఇటీవల ఎంట్రీ ఇచ్చిన వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లోనే సెంచరీ, 84 బంతుల్లో 190 పరుగులతో చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. బిహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ దేశవాళీ క్రికెట్లో సత్తా చాటి.. రంజీల్లో అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడి (12)గా రికార్డు సాధించాడు. అలానే ఐపీఎల్-2025లో రాజస్తాన్ రాయల్స్ తరఫు వేగవంతమైన సెంచరీ నమోదు చేయడం ద్వారా మరోసారి వార్తల్లో నిలిచాడు. గుజరాత్ టైటాన్స్ వంటి పటిష్ట బౌలింగ్ విభాగం ఉన్న జట్టుపై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి.. ఐపీఎల్ చరిత్రలోనే చిన్న వయసులో ఈ ఘనత సాధించిన భారత తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ప్రస్తుతం భారత అండర్-19 జట్టు తరపున వైభవ్ ఆడుతున్నాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌లలోనూ అండర్-19 వన్డేల్లో ఫాస్టెస్ట్ సెంచరీలు నమోదు చేశాడు. ఇటీవల అండర్-19 ఆసియా కప్-2025లోనూ, అలానే తాజాగా దేశీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ 2025-26లోనూ వైభవ్ దుమ్ములేపాడు. బుధవారం అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 36 బంతుల్లోనే సెంచరీ చేసిన వైభవ్.. 84 బంతుల్లో 190 పరుగులు సాధించాడు. తద్వారా లిస్ట్-ఎ క్రికెట్‌లో అత్యంత వేగంగా 150 పరుగుల మార్కు దాటిన బ్యాటర్‌గా వరల్డ్ రికార్డును క్రియేట్ చేశాడు. ఇలా చిన్న వయసులోనే క్రికెట్‌లో సంచలనాలు సృష్టిస్తున్న వైభవ్ సూర్యవంశీని.. పిల్లలకు అందించే అత్యున్నత పురస్కారం ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్‌తో భారత ప్రభుత్వం సత్కరించింది. రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న వైభవ్ ఆనందాన్ని వ్యక్తం చేశాడు. బాల్ పురస్కార్‌ను 5-18 ఏళ్ల మధ్య వయసు గల పిల్లలకు సాహసం, సంస్కృతి, వాతావరణం, నవకల్పనలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సామాజిక సేవ, క్రీడలు తదితర విభాగాల్లో అందజేస్తారు.

## సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు

మొదటి పేజీ తరువాయి

ఈ ఏడాది రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా బిహార్ చిన్నోడు వైభవ్ సూర్యవంశీ సహా పలువురు చిన్నారులు 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్'ను అందుకున్నారు. పురస్కార గ్రహీతల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. వీరిలో వ్యోమప్రియ ప్రదర్శించిన సాహసం, శ్వాన్ సింగ్ ఉదారత పలువురి హృదయాలను కదిలించింది.కరెంట్ షాక్ నుంచి ఓ బాలుడిని కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన 8 ఏళ్ల చిన్నారి వ్యోమ ప్రియ తరఫున ఆమె తల్లి అర్చనా శివరామకృష్ణన్ రాష్ట్రపతి నుంచి పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా కుమార్తెను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. 'నా కుమార్తె తరఫున ఈ అవార్డు తీసుకుంటున్నా. అప్పుడు మా అమ్మాయికి ఎనిమిదేళ్లు. మా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉన్న పిల్లల పార్క్‌లో మిగతా చిన్నారులతో కలిసి ఆడుకుంటోంది. అక్కడ అండర్‌గ్రౌండ్ కేబుల్‌పై ఏర్పాటు చేసిన స్లైడ్‌పై ఆడుకుంటున్న ఆరేళ్ల పిల్లాడు అకస్మాత్తుగా పడిపోయాడు. ఆ చిన్నారిని కాపాడదామని వెళ్లిన నా కూతురుకు కరెంట్ షాక్ తగిలింది. ఆ ఘటనలో మా ప్రియతో పాటు ఆ బాలుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. కేబుల్ దెబ్బతిని ఉండటంతో స్లైడ్‌కు షాక్ రావడమే అందుకు కారణమైంది. అంత చిన్న వయసులోనే ధైర్యం ప్రదర్శించిన నా బిడ్డ ఇప్పుడు నేరుగా వచ్చి ఈ అవార్డు తీసుకొని ఉంటే ఎంతో సంతోషించేవాళ్లం అంటూ అర్చనా ఉద్వేగభరితంగా చెప్పారు. 2024 మేలో తమిళనాడులోని కొయంబత్తూరులో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఓ పదేళ్ల బాలుడు మన సైనికులకు బాసటగా నిలిచాడు. అడగకముందే వారికి మంచినీరు, పాలు, టీ, లస్సీ.. వంటివి అందిస్తూ తనవంతు సాయం చేశాడు. అతడే శ్వాన్ సింగ్. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ జిల్లాకు చెందిన ఆ బాలుడి ధైర్యసాహసాలు, ఉత్సాహానికి ప్రశంసించిన సైన్యం అతడి చదువుకయ్యే ఖర్చులు పూర్తిగా భరించేందుకు ముందుకొచ్చింది. ఈ క్రమంలో తాజాగా శ్వాన్ సింగ్‌ను ఇప్పుడు బాలల పురస్కారం వరించింది. ఈ అవార్డును తాను కలలో కూడా ఊహించలేదని చిన్నారి సంతోషం వ్యక్తంచేశాడు. ఏటా డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్ నిర్వహిస్తారు.

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగం మానేసి.. గంజాయి తరలిస్తూ పోలీసులకు చిక్కిన యువతి

మొదటి పేజీ తరువాయి

అరెస్ట్ అయిన వారిలో బీటెక్ చదువుకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసి మానేసిన విజయనగరం జిల్లా సంతకవిటి మండలం మాడుగులపేట గ్రామానికి చెందిన గాది రేణుకగా పోలీసులు గుర్తించారు. ఆమెతో పాటు తమిళనాడుకు చెందిన సూర్య కాళిదాసు మదన్ కుమార్, ముత్తు, రావికమతం మండలం కొత్తకోట గ్రామానికి చెందిన పడ్డూరి ప్రసాద్, పాడేరు మండలం గుత్తలతపుట్టుకు చెందిన అండెంగుల రవికుమార్, చింతపల్లి మండలం లోతుగడ్డ జంక్షన్‌కు చెందిన లలిత కుమారి, జీకేమండలం పెదవలస గ్రామానికి చెందిన పొన్నగంటి మణికుమారి ఉన్నారు. నాతవరం ఎస్సై తారకేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు.

## మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు అని కేటీఆర్ అన్నారు. మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటానని స్పష్టం చేశారు. నీ లెక్క సంచులు మోసుకుంటే నీ పిల్లలు చెప్పుకోరు అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో ఎమ్మెల్యేగా గెలవకుండా చేసే బాధ్యత మాది అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి భాషను చూస్తే పిల్లలు నేర్చుకునే పరిస్థితి ఉందని అన్నారు. నేను గుంటూరులో చదువుకుంటే నీకేం బాధరా అని ప్రశ్నించారు. నేను హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాష నేర్చుకున్నా.... నువ్వు కూడా నేర్చుకో అని అన్నారు. నేను గుంటూరులో ఇంటర్ చదువుకున్నా.. నీ అల్లుడు ఆంధ్రోడే కదా అని ప్రశ్నించారు. ఇక చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు అని ఎద్దేవా చేశారు. పాలమూరు ? రంగారెడ్డి డీపీఆర్‌ను వెనక్కి పంపితే ఏం చేస్తున్నావని కేసీఆర్ అడిగారని తెలిపారు. 10 శాతం పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని అడిగారని పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని అడిగారు.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే రేవంత్ రెడ్డికి కోపమొస్తుందని అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలకు ముందు కల్యాణలక్ష్మీ కింద ఆడబిడ్డల పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని సోనియాగాంధీ మీద రేవంత్ రెడ్డి ఒట్టువేశాడని తెలిపారు. మహిళలకు రూ.2500 ఇస్తానని ప్రియాంక గాంధీ మీద ఒట్టు వేశాడని గుర్తుచేశారు. ఇవన్నీ ఎగవేసి.. ఇప్పుడు కోటి మంది మహిళలకు కోటీశ్వర్లను చేస్తానంటున్నాడని మండిపడ్డారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలంటే బ్జడెట్ సరిపోతుందా అని ప్రశ్నించారు.

# ఘనంగా గడ్డం రమణారెడ్డి పుట్టినరోజు వేడుకలు...

**- శాలువాతో సత్కరించి శుభకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్ పల్లి డివిజన్ బూత్ నెంబర్ – 3 అధ్యక్షులు గడ్డం రమణారెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. తన జన్మదినం సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో రమణారెడ్డి కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం రాజేశ్వరరావు రమణారెడ్డిని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, విజయ, క్రాంతి ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ లో సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
భారత కమ్యూనిస్ట్ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బాలానగర్ మండలం ఫతే నగర్ లోని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రావి కామ్రేడ్ నారాయణరెడ్డి స్థుపంవద్ద శుక్రవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా నాయకులు కామ్రేడ్ ఎస్ వెంకట్ రెడ్డి ఎర్ర జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కామ్రేడ్ ధావిద్, డి.రాజు గౌడ్,ధత్తు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నేత కామినేని శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు...

**- శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్ , జగదీశ్వర్ గౌడ్లు...**




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కామినేని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు శుక్రవారం కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హేమ దుర్గా భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, శేర్లింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు శ్రీనివాస్ కు పూలబొకే ఇచ్చి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ముందు ఉండాలని వారు సూచించారు .ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, కొఠారి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత వంగవీటి మోహన రంగా చేసిన సేవలు చిరస్మరణీయం... కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
స్వర్గీయ వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా కెపిహెచ్బి టెంపుల్ బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వంగవీటి మోహన రంగా పేద ప్రజానీకానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, మూసపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, అంబటి శ్రీనివాస్, పులి మురళి, బొట్టు విష్ణు, పాతూరి గోపి, రాజేష్ రాయ్, సాయి శ్రీనివాస్, మోటేపల్లి భరత్, వలవల నాయుడు, భవాని, తులసి రెడ్డి, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయాలకు ప్రతీకలే . సంక్రాంతి పండుగ...







**- ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ , కొమిరిశెట్టి ఫౌండేషన్**
**- ముత్యాల ముగ్గుల పోటీలు**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి 26-12-2025**
మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈరోజు హఫీజ్ పేట విలేజిలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా , ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ " పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. " ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము" అని అన్నారు. " ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. ఈ పోటీలలో విజయలక్ష్మి , రమ్య గార్లు విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీలలో 25 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు ఆషా రాధ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# 'తెలంగాణ గిరిజన క్షేత్రాలు - జాతర' పుస్తకావిష్కరణ




**తెలుగు వెలుగు,హైదరాబాద్, డిసెంబర్ 26:**
హైదరాబాద్ బుక్ ఫెయిర్ సందర్భంగా కొంపల్లి వెంకట్ గౌడ్ వేదికపై "తెలంగాణ గిరిజన క్షేత్రాలు – జాతర" అనే పుస్తకాన్ని శ్రీ సేడం అర్జు మాస్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. దక్కన్ ల్యాండ్ పత్రిక సంపాదకులు వేద కుమార్ మణికొండ సభకు అధ్యక్షత వహించారు. సభాధ్యక్షులు వేద కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ గిరిజన క్షేత్రాలను చక్కని ఉదాహరణలతో పరిచయం చేస్తూ, పుస్తక రచయిత డాక్టర్ ధ్యావనపల్లి సత్యనారాయణ పరిశోధనా నైపుణ్యం, పుస్తకంలోని అంశాల ప్రాధాన్యతను వివరించారు.
పుస్తక రచయిత డాక్టర్ ధ్యావనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. నాగోబా జాతర ఎంతో ప్రసిద్ధమైనదిగా భావించబడుతుందని, అక్కడ అనేక గిరిజన సంప్రదాయాలు సమ్మేళనంగా కనిపిస్తాయని తెలిపారు. నిజాం కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆప్కా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నాగోబా జాతరను సమ్మక్క–సారలమ్మ జాతరతో పోల్చి, గిరిజన జాతుల సంస్కృతి, సంప్రదాయం, జీవన విధానాన్ని ఈ జాతరలు స్పష్టంగా ప్రతిబింబిస్తాయని అన్నారు. పుస్తక రచనలో డాక్టర్ ధ్యావనపల్లి సత్యనారాయణ అనేక జాగ్రత్తలు తీసుకుంటూ, లోతైన అధ్యయనంతో రచన చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ బట్టు రమేష్ గిరిజన తెగల ప్రజల జీవన విధానాలు, సామాజిక ఆచారాలను వివరించారు. ప్రధాన అతిథి శ్రీ సేడం అర్జు మాట్లాడుతూ.. డాక్టర్ ధ్యావనపల్లి సత్యనారాయణ గిరిజన జాతులు, గోండులు, ఆదివాసీ తెగల జీవన విధానాన్ని తెలంగాణ గిరిజన క్షేత్రాల సందర్శనల ద్వారా సమగ్రంగా అధ్యయనం చేసి, జాతరల విశిష్టతలను అద్భుతంగా వివరించారని ప్రశంసించారు. ధర్మ, అర్థ, కామ, మోక్ష భావనలతో పాటు భూమి ప్రాధాన్యత, ప్రకృతి విశిష్టతలను ఈ పుస్తకంలో స్పష్టంగా వివరించారని తెలిపారు. గోండు గిరిజన తెగల దర్బారుల రూపాలు, వంశ పరంపరలు, నాగోబా మరియు దంతన్‌పల్లి భీమన్నకు సంబంధించిన అంశాలను సమగ్రంగా ప్రస్తావించిన తీరు ఎంతో విలువైనదిగా పేర్కొన్నారు.
ముఖ్యఅతిథి ప్రొఫెసర్ హరినాథ్ మాట్లాడుతూ.. గిరిజన తెగల ఆదివాసీ సంస్కృతుల పై పుస్తకాలు రావడం చాలా అభినందనీయం. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి, శరత్ బాబు, ప్రభాకర్, రాపోలు సుదర్శన్, జూగాష్ విలి,విజయ కుమార్, వినాయక్ రెడ్డి, సుమిద, డా. రాణి ప్రసాద్, సయ్యద్ ఖైజర్, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సనాతన సంస్కృతి అత్యద్భుతం

**- అర్థం చేసుకోలేకపోవడం దురదృష్టకరం: ఎమ్మెల్యే నల్లమిల్లి**






**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/పొలమూరు):**
ఆధ్యాత్మికత అంటే పూజలు, యజ్ఞాలు,హోమాలు, వ్రతాలు కాదని ఒక జీవన విధానమని మనిషి ఏవిధంగా జీవించాలో మనకు ఆధ్యాత్మిక నేర్పిస్తుందని జీవితంలో అనేక కష్టాలు ఉంటాయి వాటన్నిటిని దాటుకుంటూ ముందుకు వెళ్లాలని కష్టాలను ఎదుర్కొనే ఆత్మస్థైర్యం నాకు ఇవ్వాలని భగవంతుని ప్రార్థించాలని మన పూర్వీకులు చెప్పినట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం అనపర్తి మండలం పొలమూరు శ్రీ దత్త నాగసాయి ఆనందాశ్రమం ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ వందేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటుచేసిన హిందూ సమ్మేళనంలో స్వామి పూర్వజానంద సరస్వతి తో కలిసి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఆర్ఎస్ఎస్ ఆంధ్ర ప్రాంత కార్యకరిణి సభ్యులు ఓలేటి సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ మనం భగవంతుని పూజించే విధానం ఒక మూడవ భక్తితో వెళుతుంది తప్ప దానిలోని తాత్వికత, మనం భగవంతుని ఏ విధంగా పూజించాలి అనే విషయాన్ని మరిచిపోయి కోరికలు కోరడంతోనే పూజ మొదలవుతుందని అన్నారు. పరమేశ్వర ప్రీత్యర్థం అనే సంకల్పం మొదలుపెట్టి మని మాణిక్యాలు, సంపద కావాలి అనే విధానాన్ని ప్రోత్సహిస్తూ మన కోరికలు తీర్చుకోవడం కోసం పూజలు వ్రతాలు యాగాలు యజ్ఞాలు మొదలవడం అనేది ఒక దురదృష్టకర పరిణామమని అన్నారు. స్వామిని పూర్వజానంద సరస్వతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇష్టంతో పనిచేయాలని ప్రతిరోజు భగవాన్ నామస్మరణతో ప్రారంభించాలని అన్నారు. ప్రతి ఒక్కరు నుదిటిన బొట్టు ధరించాలని, చేసే పని ఇష్టంతో చేస్తే ఎంతో శక్తి పొందుతామని అన్నారు. ఆర్ఎస్ఎస్ ఆంధ్ర ప్రాంత కార్యకరిణి సభ్యులు ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ హిందువులంతా కుల బేధాలను మరిచి ఒకటిగా కలిసి ఉండాలని దీంతో దేశ ఔన్నత్యాన్ని పెంచవచ్చని అన్నారు.అనంతరం జరిగిన అన్న సమారాధనలో పెద్ద ఎత్తున భక్తులకు పాల్గొని ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ప్రజలకు దివంగత నేత వంగవీటి మోహనరంగా చేసిన సేవలు మరువలేనివి... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
బడుగు బలహీనవర్గాల ప్రజలకు దివంగత నేత వంగవీటి రంగా పలు రకాల సేవలు అందించేందుకు ఎప్పుడూ ముందుండేవారని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కొనియాడారు. మోహనరంగా వర్ధంతి సందర్భంగా ఆయన అభిమానులు కెపిహెచ్బి కాలనీ బస్టాండ్ లో ఉన్న రంగా విగ్రహం వద్ద నివాళి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేస్తూ అండగా ఉండే రంగా ఆశయాలను ఆదర్శంగా తీసుకొని మన పార్టీ నాయకులు ముందుకు సాగాలని రమేష్ పిలుపునిచ్చారు. రంగా ఒక కులానికో వర్గానికో మాత్రమే నాయకుడిగా తాను భావించడం లేదన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అన్న సంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, తూము వినయ్ కుమార్ ,గొట్టుముక్కల వెంకటేశ్వరరావు ,బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కరుణాకర్ నాయుడు, గంధం రాజు, రాఘవేంద్ర, ఎల్ రాజా, తూము సంతోష్, ఫణి కుమార్, అక్బర్, భాస్కర్, అప్పారావు, భరత్, రంగమోహన్, పృద్వి, రజిత, రేష్మ ,సుజాత,రంగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 28 న 187వ నగర సంకీర్తన



**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 26:**
జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 28న ఆదివారం ఉదయం 6-15 గంటలకు పట్టణంలోని మహీంద్రా కాలనీ శ్రీ వెంకటేశ్వరాలయం ప్రాంగణంలో 187వ నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించనున్నట్లు హరేకృష్ణ మూమెంట్ బాధ్యులు ఒక ప్రకటన లో తెలిపారు. హరేకృష్ణ మహామంత్ర జపం, శ్రీల ప్రభుపాదుల వారి ప్రార్థన, శ్రీ కృష్ణ కీర్తనలు, సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యుల ద్వారా సత్సంగ ప్రవచనం, శ్రీ లక్ష్మీ నరసింహ హారతి అనంతరం ప్రసాద వితరణ ఉంటుందని వారు వివరించారు. భక్తులు తమతోపాటు కుటుంబ సభ్యులతో పాల్గొని సంకీర్తన కార్యక్రమం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# బాలాజీ నగర్ లో ఘనంగా వాజపేయి జయంతి ఉత్సవాలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి అసెంబ్లీ పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ విజయదుర్గా టిఫిన్ సెంటర్ జంక్షన్ వద్దా భాజపా డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్పల్లి అసెంబ్లీబినిజామాబాద్ జిల్లా బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు, గౌరవ అతిథిగా తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యరావు హాజరై వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా స్వెటర్లను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఇంచార్జి మాధవరం కాంతారావు మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది, ఆయన చేసిన అభివృద్ధి పనులు లక్షలాది మంది భారతీయుల జీవితాలను ప్రభావితం చేశాయని ఆయన్ని స్మరించుకుంటూ మోడీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న 'సుపరిపాలన దినోత్సవంగా' జరుపుకుంటుందని గుర్తు చేస్తూ దేశ ప్రజలందరికి ఈ సందర్భంగా కాంతారావు సుపరిపాలన దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సూర్యారావు, శ్రీకర్ రావు, వినోద్ గౌడ్, భగవంత్ రెడ్డి, సంతోష్, సోమశేఖర్ రెడ్డి, వినోద్, తోట రమేష్, ఆకుల రాము, రవి కుమార్, కర్రి వేణు గోపాల్, కోటేశ్వరరావు, అర్జున్, సూరిబాబు, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయి కోసం గొడవ పడ్డ కామాంధులు

- అభం శుభం తెలియని వృద్ధుని హత్య
- డిఐజి ఎల్ ఎస్ చౌహన్, ఎస్పీ స్నేహ మెహ్రా

**తెలుగు వెలుగు: వికారాబాద్ ప్రతినిధి, 26డిసెంబర్ 1**
అమ్మాయి కోసం ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవలో అభం శుభం తెలియని ఓ వృద్ధుడు ప్రాణాలు కోల్పోయిన సంఘటన, వికారాబాద్ జిల్లా యలాల్ మండలం పరిధిలో ఇందిరమ్మ కాలనీ నందు గత రాత్రి జరిగిన హత్య వివరాలను డిఐజి, ఎల్ఎస్ చౌహన్, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా శుక్రవారం మీడియాతో వెల్లడించారు. తాండూరు మండలం ఖంజాపూర్ గ్రామానికి చెందిన గోపాల్ అనే వ్యక్తి కిట్టు అనే వ్యక్తి, ఓ అమ్మాయి విషయాల్లో పాత కక్షలు ఉన్నాయని దీంతో గోపాల్ కత్తితో కిట్టును హత్య చేసేందుకు వెంబడించగా, ప్రాణ భయంతో



పరిగెత్తుకుంటూ రాజీవ్ కాలనీ నూరు అహ్మద్ కు చెందిన బీఫ్ షాప్ లో తలదాచుకునగా షాప్ యజమాని గొడవెందుకు పడుతున్నారని, వారించాడు దీంతో కోపోద్రిక్తుడైన గోపాల్ నూర్హమ్మద్ ను కత్తితో కడుపులో పొడిచాడు. అడ్డుకున్న అతని కుమారుడు అబ్బు ను సైతం కత్తితో దాడి చేయగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నూర్ అహ్మద్ కు తీవ్ర గాయం కావడంతో చికిత్స కోసం హైదరాబాద్ నగరానికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం పోలీస్ బందోబస్తు మధ్య నూర్ అహ్మద్ అంత్యక్రియలు నేడు పూర్తయ్యాయి. మరోవైపు తాండూర్ పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నేరానికి కారకులైన ఏ1 గోపాల్, ఏ2 ఆదర్శ్, ఏ3 అనిల్, ఏ4 ప్రవీణ్ రెడ్డి, ఏ5 కృష్ణ, ఏ6 ప్రశాంత్ రెడ్డి లపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని వారు తెలిపారు.. గొడవలు వద్దన్న పాపానికి నిండు ప్రాణం బలి కావడంతో కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొందని, పూర్తి దర్యాప్తు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని డిఐజి, ఎస్పీ లు తెలిపారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి దేవస్థానం 34వ వార్షిక మండల పూజా మహోత్సవాలు...

- ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించిన వద్దేపల్లి యామిని దంపతులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి వివేకానంద నగర్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం 34వ వార్షిక మండల పూజా మహోత్సవాలు శుక్రవారం మంగళ వాయిద్యాల మహానాదంతో, వేదోచ్చారణల మధ్య ఆలయంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.
మొదటి రోజు కార్యక్రమాలలో భాగంగా గోపూజ, భూతబలి, యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, శైవశుద్ధి మహా పుణ్యాహవచనం, పంచగవ్య ఆరాధన, ప్రాశణ, దీక్ష కంకణధారణ, అఖండ దీపారాధన, అస్త్రరాజార్చన, సూర్య నమస్కారాలు, చతుర్వేద పారాయణం, నీరాజనాలు, మంత్రపుష్పాలతో నిర్వహించిన పూజలు ఆలయ



ప్రాంగణాన్ని దివ్య ఆధ్యాత్మిక కాంతులతో నింపాయి.
ఈ మహోత్సవాలను ఆలయ చైర్మన్ వద్దేపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతుల నేతృత్వంలో భక్తి, నియమం, సంప్రదాయ పరిరక్షణతో అతి ఘనంగా ప్రారంభించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులతో కలిసి రాజేశ్వరరావు తీర్థప్రసాదాలు స్వీకరించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 30, 31 తేదీలలో జరిగే ఏనుగు అంబారీపై అయ్యప్ప స్వామి ఊరేగింపుతో పాటు 18 కళాశాల మహా పడిపూజ మహోత్సవంలో భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని అయ్యప్ప స్వామి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆకాంక్షించారు.

# గొల్లల మామిడాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

**తెలుగు-వెలుగు,తూ.గో జిల్లా ప్రతినిధి(అనపర్తి/రామవరం,జి.మామిడాడ):**
పెదపూడి మండలం గొల్లల మామిడాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ క్యాలెండర్ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. శుక్రవారం అనపర్తి మండలం రామవరంలో గొల్లల మామిడాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ - 2026 క్యాలెండర్ ఎమ్మెల్యే నల్లమిల్లి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ సభ్యులు, ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే "సత్తి"

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**
ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జగన్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రూపకల్పన చేసిన క్యాలెండర్ ఉపయోగపడుతుందని అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం అనపర్తి వైసిపి కార్యాలయంలో మహేంద్రవాడ వైఎస్ఆర్సిపి పార్టీ నాయకుల సౌజన్యంతో రూపొందించిన 2026 క్యాలెండర్ మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే సత్తి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి,పొలమూరు ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి, కొండేటి భీమేష్, కానూరి కృష్ణ, మాదాబత్తుల శంకర్ బాబు, మల్లిడి గంగరాజు, మల్లిడి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి (బుజ్జి), పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి, సబ్బెళ్ళ శ్రీనివాసరెడ్డి, సబ్బెళ్ళ సత్తిరెడ్డి, తాడి నాగ అబ్బాయి రెడ్డి, కొవ్వూరి మంగిరెడ్డి, సత్తి బుల్లి గంగిరెడ్డి, చిన్నం శ్రీనివాసరెడ్డి, కొవ్వూరి సర్రెడ్డి, మల్లిడి సునీల్ రెడ్డి, కర్రి విజయభాస్కర్ రెడ్డి, కర్రి వెంకట రామకృష్ణారెడ్డి, ఇబ్రహీం,మాచర రావు, దంగేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ధాత్రి ట్రస్ట్ సేవా కార్యక్రమాలు అభినందనీయం: మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి/రామవరం):**
సురేష్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా కుటుంబ సభ్యులు, స్నేహితులు,సన్నిహితులు ధాత్రి ట్రస్ట్ ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం అనపర్తి మండలం రామవరం లో సబ్బెళ్ళ సురేష్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్-ధాత్రి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఎంపిక చేసిన పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తున్న ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సబ్బెళ్ళ కృష్ణారెడ్డి మాట్లాడుతూ గడిచిన మూడేళ్ల కాలంలో సుమారు రూ.8 లక్షలకు పైగా వ్యయంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, రెండు రక్తదాన శిబిరాలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని కృష్ణారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో పొలమూరు ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి, ట్రస్ట్ ఉపాధ్యక్షులు పులగం శివారెడ్డి, కార్యదర్శి చింతా ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ మల్లిడి శివకుమార్ రెడ్డి, ట్రెజరర్ నల్లమిల్లి శివ సాయినాథ్ రెడ్డి, కార్యవర్గ సభ్యు లు ఎన్ సత్య జగదీష్, కర్రి సతీష్ రెడ్డి, నల్లమిల్లి శివ సందీప్ రెడ్డి, గుడిమెట్ల శివ శంకర్ రెడ్డి, కర్రి తేజ పవన్ మణికంఠ రెడ్డి, తమలంపూడి దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అక్రెడిటేషన్ల జీవో 252 పై నేడు జర్నలిస్టు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

**తెలుగు వెలుగు, హైదరాబాద్, డిసెంబర్ 26:**
రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మీడియా అక్రెడిటేషన్ల జీవో 252 ను సవరించాలని కోరుతూ...ఈనెల 27వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టు సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో "రౌండ్ టేబుల్ సమావేశం" జరుగుతుందని జేఏసీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. ఈ సమావేశంలో పలు జర్నలిస్టు సంఘాల నాయకులు, సీనియర్ పాత్రికేయులు పాల్గొంటారని తెలిపారు.



రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత మొన్న ఆగమేఘాల మీద జారీ చేసిన జీవో 252 లో పేర్కొన్న నిబంధనలు అత్యంత ప్రమాదకరంగా, జర్నలిస్టులకు నష్టదాయకంగా ఉన్నాయని, జర్నలిస్టులను కూడా విభజించి పాలించే ప్రభుత్వ వైఖరి స్పష్టమవుతుందని అన్నారు. జర్నలిస్టు అన్న పదానికి అర్థం తెలియని విధంగా ఫీల్డ్ జర్నలిస్టులను, డెస్క్ జర్నలిస్టులను వేరు చేస్తూ జీవో జారీ చేయడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈనెల 27న జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో జీవో 252 లోపాలపై చర్చించి ఐక్య కార్యాచరణను రూపొందిస్తామని అన్నారు.

# శాసనసభ్యుడు కొనింటి మాణిక్ రావు ఆధ్వర్యంలో ఏడాకులపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు, యువత భారత రాష్ట్ర సమితి (BRS) పార్టీలో చేరడం జరిగింది .



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ :26**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, రైతు సంక్షేమం, యువతకు అవకాశాలే బీఆర్ఎస్ లక్ష్యం అని పేర్కొన్నారు.ఏడాకులపల్లి ప్రజల నమ్మకంతో బీఆర్ఎస్ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.చేరిన వారిలో బేగరి శాంసుందర్, బేగరి సుధాకర్, దండు జీవరత్నం, బేగరి రాజు, బేగరి యేసు, బోయిని శేఖర్, ఎక్కలి రామ్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజి సర్పంచ్ ప్రభు పటేల్, నాయకులు వెంకటేష్ యాదవ్, బద్రి వెంకట్,బస్వరాజ్ పటేల్,శంకర్ యాదవ్,నవీన్ పటేల్,రవి కుమార్,బస్వరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 2,20,000/- రూపాయల Loc ని అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు గారు




**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 26:**
ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఝరసంఘం.మండలం.జీర్లపల్లి.గ్రామానికి చెందిన దొమ్మరి భాగ్య శ్రీ భర్త మహేందర్ గారికి అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2,20,000/-(మూడు లక్షల రూపాయల)Loc మంజూరు చేయించి లబ్ధిదారురాలుకు అందజేసిన జహీరాబాద్ శాసన సభ్యుడు.కొనింటి మాణిక్ రావ్ ఈ సందర్భంగా లబ్ధిదారురాలు వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ....

# బంగ్లాదేశ్లో హిందువల హత్యలకు వ్యతిరేకంగా బజరంగ్ సేన కొవ్వొత్తులతో నిరసన

**తెలుగు వెలుగు, హైదరాబాద్,డిసెంబర్ 26:**
బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలకు వ్యతిరేకంగా బజరంగ్ సేన ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కాచిగూడ చౌరస్తాలోని వీరసావర్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్.లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ ప్రభుత్వం హిందువుల పట్ల అవలంభిస్తున్న చర్యలను ఖండిస్తూ పెద్ద ఎత్తున నినాధాలు చేశారు. హిందువుల మధ్య ఐక్యత కోసం పిలుపునిచ్చారు. బంగ్లాదేశ్ ప్రభుత్వ దురాగతాలకు వ్యతిరేకంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బంగ్లాదేశ్ జెండాలను దహనం చేశారు. బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలను తీవ్రంగా ఖండించారు. ఈ విషయంలో హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు మౌనంగా ఉండటాన్ని వారు ప్రశ్నించారు. హిందువుల జీవితాలను, హక్కులను కాపాడటానికి పాకిస్తాన్ పై తీసుకున్న చర్య మాదిరగానే బంగ్లాదేశ్ పై కూడా బలమైన నిర్ణయాత్మక చర్య తీసుకోవాలని ఆయన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ నేత ఓంప్రకాష్ బిస్వా, మనోజ్ మొగల్గిద్ది, రామేశ్వర్ మిశ్రా, సంజయ్ దయామా, నరేష్, రవీందర్, ప్రియా, బజరంగ్ సేన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యునిగా నామినేషన్ వేయనున్న భూరం శంకర్

**తెలుగు వెలుగు డిసెంబర్ 26**



తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్ ఎన్నికలు జనవరి 30వ తేదీన జరుగనున్నాయి. ఈ నెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. బార్ కౌన్సిల్ సభ్యునిగా తన మద్దతుదారులతో కలిసి శనివారం హైకోర్టు బార్ కౌన్సిల్ కార్యదర్శి కార్యాలయంలో నామినేషన్ వేయనున్నట్లు హైకోర్టు అడ్వొకేట్ భూరం శంకర్ తెలిపారు. భూరం శంకర్ గత ఎన్నికలలో బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీ చేసి విజయం సాధించారు. హైదరాబాద్ సిటి సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శిగా, అడ్వకేట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శిగా, అధ్యక్షులుగా న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేశారు.

## చిరంజీవికి ఆశీస్సులు అందజేసి ఆశీర్వదించిన వడ్డేపల్లి గురుస్వామి...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కూకట్పల్లి ప్రాంతానికి చెందిన నతషా,గ్రీష్మంత్ దంపతులకు పుత్రుడు జన్మించిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురు స్వామిని మర్యాదపూర్వకంగా అయ్యప్ప స్వామి ఆలయంలో కలిసి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచి, రాజేశ్వరరావు ఆశీస్సులను స్వీకరిం చారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు గ్రీష్మంత్ దంపతులను హృదయపూర్వకంగా అభినందించి, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేస్తూ ఈ సందర్భంగా చిరంజీవిని ఆశీర్వదించారు.

## సలహాల ద్వారా ప్రభుత్వం పట్ల మరింత గౌరవం పెరిగేలా చూడాలి...

### - టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి సలహాలు ఇచ్చి ప్రజల్లో ప్రభుత్వం పట్ల మరింత గౌరవం పెరిగేలా చూడాలని టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి .ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ తో కలిసి టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డికి పూలబోకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. నిత్యం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, సీఎం రేవంత్ రెడ్డికి పాలన లో మంచి సలహాలు ఇచ్చి ప్రజల్లో ప్రభుత్వం పట్ల మరింత గౌరవం పెరిగేలా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఇన్చార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు భూపాతి రెడ్డి, ఫ్లోర్ లీడర్ ద్వారపల్లి రాజశేఖర్ రెడ్డి , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నాయకులు ఇల్లందుల విజయ్ ని పరామర్శించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 26**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇల్లందుల విజయ్‌కుమార్ తండ్రి నర్సింహస్వామి ఇటీవల మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకున్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య చిల్పూర్ మండలం, చిన్నపెండ్యాల గ్రామంలోని వారి నివాసానికి చేరుకుని కి”శే నర్సింహస్వామి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఇల్లందుల విజయ్‌కుమార్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు . వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యకులు, గ్రామా కార్యదర్శి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి మహోత్సవానికి మంత్రి పొన్నం ను ఆహ్వానించిన

### - ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 26**

హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ గింగిలే రామారావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన%శీ% మేమేంటోను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ ని కలిసి ఈ నెల 30 న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లంతకుంట మండలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం లో జరిగే ముక్కోటి ఏకాదశి కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానించి ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది. తిరుపతి దేవస్థానం లడ్డును కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గోడిసెల పరమేష్, గోలి కిరణ్ ఎడ్ల కిషన్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ‘తెలంగాణ గిరిజన క్షేత్రాలు - జాతర’ పుస్తకావిష్కరణ

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 26**

హైదరాబాద్ బుక్ ఫెయిర్ సందర్భంగా కొంపల్లి వెంకట్ గౌడ్ వేదికపై “తెలంగాణ గిరిజన క్షేత్రాలు %-% జాతర” అనే పుస్తకాన్ని శ్రీ సేడం అర్జు మాస్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. దక్కన్ ల్యాండ్ పత్రిక సంపాదకులు వేద కుమార్ మణికొండ సభకు అధ్యక్షత వహించారు. సభాధ్యక్షులు వేద కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ గిరిజన క్షేత్రాలను చక్కని ఉదాహరణలతో పరిచయం చేస్తూ, పుస్తక రచయిత డాక్టర్ ధ్యావనపల్లి సత్యనారాయణ పరిశోధనా నైపుణ్యం, పుస్తకంలోని అంశాల ప్రాధాన్యతను వివరించారు.





పుస్తక రచయిత డాక్టర్ ధ్యావనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. నాగోబా జాతర ఎంతో ప్రసిద్ధమైనదిగా భావించబడుతుందని, అక్కడ అనేక గిరిజన సంప్రదాయాలు సమ్మేళనంగా కనిపిస్తాయని తెలిపారు. నిజాం కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆప్కా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నాగోబా జాతరను సమ్మక్క%-%సారలమ్మ జాతరతో పోల్చి, గిరిజన జాతుల సంస్కృతి, సంప్రదాయం, జీవన విధానాన్ని ఈ జాతరలు స్పష్టంగా ప్రతిబింబిస్తాయని అన్నారు. పుస్తక రచనలో డాక్టర్ ధ్యావనపల్లి సత్యనారాయణ అనేక జాగ్రత్తలు తీసుకుంటూ, లోతైన అధ్యయనంతో రచన చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ బట్టు రమేష్ గిరిజన తెగల ప్రజల జీవన విధానాలు, సామాజిక ఆచారాలను వివరించారు. ప్రధాన అతిథి శ్రీ సేడం అర్జు మాట్లాడుతూ.. డాక్టర్ ధ్యావనపల్లి సత్యనారాయణ గిరిజన జాతులు, గోండులు, ఆదివాసీ తెగల జీవన విధానాన్ని తెలంగాణ గిరిజన క్షేత్రాల సందర్శనల ద్వారా సమగ్రంగా అధ్యయనం చేసి, జాతరల విశిష్టతలను అద్భుతంగా వివరించారని ప్రశంసించారు. ధర్మ, అర్థ, కామ, మోక్ష భావనలతో పాటు భూమి ప్రాధాన్యత, ప్రకృతి విశిష్టతలను ఈ పుస్తకంలో స్పష్టంగా వివరించారని తెలిపారు. గోండు గిరిజన తెగల దర్బారుల రూపాలు, వంశ పరంపరలు, నాగోబా మరియు దంతన్‌పల్లి భీమన్నకు సంబంధించిన అంశాలను సమగ్రంగా ప్రస్తావించిన తీరు ఎంతో విలువైనదిగా పేర్కొన్నారు.

ముఖ్యఅతిథి ప్రొఫెసర్ హరినాథ్ మాట్లాడుతూ.. గిరిజన తెగల ఆదివాసీ సంస్కృతుల పై పుస్తకాలు రావడం చాలా అభినందనీయం. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి, శరత్ బాబు, ప్రభాకర్, రాపోలు సుదర్శన్, జూగాష్ విలి,విజయ కుమార్, వినాయాక్ రెడ్డి, సుమిద, డా. రాణి ప్రసాద్, సయ్యద్ ఖైజర్, తదితరులు పాల్గొన్నారు.

## గాదె ఇన్నయ్యను వెంటనే విడుదల చేయాలి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 26**

తెలంగాణ ప్రజా ఉద్యమకారుల వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గాదె ఇన్నయ్యను బేషరతుగా విడుదల చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ కొమురయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నేతలతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుల ప్రజా వెల్ఫర్స్ సొసైటీ అధ్యక్షుడు గాదె ఇన్నయ్య ను బిజెపి కేంద్ర ప్రభుత్వం అరెస్టు చేయడం ప్రజాస్వామ్యక రాజ్యాంగ హక్కులకు విరుద్ధమని ఖండిస్తున్నామని, గాదె ఇన్నయ్య తెలంగాణ ఉద్యమకారుల స్వతంత్ర సమరయోధుడు తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్రమంతటా అన్ని జిల్లాలు తిరిగి ఉద్యమకారులకు తెలంగాణ ఉద్యమకారుల స్వతంత్ర సమరయోధుల



సర్టిఫికెట్లు వచ్చినారు ఎన్నో ప్రజా ఉద్యమాలు పోరాటాలు సామాజిక ఉద్యమాలు చేసినారు జఫర్ గడ్డ మండలంలో అనాధ ఆశ్రమ హాస్టల్ స్థాపించి నడిపిస్తున్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలను చదువుపిస్తూ తండ్రిగా గురువుగా దేవుడుగా సేవ చేస్తున్నాడు హాస్టల్లో ఉన్న ఉద్యమ నాయకుడిని గాదే ఇన్నయ్యను అరెస్టు చేసినారు కేంద్ర ప్రభుత్వం బిజెపి కుట్ర చేసి ప్రశ్నించే గొంతుక మీద ప్రజాసామిక హక్కుల కోసానికి మాట్లాడే ఉద్యమ నాయకులను అణచివేయడం తగదు అన్నారు.ఇన్నయ్య టిఆర్ఎస్ పార్టీ ఏర్పడడానికి ముఖ్య ఉద్యమ నాయకుడు రాష్ట్రం కోసానికి ప్రజల కోశానికి ఉద్యమకారుల కోసం హక్కులకోసానికి ప్రజాస్వామ్య హక్కులకు సానికి పోరాటం చేస్తున్నారు రాష్ట్రం వచ్చినంక వరంగల్ జిల్లాలో ఎమ్మెల్యేగా పోటీ చేసినారు వరంగల్ కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ రావాలని ఉద్యమాలు పోరాటాలు చేసినారు గాదె ఇన్నయ్యను వెంటనే విడుదల చేయాలని ఉద్యమకారుల తరఫున డిమాండ్ చేస్తున్నాం, ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఎర్ర తిరుపతిరెడ్డి దళిత బహుజన జిల్లా నాయకులు మర్పల్లి క్రాంతి గుండారపు మహేందర్ రెడ్డి రాజయ్య పొడి శెట్టి గణేష్ ముంజాల నాగరాజ్ కుమార్ రాజు రవీందర్ రైతు శ్రీను వెంకటేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో హిందువల హత్యలకు వ్యతిరేకంగా బజరంగ్ సేన కొవ్వొత్తులతో నిరసన

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 26**

బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలకు వ్యతిరేకంగా బజరంగ్ సేన ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కాచిగూడ చౌరస్తాలోని వీరసావర్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్.లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ ప్రభుత్వం హిందువుల పట్ల అవలంభిస్తున్న చర్యలను ఖండిస్తూ పెద్ద ఎత్తున నినాధాలు చేశారు. హిందువుల మధ్య ఐక్యత కోసం పిలుపునిచ్చారు. బంగ్లాదేశ్ ప్రభుత్వ దురాగతాలకు వ్యతిరేకంగా తీవ్ర



ఆగ్రహం వ్యక్తం చేస్తూ బంగ్లాదేశ్ జెండాలను దహనం చేశారు. బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలను తీవ్రంగా ఖండించారు. ఈ విషయంలో హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు మౌనంగా ఉండటాన్ని వారు ప్రశ్నించారు. హిందువుల జీవితాలను, హక్కులను కాపాడటానికి పాకిస్తాన్ పై తీసుకున్న చర్య మాదిరిగానే బంగ్లాదేశ్ పై కూడా బలమైన నిర్ణయాత్మక చర్య తీసుకోవాలని ఆయన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ నేత ఓంప్రకాష్ బిస్వా, మనోజ్ మొగల్గిద్ది, రామేశ్వర్ మిశ్రా, సంజయ్ దయామా, నరేష్, రవీందర్, ప్రియా, బజరంగ్ సేన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 26**

సంఘ వెంకట్రాజ్యం ఆధ్వర్యంలో.. హనంకొండ లో ఘనంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు హన్మకొండ వారి స్వగృహంలో జరపడం జరిగింది ముఖ్య అతిథిగా టి-పిసిసి ప్రధాన కార్యదర్శి సీనియర్ కాంగ్రేసు నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరై బర్తుడే కేకును కట్‌చేసారు. ఈ జన్మదిన వేడుకల్లో ఐయన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కూర వెంకట్, పిల్లి సాంబశివరావు డాక్టర్ మార్క విజయ్ ,తోట వెంకన్న , రేవూరి రణధీర్‌రెడ్డి బుచ్చిరెడ్డి ,పంజాల జ్ఞానేశ్వర్ ,దబ్బట రమేశ్, కీర్తి జయంత్, జంట దేవేందర్ రెడ్డి,ఈశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయండి

### - జోనల్ కమిషనర్ హేమంత్



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి**

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే GHMC, అలాగే అన్ని సర్కిల్ల ఉప కమిషనర్లు, ఎగ్జిక్యూటీ ఇంజనీరింగ్ మొదలైన అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు

ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే ఐఏఎస్ మాట్లాడుతూ అన్ని విభాగల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సమిష్టి కృషి తో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి కి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించడం జరిగింది .

పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇచారు, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే ఐఏఎస్ తెలియచేసారు.

## కొత్త జీఓతో జర్నలిస్టులకు ఎలాంటి నష్టం జరగదు

### - తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 26**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన అక్రెడిటేషన్ మార్గదర్శకాలు వృత్తిపరమైన జర్నలిస్టులను నష్టపర్చవని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి శు క్రవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేసారు. సంక్షేమ చర్యలు ఎలాంటి వివక్షత లేకుండా అందరికీ వర్తించడంతో పాటు ఇంకా మెరుగైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు యోచిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వపు అక్రెడిటేషన్ ఉత్తర్వులు ఉర్దూ జర్నలిస్టుల పట్ల అనుసరించిన వివక్షతను, చిన్న పత్రికల పట్ల చూపిన చిన్న చూపును తెలంగాణ హైకోర్టు కొట్టి వేసిన అంశాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసారు. ఈ నేపథ్యంలోనే వాటిని కొత్త జీఓలో మార్పు చేసిన విషయాన్ని ఆయన వెల్లడించారు. నూతన జీఓపై కొందరు ఉద్దేశ్యపూర్వకంగా అవాస్తవాలను వెల్లడిస్తూ, వక్రీకరిస్తూ సంక్షేమ చర్యలు విలేకరులకు మాత్రమే వర్తిస్తాయని చెబుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేసారు. ఇందులో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. వృత్తిపరమైన జర్నలిస్టులందరికీ ఇవి వర్తిస్తాయని ఆయన స్పష్టం చేసారు. ఈ విషయాలపై అవసరమైతే వివరణ కొరవచ్చని ఆయన సూచించారు. జర్నలిస్టుల సంక్షేమ చర్యల పట్ల ముఖ్యమంత్రితో, సమాచార శాఖ మంత్రితో ఎప్పుడైనా మాట్లాడడానికి అవకాశాలు ఎలాగూ ఉంటాయన్నారు. ఇందుకు విరుద్ధంగా ఓ రాజకీయ ఎత్తుగడతో కొన్ని శక్తులు ఆందోళన చేయాలని తలపెట్టడం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల పట్ల, వారి సమస్యల పట్ల రేవంత్ రెడ్డి నాయకత్వాన ఉన్న ప్రజా ప్రభుత్వం సానుకూల పరిష్కారానికి వెళ్తుంది తప్పా, గత ప్రభుత్వం మాదిరిగా వివక్షత చూపే అవకాశమే లేదని ఆయన తెలిపారు. నూతన జిఓపై పనిగట్టుకొని కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని విశ్వసించరాదని వర్కింగ్ జర్నలిస్టులకు శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## వివాహితకు వేధింపులు

**తెలుగు వెలుగు నిజామాబాద్,డిసెంబర్ 26**

వివాహితను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాన్సువాడలో ఓ మహిళను ఏనుగు రవీందర్ రెడ్డి ప్రధాన అనుచరుడైన దేవేందర్ రెడ్డి కొంతకాలంగా వేధింపులకు గురిచేస్తున్నాడు. ఈ విషయం సదరు మహిళ ఆమె భర్తకు చెప్పడంతో దేవేందర్ రెడ్డికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ క్రమంలో దేవేందర్ రెడ్డిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీతో పాటు లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. బాన్సువాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పనిచేస్తున్న మహిలను దేవేందర్‌రెడ్డి వేధింపులకు గురిచేస్తున్నాడు. నెలరోజులుగా దేవేందర్‌రెడ్డి వేధింపులు భరించలేక సదరు మహిళ తన భర్తకు విషయం చెప్పింది. గురువారం కూడా మహిళను దేవేందర్‌రెడ్డి వేధిస్తుండగా ఆమె భర్త అక్కడికి చేరుకొని అతడిని పట్టుకున్నాడు. తీవ్ర ఆగ్రహం చెందిన ఆయన దేవేందర్‌రెడ్డిని దవాఖాన నుంచి నడిరోడ్డుపై చెప్పులతో కొడుతూ పోలీసు స్టేషన్ వరకు తీసుకెళ్లి, పోలీసులకు అప్పగించాడు. బాధితురాలిని, ఆమె భర్తను కాంగ్రెస్ నాయకుడు బుజ్జగించే ప్రయత్నం చేసినా ఫలితంలేకపోయింది. సాయంత్రం బాధిత కుటుంబ సభ్యులు పోలీసుస్టేషన్‌కు వెళ్లినట్టు సమాచారం.

# యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల కార్యాలయంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు

**– దేశ ఆర్థిక పునాది శిల్పికి కన్నీటి నివాళులు**
**– మచ్చలేని మనిషి.. క్రమశిక్షణకు మారుపేరు.. సిద్ధాంతాలకు ప్రతిరూపం**



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 26**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలో ఉన్న యువజన కాంగ్రెస్ మండల కార్యాలయంలో, భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త, దేశాభివ ృద్ధికి అంకితమైన నాయకుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో అత్యంత గౌరవప్రదంగా, ఆత్మీయ వాతావరణంలో జరిగింది.
ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, దీపాలు వెలిగించి, రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమం మొత్తం భావోద్వేగపూరితంగా సాగి, నాయకుడి సేవలను స్మరించుకునే వేదికగా నిలిచింది.
దేశం ఒక గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయింది
ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి దొరికిన అరుదైన నాయకుడని, ఆయన మచ్చలేని వ్యక్తిత్వం, నిజాయితీ, నిబద్ధత దేశ రాజకీయాలకు ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా పనిచేసిన నేతగా మన్మోహన్ సింగ్ ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు.
మాజీ ఆర్థిక శాఖ మంత్రిగా దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభం నుంచి బయటకు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని గుర్తు చేశారు. ముఖ్యంగా 1991లో దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలు భారతదేశ భవిష్యత్తును మార్చేశాయని తెలిపారు. ఆర్థిక స్వేఛ్ఛే, పారిశ్రామిక అభివ ృద్ధి, విదేశీ పెట్టుబడులకు మార్గం కల్పించడం వంటి నిర?యాలు దేశాన్ని ప్రపంచ ఆర్థిక పటంలో నిలబెట్టాయని అన్నారు.
2004%--%2014: చట్టాల ద్వారా సామాజిక విప్లవం
2004 నుంచి 2014 వరకు భారతదేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ మన్మోహన్ సింగ్, దేశ పాలనలో చట్టాల ద్వారా సామాజిక మార్పును తీసుకొచ్చిన నాయకుడని యూత్ కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఆయన హయాంలో తీసుకొచ్చిన చట్టాలు దేశ ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చాయని పేర్కొన్నారు.
ప్రత్యేకంగా
సమాచార హక్కు చట్టం (ఆర్ టీ ఐ) ద్వారా ప్రజలకు ప్రభుత్వంపై ప్రశ్నించే హక్కు కల్పించారని,
విద్యా హక్కు చట్టం ద్వారా పేద పిల్లలకు విద్య హక్కును చట్టబద్ధం చేశారని,
ఆహార భద్రత చట్టం ద్వారా కోట్లాది మంది పేదలకు భోజన భద్రత కల్పించారని,
జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజైరేగా) ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించారని,
లోక్‌పాల్ బిల్లు ద్వారా అవినీతి నిర్మూలనకు పునాది వేశారని తెలిపారు.
ఇలాంటి చట్టాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, ఇవన్నీ ఒక మేధావి ప్రధాని ఆలోచనల ఫలితమని పేర్కొన్నారు.
క్రమశిక్షణకు, మౌనమైన పనితనానికి ప్రతీక
డాక్టర్ మన్మోహన్ సింగ్ రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వమని, మాటలకన్నా పనికి ప్రాధాన్యం ఇచ్చిన నేతగా ఆయన నిలిచిపోయారని యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. నమ్మిన సిద్ధాంతాలను జీవితాంతం ఆచరించిన గొప్ప మనిషి అని, పదవులు ఉన్నా అహంకారం లేని వ్యక్తిగా ప్రజల హ ృదయాల్లో నిలిచారని తెలిపారు.
దేశానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివని, రానున్న తరాలకు ఆయన జీవితం ఒక మార్గదర్శకమని యువ నాయకులు పేర్కొన్నారు.
యువజన కాంగ్రెస్ మండల కమిటీ సమీక్ష సమావేశం
నివాళులర్పణ అనంతరం యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, వార్డు మెంబర్లుగా ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికైన యువతకు శుభాకాంక్షలు తెలిపారు. యువతపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి ధన్యవాదాలు తెలియజేశారు.
పల్లెల అభివ ృద్ధికి సరైన ప్రణాళికతో ముందుకెళ్లే యువ నాయకత్వాన్ని ప్రజలు ప్రోత్సహించారని, ఇది ప్రజాస్వామ్యానికి శుభసూచకమని పేర్కొన్నారు. గ్రామాల అభివ ృద్ధి, మౌలిక వసతులు, యువత ఉపాధి, విద్య వంటి అంశాలపై యువ ప్రజాప్రతినిధులు ప్రత్యేక ద ృష్టి పెట్టాలని సూచించారు.
రానున్న ఎన్నికల్లో యువతకే అవకాశం ఇవ్వాలి
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజలు ఇదే పంథాలో యువతను గెలిపించాలని కోరారు. యువత రాజకీయాల్లోకి రావడం ద్వారా నూతన ఆలోచనలు, పారదర్శక పాలన సాధ్యమవుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ యువ నాయకత్వానికి అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.
పాల్గొన్న నాయకులు
ఈ కార్యక్రమంలో
జిల్లా ప్రధాన కార్యదర్శులు పార్లపల్లి నాగరాజు, దొడ్డే సంధ్యా నవీన్,
జిల్లా కార్యదర్శి సజ్జద్ మహమ్మద్,
నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పంజాల అజయ్, రోమాల రాజ్ కుమార్,
మండల ఉపాధ్యక్షులు దేవనూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్,
మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్,
యువజన నాయకులు సూర్య, సాయి తేజ, శశి, భగవాన్
తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
మొత్తంగా ఈ కార్యక్రమం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలను స్మరించుకునే వేదికగా, యువతలో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించే సమావేశంగా నిలిచింది.

## బద్ది పోచమ్మ ఆలయంలో భక్తులకు ఇబ్బందులు

**– క్యూలైన్లు అస్తవ్యస్తం.. బారులు తీరిన భక్తులు**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయానికి భారీగా భక్తులు పోటెత్తారు. రాజన్నను దర్శించుకున్న భక్తులు అనంతరం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం, బోనాలు చెల్లించడం అనవాయితీ. ఈక్రమంలో శుక్రవారం వేకువజామున నుండే వేలాది సంఖ్యలో భక్తులు బోనాలతో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మరోవైపు వేలాదిగా తరలివచ్చిన భక్తులను నియంత్రించడం, సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తులు బోనాలతో తరలివచ్చి గంటల కొద్ది క్యూలైన్లలో వేచి ఉన్నప్పటికీ అమ్మవారి దర్శన భాగ్యం కలగడం లేదని, చివరికి బయట నుండే అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని వెళ్ళామని సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు వాపోయారు. ఇది చాలదు అన్నట్లు క్యూలైన్లలో భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఒకానొక సమయంలో తోపులాట జరిగింది. అయితే వీఐపీ, ప్రముఖుల దర్శనాలపై ఆలయ అధికారులు చూపిన చొరవ, సామాన్య భక్తులపై చూపడం లేదని మహిళా భక్తులు వాపోయారు. దీంతో మహిళా తల్లులకు, చంటిపిల్లలకు, వ ృద్ధులకు, దివ్యాంగులకు ఇబ్బందులు తప్ప లేదు. ప్రణాళిక లేని పనులు, క్యూలైన్లు సక్రమంగా లేకపోవడం తమ పాలిట శాపంగా మారినట్లు పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలి

**– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**– భక్తుల రద్దీపై ఆలయ అధికారులతో ప్రభుత్వ విప్ సమీక్ష**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ భీమేశ్వరాలయం తో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. సమ్మక్క సారలమ్మను దర్శించుకునేందుకు వెళ్లే భక్తులు ముందుగా రాజన్నను దర్శించుకునేందుకు రావడం, సెలవు దినాలు కావడంతో భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై శుక్రవారం ఆలయ అధికారులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా క్యూలైన్లో వారికి త్రాగునీరు, కూర్చునేందుకు బెంచీలు ఏర్పాటు, భక్తులు విడిది చేసేందుకు చలువ పందిర్లు, క్యూలైన్ల నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలని, శానిటేషన్ పరంగా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తుల రద్దీని బట్టి వారికి త్వరత్వరగా దర్శనమయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని, బద్ది పోచమ్మ ఆలయంలో కూడా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ ఈవో ఎల్. రమాదేవి, ఆలయ ఈఈ రాజేష్, డిఈ మధు రఘునందన్, ఏఈఓలు గోవిందుల అశోక్ కుమార్, జయకుమారి, విజయ్ కుమార్, పురాణం వంశీక ృష?, తదితరులున్నారు.

## దుఃఖంలోనూ మానవత్వం..!

**– నేత్రదానంతో ఇద్దరికి చూపు**
**– సూర్తిగా నిలిచిన కుటుంబం**
**– అభినందించిన సదాశయ ఫౌండేషన్, తెలంగాణ మహిళా మిత్ర**





**తెలుగు వెలుగు ప్రతినిధి ఎన్టీపీసీ (జ్యోతినగర్) డిసెంబర్ 26:**
పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలోని అన్నపూర? కాలనీకి చెందిన దాసరి మల్లమ్మ (62) అనారోగ్యంతో శుక్రవారం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మ ృతి చెందింది. కుటుంబానికి ఆధారమైన ఆమె మ ృతితో విషాదంలో కుటుంబం మునిగినప్పటికీ, మానవత్వాన్ని చాటుతూ ఆమె నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు వెలుగులు పంచారు. తెలంగాణ మహిళా మిత్ర అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ సూచన మేరకు.. మ ృతురాలి బంధువులు కత్తెరమల్ల రమేష్, గోసిక శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. దీంతో మల్లమ్మ భర్త రాంచందర్, కొడుకు, కోడలు పద్మారావు కావ్య, కూతుళ్లు, అల్లుళ్లు సువర? గోపాల్, మాధవి రాజు, సుష్మా కుమార్ ఆమె కార్నియాలను దానం చేయడానికి అంగీకరించారు. సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆధ్వర్యంలో టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మల్లమ్మ కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు. దుఃఖ సమయంలోనూ ఉదాత్త మనసుతో నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామక ృషా?రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, కే.ఎస్. వాసు, భీష్మాచారి, వెద్దీ అనంతరాములు, కవిత, తాడబోయిన రామన్న, శశికళ, తెలంగాణ మహిళా మిత్ర అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళతో పాటు మాజీ కార్పొరేటర్లు కత్తెరమల్ల రమేష్, సుజాత, మెడల్ స్కూల్ టీచ్చర్ అరుణ, మ ృతురాలి బంధువు గోసిక శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

## రిపేర్ల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే ఊరుకోం

**– న్యూ ఇండియా పార్టీ నాయకులు జెవి రాజు, అశోక్ వేముల**



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 26:**
గోదావరిఖనిలో రిపేర్ల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే ఊరుకోమని న్యూ ఇండియా పార్టీ నాయకులు జెవి రాజు, అశోక్ వేముల హెచ్చరించారు. డిస్ట్రిక్ట్ కోర్టు ఎదురుగా మరో కోర్టు పక్కన అశోక నగర్ వెళ్లే వైపు ఉన్న కొత్తగా వేసిన సిమెంట్ రోడ్డును మున్సిపల్ వారు ఏదో మరమ్మతుల పేరుతో రోడ్డును పగలగొట్టిన ప్రాంతాన్ని శుక్రవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డును పగలగొట్టి ఇప్పటికి చాలా రోజుల గడుస్తున్నా ఇంకా మరమ్మతులు పూర్తి కాలేదన్నారు. గతంలో ఇదే ప్లేస్ లో అనేక మార్లు రిపేర్లు చేసినప్పటికి అది రిపేర్ కాకపోవడం అంటే మునిసిపల్ ఇంజనీర్ల పనితనం సరిగలేకపోవడమే అవుతుందన్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యే కొత్తగా వేసిన రోడ్డును ఎవరు డ్యామేజ్ చేసిన లక్ష రూపాయల ఫైన్ వేస్తామని ప్రజలను హెచ్చరింవారని, మరి నేడు మున్సిపల్ డ్యామేజ్ చేస్తే వీరికి ఎంత ఫైన్ వేసి రికవరీ చేశారని వారు ప్రశ్నించారు. ప్రజలకో రుల్ అధికారులకో రూల్ కాదన్న విషయం మీరు గుర్తు ఏరగాలని, ఇదే విషయమై మున్సిపల్ గవర్నమెంట్ లో సమాచార హక్కు చట్టంపై ప్లేసులో ఎన్నిమార్లు రిపేర్ల కోసం రోడ్లను పగలగొట్టారు.. ఎంత ధనం వెచ్చించారు.. ఏఏ ఇంజనీర్ల ఆధ్వర్యంలో ఆ పనుల పర్యవేక్షణ జరిగిందనే విషయాలను అడిగినా.. ఇప్పటివరకు మున్సిపల్ ఆఫీస్ నుంచి సరైన సమాధానం ఇవ్వలేదన్నారు. అలాగే ఇన్చార్జి జెసికి కూడా నేను ఊర్లో ఉన్న కొన్ని సమస్యల మీద వాట్సాప్ లో వారి ద ృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, ఇటు మునిసిపల్ సిబ్బంది గాని మున్సిపల్ ఇన్చార్జిగా ఉన్న జెసి గానీ ఏ విధంగా కూడా స్పందించకపోవడం శోచనీయం అన్నారు. ప్రజలు అంటే, ప్రజల సమస్యలు అంటే

## భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**– దర్శనానికి మూడు గంటల సమయం**
**– కోడె మొక్కులు చెల్లించి.. స్వామిని దర్శించుకున్న భక్తులు**





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి బాలాలయంగా రూపుదిద్దుకున్న శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ భారీగా నెలకొంది. వరుసగా క్రిస్మస్ సెలవులతో పాటు శనివారం, ఆదివారం కలిసి రావడంతో భక్తులు పోటెత్తారు. మేడారంసమ్మక్క సారలమ్మను దర్శించుకునే భక్తులు ముందుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ.. శుక్రవారం తెల్లవారుజాము నుండే భక్తులు తలనీలాలు సమర్పించి,పుణ్య స్నానాలు ఆచరించి కోడె మొక్కు చెల్లింపుకై గంటల కొద్ది కోడెల క్యూ లైన్ లో నిల్చొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ధర్మ దర్శనం, శీఘ్రదర్శనం, స్పెషల్ దర్శనం, క్యూ లైన్లు భక్తులతో నిండిపోయాయి. దాదాపు 70 వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో ఎల్.రమాదేవి ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ,ఆలయ అధికారులకు పలు సూచనలు చేశారు.

తెలుగు-వెలుగు
శనివారం డిసెంబర్ 27 2025

# ఇంకెంత కాలం.. ఈ నిర్లక్ష్యం..?

» జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించలేని అసమర్థ ప్రభుత్వం
» మంత్రుల ఇలాఖాలోనే నాలుగో స్తంభానికి జరుగుతున్న ఘోర అన్యాయం
» దేవకి వాసుదేవ రావు
» (బీజేపీ, తెలంగాణ రాష్ట్ర కోశాధికారి)



**తెలుగు వెలుగు ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 26 :**
జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, వృత్తి గౌరవం కోసం ఇకపై రాజీలేని పోరాట మార్గమే శరణ్యమని, జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధనలో భవిష్యత్తులో కూడా భారతీయ జనతా పార్టీ సంపూర? మద్దతుతో ముందుంటుందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు స్పష్టంగా ప్రకటించారు. నాలుగో స్తంభాన్ని నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకర సంకేతమని ఆయన హెచ్చరించారు.
టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష?లతో పాటు జిల్లా నాయకులు వారి స్వగృహంలో దేవకి వాసుదేవ రావు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా ఇళ్ల స్థలాల కేటాయింపులో జరుగుతున్న తీవ్ర అన్యాయంపై విస్తృతంగా చర్చించారు. నూతనంగా ఎన్నికైన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకత్వానికి ఆయన అభినందనలు తెలియజేస్తూ, జర్నలిస్టుల సమస్యలను రాజకీయాలకు అతీతంగా, మానవీయ కోణంలో చూడాల్సిన అవసరం ఉందన్నారు.
ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు గత ప్రభుత్వ హయాంలో క్యాబినెట్ ఆమోదంతో జీవో నెం.147 ద్వారా కేటాయించిన 23.02 ఎకరాల (23 ఎకరాలు 2 కుంటలు) విలువైన ప్రభుత్వ భూమిని ఇప్పటివరకు పంపిణీ చేయలేకపోవడం పాలకుల ఘోర వైఫల్యానికి నిదర్శనమని దేవకి వాసుదేవ రావు తీవ్రంగా విమర్శించారు. జీవో జారీ అయి, విధానపరమైన అనుమతులు పూర్తయ్యి సంవత్సరాలు గడుస్తున్నా, ఒక్క జర్నలిస్టు పేరు మీద కూడా పట్టా జారీ కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని మండిపడ్డారు.
ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులు రాష్ట్ర కేబినెట్‌లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ, వారి ఇలాఖాలోనే జర్నలిస్టులకు న్యాయం జరగకపోవడం అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం ప్రశ్నించే జర్నలిస్టులకే తమ మౌలిక అవసరమైన నివాస భద్రత లేకుండా చేయడం ప్రభుత్వానికి ఎంతటి సిగ్గుచేటో పాలకులు ఆలోచించాలన్నారు.
"జీవో ఉంది.. భూమి ఉంది.. అర్హత ఉంది.. అయినా జర్నలిస్టులు రోడ్డెక్కి ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది?" అని ఆయన ప్రశ్నించారు.
ఖమ్మం జర్నలిస్టుల భూముల పంపిణీ విషయంలో అధికారులు హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ కేసులో వచ్చిన సుప్రీంకోర్టు తీర్పును అడ్డం పెట్టుకుని ఫైళ్లను నిలిపివేస్తున్నారని దేవకి వాసుదేవ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ తీర్పు పూర్తిగా అక్రమ హౌసింగ్ సొసైటీలు, నకిలీ సభ్యత్వాలు, భూ దందాలకు సంబంధించిన ప్రత్యేక కేసు మాత్రమేనని, ప్రభుత్వ జీవో ఆధారంగా సంక్షేమ దృష్టితో జర్నలిస్టులకు కేటాయించాల్సిన భూములకు ఆ తీర్పు వర్తించదన్న విషయం చట్టపరంగా స్పష్టమని వివరించారు.
సంబంధం లేని సుప్రీంకోర్టు తీర్పును చూపించి ఖమ్మం జర్నలిస్టుల సంక్షేమ అంశాన్ని పక్కన పెట్టడం చట్టబద్ధం కాదని, ఇది కావాలనే ఫైళ్లను ముందుకు నడపకుండా నిలిపివేసే మోసపూరిత ప్రయత్నమని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. నిజంగా ఏదైనా కోర్టు స్టే ఉంటే, ఏ సర్వే నెంబర్లపై ఉందో, ఏ కేసుకు సంబంధించిందో అధికార యంత్రాంగం బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.
జర్నలిస్టులు ప్రభుత్వానికి శత్రువులు కాదని, ప్రజల గొంతుకగా, ప్రజాస్వామ్యానికి రక్షకులుగా పనిచేసే బాధ్యతాయుత వర్గమని దేవకి వాసుదేవ రావు స్పష్టం చేశారు. అలాంటి వర్గాన్ని గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం కూడా ఒకేలా నిర్లక్ష్యం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరుస్తుందని హెచ్చరించారు.
జీవో ద్వారా కేటాయించిన 23.02 ఎకరాల భూమిని అర్హులైన ఖమ్మం జర్నలిస్టులకు వెంటనే అప్పగించే వరకు బీజేపీ మౌనంగా ఉండబోదని, అవసరమైతే జర్నలిస్టుల ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొని పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన తేల్చిచెప్పారు.
జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటం వ్యక్తిగత సమస్య కాదని, ఇది వృత్తి గౌరవం, భద్రత, కుటుంబ భవిష్యత్తుతో ముడిపడిన మౌలిక హక్కుల ఉద్యమమని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు వెంటనే స్పందించి, తమ ఇలాఖాలోనే నాలుగో స్తంభానికి న్యాయం జరిగేలా స్పష్టమైన నిర?యాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, టిబిజేఏ జిల్లా అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తా, జిల్లా నాయకులు ఎలుగోటి వెంకట్, కప్పల మధు, కందరబోయిన నాగకృష?, షేక్ సోందుమియా, మామిడాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ఉద్యమానికి కొత్త ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సమిష్టిగా, ఉద్యమాత్మకంగా ముందుకు సాగుతామని టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్%--%2843) జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు.

## క్యాడర్ ధైర్యమే పార్టీకి బలం...

- అధైర్యపడద్దు...అండగా ఉంటాం...
- ఓటమి గెలుపుకు పునాది అనుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 26**
స్వార్థ ప్రయోజనాల కోసం నాయకులు వస్తుంటారు పోతుంటారు కానీ క్యాడర్ ధైర్యమే పార్టీకి బలమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం పలిమేల మండలం సర్వాయి పేట గ్రామంలో లంగరి రవీందర్ నివాసంలో నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ప్రజా తీర్పును గౌరవించి ప్రజలకు అందుబాటులో ఉండాలే కానీ మనోధైర్యం కోల్పోవద్దని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నాయకులు, కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. మండలానికి చెందిన ఓ నాయకులు పార్టీ మారితే అన్నా మేమున్నాం అంటూ ఈ ప్రాంతానికి చెందిన కార్యకర్తలు ముందుకు రావడం అభినందనీయమని ఆయన కొనియాడారు. సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిని ఏదో కోల్పోయామనే భావన ఉండవద్దని, ఓటమి గెలుపుకు పునాది అని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త, నాయకుడు సైనికుల్లా పనిచేశారని ఆయన కొనియాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేయడంలో బాగస్వాములం కావాలన్నారు. ప్రజల గుండెల్లో గులాబీ జెండా చెరగని ముద్రలా ఉంటుందని, పరిస్థితుల కారణంగా ప్రజాతీర్పు మారుతుందన్నారు. అధైర్యపడవద్దని బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు మనకు అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.

## ముక్కోటి ఏకాదశి కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆహ్వానం

- ఆహ్వాన పత్రిక అందజేసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ గింగిలే రామారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట డిసెంబర్ 26**
కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లంతకుంట మండల కేంద్రంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 30వ తేదీన జరగనున్న ముక్కోటి ఏకాదశి మహోత్సవ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారిని ఆలయ చైర్మన్ గింగిలే రామారావు గారు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.
ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని ఆలయ చైర్మన్ గింగిలే రామారావు గారు మర్యాదపూర్వకంగా కలిసి, సంప్రదాయబద్ధంగా శాలువాతో సన్మానించి, అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మేమెంటోను భక్తిశ్రద్ధలతో బహూకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల వివరాలను మంత్రివర్యులకు తెలియజేశారు.
అనంతరం ఈ నెల 30న నిర్వహించనున్న వైకుంఠ ఏకాదశి %--% ముక్కోటి ఏకాదశి మహోత్సవానికి తప్పనిసరిగా హాజరై భక్తులకు ఆశీర్వచనాలు అందించాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదమైన పవిత్ర లడ్డును కూడా మంత్రివర్యులకు సమర్పించారు.
మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం భక్తుల విశ్వాస కేంద్రంగా నిలుస్తోందని, ముక్కోటి ఏకాదశి వంటి మహాపర్వాలు ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సమయం అనుకూలిస్తే తప్పకుండా కార్యక్రమానికి హాజరయ్యే ప్రయత్నం చేస్తానని ఆలయ నిర్వాహకులకు హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గోడిసెల పరమేష్, గోలి కిరణ్, ఎడ్ల కిషన్ రెడ్డితో పాటు ఇతర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ముక్కోటి ఏకాదశి సందర్భంగా చేపట్టనున్న ప్రత్యేక పూజలు, వైకుంఠ ద్వార దర్శనం, అన్నదాన కార్యక్రమాలపై మంత్రివర్యులకు వివరించారు.
మొత్తంగా ఈ భేటీ అత్యంత సౌహార్ద్రపూర్వకంగా, భక్తిశ్రద్ధలతో సాగి, ముక్కోటి ఏకాదశి కార్యక్రమాలకు

## సిపిఐ శత వార్షికోత్సవాలు

- ఖనిలో ఘనంగా కార్మిక సన్మానం



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 26:**
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వార్షికోత్సవ వేడుకలు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉత్సాహంగా సాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గోదావరిఖనిలో ఏఐటీయూసీ నగర సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.
స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కార్మికుడు నీలం బిక్షపతిని ఆయన సేవలకు గుర్తింపుగా ఏఐటీయూసీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఏఐటీయూసీ నగర సమితి అధ్యక్షులు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ లు బిక్షపతికి శాలువా కప్పి, పూలమాలలతో గౌరవించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కరీం మరియు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వంద ఏళ్ల చరిత్ర కలిగిన సిపిఐ, ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తోందని కొనియాడారు. సమాజ సేవలో, వృత్తి ధర్మంలో నిబద్ధతతో పనిచేసే కార్మికులను గౌరవించుకోవడం పార్టీ సంప్రదాయమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల వంటి కీలక సంస్థల్లో కార్మికుల పాత్ర ఎంతో విలువైనదని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, వివిధ విభాగాల కార్మికులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి ఆట వస్తువులు అందజేత



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 26:**
గోదావరిఖని ఇందిరానగర్ లోని అంగన్వాడి కేంద్రం 1లో శుక్రవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా కెనరా బ్యాంక్ మేనేజర్ అజిత్, దీనా దంపతులు పిల్లలకు టేబుల్ ఫ్యాన్స్, ఆట వస్తువులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ జి.రజిత్. ఆయా అరుణ, కొమురమ్మ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కురుమరత్న చిగుర్ల శ్రీనివాస్ కురుమను అభినందించిన మాజీ గవర్నర్, బండారు దత్తాత్రేయ



**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 26**
కురుమ సమాజ అభ్యున్నతికి అహర్నిశలు సేవలందిస్తూ, సామాజిక సేవలో తనదైన ముద్ర వేసుకున్న చిగుర్ల శ్రీనివాస్ కురుమకు 'కురుమరత్న' అవార్డు లభించడం సమస్త కురుమ సమాజానికి గర్వకారణమని మాజీ గవర్నర్, మాజీ కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ కురుమ అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిగుర్ల శ్రీనివాస్ కురుమను ప్రత్యేకంగా అభినందిస్తూ ఆశీర్వదించారు.
మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ, గత 25 సంవత్సరాలుగా కురుమ సమాజం కోసం చిగుర్ల శ్రీనివాస్ కురుమ చేస్తున్న సేవలు అపూర్వమని, నిరంతరాయంగా కొనసాగుతున్నాయని ప్రశంసించారు. కురుమ సంఘంలో మొదటి నుంచే చురుకైన పాత్ర పోషిస్తూ, కురుమ సంఘం ట్రస్ట్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ సంఘాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.
అదేవిధంగా, గొర్రెలు%--%మేకలు పెంపకం వృత్తిదారుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా, అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా కురుమ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా సుమారు 16 సంవత్సరాల పాటు నిర్విరామంగా పనిచేస్తూ అనేక ఉద్యమాలు, కార్యక్రమాలు చేపట్టి కురుమ యువతలో చైతన్యం నింపారని అన్నారు. సమాజ హక్కులు, సంక్షేమం కోసం ఎన్నో సందరాల్లో పోరాటాలు నిర్వహించి ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడంలో చిగుర్ల శ్రీనివాస్ కురుమ కీలకంగా వ్యవహరించారని తెలిపారు.
ప్రత్యేకంగా గత 20 సంవత్సరాలుగా జిల్లా కురుమ సంఘం విద్యార్థి హాస్టల్ ట్రస్ట్ భవనం నిర్మాణం కోసం మొదటి నుంచే ముందుండి పోరాడడం గొప్ప సేవగా బండారు దత్తాత్రేయ కొనియాడారు. ఆ భవనం నిర్మాణం కోసం రాత్రింబవళ్లు శ్రమించి, విరాళాల సేకరణ నుంచి పరిపాలనా అనుమతుల వరకు అన్నింటినీ స్వయంగా చూసుకుంటూ కురుమ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేశారని ప్రశంసించారు.
కురుమ కులంలో ఉన్న నిరుపేద విద్యార్థులకు చదువు కోసం ఆర్థిక సహాయం, పేద కుటుంబాల వివాహాలకు సహకారం, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు వైద్య సహాయం అందిస్తూ, సేవే ధ్యేయంగా చిగుర్ల శ్రీనివాస్ కురుమ ముందుకు సాగుతున్నారని అన్నారు. వ్యక్తిగత లాభాలను పక్కన పెట్టి, సమాజ హితం కోసం తన జీవితం అంకితం చేసిన నాయకుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు.
ఈ విధమైన సుదీర్ఘ సేవల ఫలితంగానే చిగుర్ల శ్రీనివాస్ కురుమకు 'కురుమరత్న' అవార్డు లభించడం అత్యంత గర్వకారణమని, ఇది ఆయన సేవలకు వచ్చిన న్యాయమైన గుర్తింపని బండారు దత్తాత్రేయ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే తపనతో మరిన్ని సేవలు చేస్తూ, కురుమ సమాజానికి మరింత ఉన్నతమైన నాయకత్వాన్ని అందించాలని, అలాగే ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ కురుమ మాట్లాడుతూ, కురుమ కుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఒగ్గు బీర్ల కళాకారుల సంక్షేమం, 50 సంవత్సరాలు దాటిన గొర్రెల కాపరులకు పింఛన్ సదుపాయం, గొర్రెలు%--%మేకల పెంపకానికి సబ్సిడీ రుణాలు, ఎన్‌సీడీసీ (నిసీడీసీ) రుణాలు, నాబార్డ్ (నాబార్డ్) రుణాలు వంటి కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు కురుమ సమాజ ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేస్తాయని వివరించారు.
ఈ పథకాలను సక్రమంగా అమలు చేయించేందుకు కురుమ సంఘ నాయకులు, యువత ముందుకు రావాలని, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ హక్కులు సాధించుకోవాలని సూచించారు. చిగుర్ల శ్రీనివాస్ కురుమ వంటి నాయకులు ఈ కార్యక్రమాలకు మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు.
చివరగా కురుమరత్న చిగుర్ల శ్రీనివాస్ కురుమను మరోసారి ఆశీర్వదిస్తూ, ఆయన సేవలు మరింత విస్తరించాలని, కురుమ సమాజం అంతా ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ గవర్నర్, మాజీ కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ కురుమ తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## ఆళ్లగడ్డ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

- కారును ఢీకొన్న ట్రావెల్ బస్సు
- ప్రమాదంలో నలుగురు హైదరాబాదీల మృతి

ఆళ్లగడ్డ మండలం నల్లగట్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు, ట్రావెల్స్ బస్సు ఢీకొని నలుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో వేగంగా దూసుకెళ్లిన కారు.. డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న సీజీఆర్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టింది. దీంతో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మృతులంతా హైదరాబాద్ వాసులుగా తెలుస్తోంది. మృతిచెందిన వారిని గుండురావు(60), శ్రావణ్ (22), నరసింహ, బన్నీగా గుర్తించారు. తోటి ప్రయాణికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బాధితులను రక్షించి స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలిస్తున్నారు. మరోవైపు ఘటనా స్థలాన్ని డీఎస్పీ ప్రమోద్ కుమార్ సైతం పరిశీలించారు. ఈ ప్రమాదంపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నలుగురు మృతిచెందడం అత్యంత దురదృష్టకరం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంపై జిల్లా అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు తక్షణమే వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లి అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఫలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కృషి

**- జమ్మికుంటకు ఖేలో ఇండియా కింద రూ.6.50 కోట్ల నిధులు**
**- గ్రామీణ క్రీడా ప్రతిభకు అంతర్జాతీయ స్థాయి వేదికగా 4 లైన్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్**
**- బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి**



**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట డిసెంబర్ 26**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిపాదించిన "ఖేలో ఇండియా ద్వారా క్రీడలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలి" అనే సంకల్పానికి జమ్మికుంట పట్టణం ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోందని బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత వల్లే గ్రామీణ ప్రాంతాల్లో కూడా అంతర్జాతీయ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు.

ఇల్లందకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ, ఖేలో ఇండియా పథకం కింద జమ్మికుంట పట్టణంలో 4 లైన్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణానికి రూ.6.50 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం చారిత్రక నిర?యమని పేర్కొన్నారు. ఈ నిధులను యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ద్వారా విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

గ్రామీణ క్రీడాకారులకు సువరా?వకాశం

ఈ ప్రాజెక్టు ద్వారా జమ్మికుంటతో పాటు పరిసర గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన శిక్షణా వసతులు అందుబాటులోకి వస్తాయని మట్ట పవన్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు సరైన మౌలిక సదుపాయాలు లేక ప్రతిభ ఉన్నప్పటికీ వెనుకబడిపోయిన గ్రామీణ యువతకు ఇది ఒక సువరా?వకాశమని అన్నారు.

గ్రామీణ ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించి, జాతీయ%--%అంతర్జాతీయ వేదికలపై నిలబెట్టాలన్న మోడీ ప్రభుత్వ క్రీడా విజన్‌కు ఇది మరో స్పష్టమైన ఉదాహరణ అని ఆయన కొనియాడారు. కేవలం పట్టణాలకే పరిమితమయ్యే క్రీడా మౌలిక సదుపాయాల సంస్కృతిని మార్చి, గ్రామ స్థాయిలోనే ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

మోడీ ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాల్లో క్రీడలకు కీలక స్థానం

మోడీ ప్రభుత్వం దేశాభివృద్ధిని కేవలం రోడ్లు, భవనాలు, పరిశ్రమలకే పరిమితం చేయలేదని, క్రీడలను కూడా అభివృద్ధి అజెండాలో కీలక భాగంగా చేర్చిందని మట్ట పవన్ రెడ్డి పేర్కొన్నారు. శారీరక దృఢత్వం, మానసిక బలం, క్రమశిక్షణ, దేశభక్తి వంటి విలువలను క్రీడలు యువతలో పెంపొందిస్తాయని ఆయన అన్నారు.

ఖేలో ఇండియా వంటి పథకాల ద్వారా క్రీడలను ఉద్యమంలా తీసుకెళ్తున్న మోడీ ప్రభుత్వం, భవిష్యత్తులో ఒలింపిక్స్, ఆసియా గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్ వంటి అంతర్జాతీయ పోటీల్లో భారత్‌ను అగ్రస్థానంలో నిలబెట్టాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు.

జమ్మికుంట పరిసర మండలాలకు లబ్ధి

ఈ సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం పూర్తయిన వెంటనే జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్తో పాటు పరిసర మండలాల యువ అథ్లెట్స్‌కు అంతర్జాతీయ స్థాయి శిక్షణా అవకాశాలు లభించనున్నాయని మట్ట పవన్ రెడ్డి వివరించారు. ఈ ట్రాక్ గ్రామీణ యువతకు కేవలం సాధన వేదిక మాత్రమే కాకుండా, వారి కలలకు మార్గం చూపే కేంద్రంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

స్థానిక ప్రతిభను వెలికితీసి, క్రీడాకారుల్లో పోటీ సామర్థ్యాన్ని పెంపొందించి, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించే స్థాయికి తీసుకెళ్లే బలమైన వేదికగా ఈ ప్రాజెక్టు నిలవనుందన్నారు.

యువత భవిష్యత్తుపై సంపూర? నమ్మకం

జమ్మికుంట పరిసర ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభావంతులైన యువ క్రీడాకారులు ఉన్నారని, సరైన శిక్షణ, సౌకర్యాలు లభిస్తే వారు రాబోయే రోజుల్లో దేశానికి కీర్తిప్రతిష్టలు తెచ్చే స్థాయికి ఎదుగుతారని మట్ట పవన్ రెడ్డి సంపూర? నమ్మకం వ్యక్తం చేశారు. ఈ ట్రాక్ ద్వారా గ్రామీణ యువత తమ కలలను సాకారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

కృతజ్ఞతలు తెలిపిన మట్ట పవన్ రెడ్డి

ఈ కీలక ప్రాజెక్టు సాధ్యమవడానికి కృషి చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మంత్రి మన్సుక్ మాండవియ, అలాగే కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్కు మట్ట పవన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా జమ్మికుంట పట్టణానికి ఈ నిధులు తీసుకురావడంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన కృషి ప్రశంసనీయం అని అన్నారు.

మొత్తంగా ఈ ప్రాజెక్టు జమ్మికుంట ప్రాంతాన్ని క్రీడా పటంలో ప్రత్యేకంగా నిలబెట్టే చారిత్రక అడుగుగా నిలవనుందని, గ్రామీణ యువతకు కొత్త దిశ చూపే మైలురాయిగా మారుతుందని మట్ట పవన్ రెడ్డి తెలిపారు.

# రైతు పంటలకు లాభసాటి ధర చెల్లించాలి.

**- పి సుగుణాకర్ రావు**
**- అధ్యక్షులు కిసాన్ జాగరణ్.**

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 26**

రైతు పంటలకు లాభసాటి ధర రాని కారణంగా చాలామంది రైతులు వ్యవసాయాన్ని వదిలి ఇతర వృత్తులు జీవనో పాది కొరకు తరుముతున్నారు. మన దేశంలో ఇప్పటికీ వ్యవసాయం ఆధారంగా దాదాపు 70 శాతం మంది ప్రజలు తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని 50% పైగా జనాభా కి ప్రత్యేక ఉపాధి కల్పిస్తున్నారని ఇలాంటి ప్రాముఖ్యత గల రంగాన్ని విస్మరించడం దురదృష్టకరమని వివరించారు. దేశంలోనే 70 శాతం మంది ప్రజల ఆర్థిక పరిస్థితి జీవన ప్రమాణాలు పెరిగిందే వికసిత్ భారత్ సాధ్యం కాదని తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ రైతు ఆత్మహత్య చేసుకోవడం చాలా విచారకరమని , ఇలాంటి అనేక సమస్యలకు పరిష్కారం రైతు పంటకు లాభదాటిదారా ఆ పంట రైతుకు దక్కేందుకు దానికి చట్టబద్ధత ఏర్పరచవలసిన అవసరం ఉందని,కేవలం నినాదాలకు పరిమితం కాకుండా రైతాంగ సమస్యల పరిష్కారం ఆచరణాత్మక ప్రణాళికలు రచించాలని దానికి ప్రధానం రైతు పంటకు లాభ సాటిదారు పొందటమే మార్గమని తెలిపారు.

ప్రముఖ రైతు నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అధిక క్రిమిసంహారక ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గిపోతుందని మన పంటల్లో వాటి అవశేషాలు మిగిలి అనేక అనారోగ్యాలకు దారితీస్తుందని క్యాన్సరు ,కిడ్నీ ఫెయిల్యూర్, హార్ట్ ఎటాక్స్ ,హైపర్ టెన్షన్స్ లాంటి అనేక జబ్బులకు కారణం అవుతుందని అందుకనే మనం సేంద్రియ ఎరువును వాడవలసిన అవసరం ఉందని తెలిపారు. ప్రముఖ రైతు నాయకులు నరసింహనాయుడు మాట్లాడుతూ రైతులు సంఘటితమై ఉద్యమించింది ప్రభుత్వాలు దిగిరావని, నిజామాబాద్ జిల్లాలో సంఘటితంగా పసుపు బోర్డు సాధించుకున్నామని అలాగే రైతుకున్న అనేక సమస్యలకు సంఘటితమై ఉద్యమించటమే ఒకటే మార్గం అని తెలిపారు కె.వికె శాస్త్రవేత్త వేణుగోపాల్ మాట్లాడుతూ హార్టికల్చర్, పూలతోటల పెంపకం వల్ల రైతులకు అనేక లాభాలు గ్రహించని అన్ని రకాలుగా సహకారం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రముఖ డాక్టర్ బి.ఎన్ రావు మాట్లాడుతూ రైతులు అష్ట కష్టాల్లో ఉన్నారని, వారిని ఆదుకోవాల్సిన మన బాధ్యత ఉందని తెలిపారు. రైతు నాయకులు మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి వల్ల లాభాలు గ్రహించమని తెలిపారు. అధ్యక్షులు నేలమడుగు శంకరయ్య మాట్లాడుతూ దాము చింతకుంటలో ఎక్కువగానే విజయవంతంగా నడుపుతున్నామని అదే దారిలో మిగతా గ్రామ రైతులు కూడా సంఘటితం కావాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఈఓ అధ్యక్షులు ,పలువురు రైతు నాయకులు పాల్గొని రైతునుద్దేశించి అనేక సలహాలు సూచనలు ఇచ్చారు. కిసాన్ గ్రామీణ మేల రైతు సాధికారకతకై రైతు పంటలకు లాభ సాటి ధర ఆ ధర రైతు పొందుటకై చట్టబద్ధత అలాగే రైతు పంట నష్టపోతే ఆ పరిణామంలో పరిహారం అలాగే ప్రతి గ్రామంలో కూడా ఒక ఎఫ్ఈఓ ఏర్పాటు చేసి రైతులను సంగతితపరచడం , వృద్ధాప్య రైతులకు ఎలాంటి షరతులు లేకుండా పెన్షన్ చెల్లించడం లాంటి తీర్మాలను కిసాన్ గ్రామీణ మేళాలో రైతులు ఆమోదించారు.





ఈ కార్యక్రమంలో దాదాపు 20 ఎపిఓల అధ్యక్షులు ఉత్తర తెలంగాణకు సంబంధించిన పలువురు రైతు నాయకులు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.

# దర్శనాల పేరుతో భక్తుల నుండి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు

**- ఏడుగురిపై కేసు నమోదు**
**- వేములవాడ ఏఎస్పి రుత్విక్ సాయి కొట్టె**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ భీమేశ్వరాలయంలో దర్శనాల పేరుతో భక్తులను మోసం చేసి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టె అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దర్శనాల పేరుతో భక్తుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న ఏడుగురిని గుర్తించి, వారిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. రానున్న మేడారం జాతరను పురస్కరించుకుని వేములవాడకు భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. ఇదే అదనుగా భావించిన కొందరు దళారులు విఐపి దర్శనం కల్పిస్తామంటూ భక్తులను తప్పుదోవ పట్టించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఏఎస్పీ తెలిపారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. భక్తులు ప్రైవేట్ వ్యక్తులను లేదా దళారులను నమ్మి మోసపోవద్దని, దర్శన టికెట్లను కేవలం ఆలయ కౌంటర్లలో మాత్రమే కొనుగోలు చేయాలని భక్తులకు సూచించారు. భక్తుల భద్రత దృష్ట్యా ఆలయ పరిసరాల్లో నిరంతరం నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. క్షేత్రస్థాయిలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిసి కెమెరాలు,పోలీసులు, షీ టీమ్స్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఏఎస్పీ వివరించారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా దర్శనాల పేరుతో డబ్బులు అడిగితే వెంటనే 100 డయల్ కానీ పట్టణ పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# ఆటో, ఎద్దుల బండి డి ఇరువురికి గాయాలు



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 26**

గోదావరిఖని నుంచి నాగారం ప్రయాణికులతో వస్తున్నా ఆటో గుంజపడుగు సమీపంలో ఎద్దుల బండికి ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి స్థానికులు గమనించి 108 కు సమాచారం అందించడంతో హుటాహుటిన అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకొని ప్రాథమిక చికిత్స చేస్తూ ఆస్పత్రికి తరలించారు ఎరుకల వేణు ఆటో డ్రైవర్ కుడి చేయి విరిగినది, ప్రయాణికుడు అనసూరి సత్యనారాయణ నాగారం గ్రామం ఎడమ కాలు విరిగినది వీరు ఇరువురిని 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పైలెట్ హబీబ్ గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు

# రామగుండంలో ప్రజాస్వామ్యం ఖునీ

**- మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు స్పందించాలి**
**- సిరిశెట్టి మల్లేష్ కు న్యాయం చేయాలి**
**- రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్**
**- కూల్చివేతలకు నిరసనగా అఖిలపక్షం ఆందోళన**
**- రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి**





**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 26:**

రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు స్పందించి సిరిశెట్టి మల్లేష్ షాపు కుల్చిన చోటే తిరిగి షాపు నిర్మాణం చేసి ఇవ్వాలని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చవేతలకు నిరసనగా శుక్రవారం అఖిల పక్ష జే.ఎ.సి ఆధ్వర్యంలో అందోళన చేశారు. స్దానిక మున్సిపల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు అఖిల పక్ష జే.ఎ.సి మహధర్నా చేపట్టారు.ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం ఖుని అవుతుందన్నారు. చిరు వ్యాపారుల దుకణాలు కుల్చి వాతి జీవితాలను కాంగ్రెస్ పాలకులు రోడ్డున పడేశారన్నారు. గత 6 రోజులుగా మల్లేష్ న్యాయం చేయాలని ఇక్కడి రాజకీయ కార్మిక కుల సంఘాలు అఖిల పక్ష జే.ఎ.సీగా ఎర్పాడి ఆందోళన చేస్తుంటే స్దానిక మున్సిపల్ అధికారులు గాని ఎమ్మెల్యే గాని స్పందించకపోవడం ఎంటనీ ప్రశ్నించారు. ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ బాధ్యత తీసుకుని మల్లేష్ షాపు నిర్మాణం చేయుంచాలని డిమాండ్ చేశారు. చిరు వ్యాపారులకు బస్టాండ్ రాజేష్ దియేటర్ సమీపంలో నిర్మిస్తున్న నిర్మాణాల తరహాలో సింగరేణి యాజమాన్యం షాపులు నిర్మాణంచేసి ఉచితంగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష జే.ఎ.సి మూల విజయ రెడ్డి, కౌశిక హరి, గోపు అయులయ్య యాదవ్, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, తోట వేణు, ఇరికిల్ల రాజనర్సయ్య, జే.వి.రాజు, కృష? కందుల సంధ్యారాణి, కొండపర్తి సంజీవ్, కోమళ్ల మహేష్, పిడుగు కృష?, కల్వచర్ల కృష?వేణీ, గాధం విజయ, జనగామ కవిత, సరోజిని, బాదె అంజలి, నారాయణదాసు మారుతి, బోడ్డుపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, మేతుకు దేవరాజ్, చిలుక ప్రసాద్, ఇరుగురాళ్ల శ్రావన్, గోపాల కృష?, ఆర్శనపల్లి శ్రీనివాస్, గుంపుల లక్ష్మి, గుర్రం లక్ష్మి, కనకలక్ష్మీ,

# అక్రిడేషన్ పేరుతో జర్నలిస్టుల మధ్య విభజన రేఖను గీయడం బాధ్యతారాహిత్యం


**- అర్హులైన జర్నలిస్టులకు ఒకే రకమైన అక్రిడిటేషన్ ఇవ్వాలి**
**- వేములవాడ నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు తొగరి కరుణాకర్**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

అక్రిడేషన్ పేరుతో ప్రభుత్వం జర్నలిస్టుల మధ్య విభజన రేఖను గీయడం బాధ్యతరాహిత్యమని, అక్రిడిటేషన్ పాలసీలో అందరికీ ఒకే రకమైన కార్డులను ఇవ్వాలని వేములవాడ నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు తొగరి కరుణాకర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన ఫీల్డ్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు, మహిళా జర్నలిస్టులు అందరికీ గుర్తింపు, గౌరవం, సంక్షేమం, అభ్యున్నతి దక్కాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో రూపొందించిన పాలసీని కొనసాగించాలన్నారు. డిజిటల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్లు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో తలెత్తుతున్న సవాళ్లను పరిష్కరించే దిశగా గత పాలసీకి సరికొత్త మెరుగులు దిద్దాల్సిందిపోయి, ప్రభుత్వమే కొత్త సమస్యలు, వైరుధ్యాలను సృష్టించడం బాధ్యతారాహిత్యమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందరరేగా ప్రభుత్వం జారీచేసిన జీవో 252 సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# చిన్నారి కీర్తికి కనకం కుటుంబం రూ.20 వేల ఆర్థిక సాయం



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 26:**

కనకం కుటుంబం వెలేౕర్ సొసైటీ వ్యవస్థాపక సభ్యులు అంబేద్కరిస్టు సామాజిక కార్యకర్త కనకం విజయ్ పెద్దపెల్లి జిల్లా నర్సాపూర్ గ్రామా నికి చెందినవారు. గత రెండు నెలల క్రితం తీవ్ర అనారోగ్యంతో మరణించారు కనకం కుటుంబం వెలేౕర్ సొసైటీ సభ్యుల నుండి సేకరించిన రూ.20 వేలను కనకం విజయ్ కూతురు బేబీ కనకం కీర్తికి అందజేసినారు. కనకం కుటుంబం వెలేౕర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం కనకం కుటుంబం వెలేౕర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు కనకం రమణ ఉపాధ్యక్షులు కనకం సమ్మయ్య చేతుల మీదుగా సుల్తానాబాద్ కేడిసిసి బ్యాంకులో కీర్తి పేరు మీద రూ.20 వేల ఫిక్స్డ్ డిపాజిట్ చేసి డిపాజిట్ పత్రాన్ని కనకం శ్వేత కనకం కళ్యాణ్ కనకం కీర్తికి అందజేశారు.

# వ్యాపారస్తులు భక్తులకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదు

**– రోడ్డును ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేయరాదు**
**– వేములవాడ ఏఎస్పి రుత్విక్ సాయి కొట్టె**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు రోడ్డుకిరువైపులా ఉన్న దుకాణదారులు రోడ్డుపై దుకాణాలు ఏర్పాటుచేసి ఇబ్బందులు కలిగించవద్దని, అలా కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని వేములవాడ ఏఎస్పి రుత్విక్ సాయి కొట్టే అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మను దర్శించుకునే భక్తులు ముందుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శించుకోవడం ఆనవాయితీ.. అందులో భాగంగా శుక్రవారం వేములవాడ పట్టణానికి భక్తులు పోటెత్తడంతో భీమేశ్వరాలయ, బద్ది పోచమ్మ ఆలయ పరిసరాల్లో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుండడంతో పట్టణ సీఐతో కలిసి ఏఎస్పి పరిశీలించారు. దుకాణం దాటి రోడ్డు పైకి వచ్చిన దుకాణదారులపై మండిపడ్డారు. భక్తులకు ఇబ్బందులు కలిగించేలా రోడ్డుపై దుకాణాలు ఏర్పాటు చేయవద్దని, అలా చేస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు పోలీసు వారి సూచనలను పాటించాలని, భక్తుల రద్దీ అధికంగా ఉన్న నేపథ్యంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులతో పాటు పోలీస్ ఆలయ, సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పట్టణ సీఐ వీర ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోనిరాజకీయం రసవత్తంగా మారీనా వైనం...???

**– సర్పంచ్ ఫోరంల అధ్యక్షుల కోసం పోరాటం...!!!**
**– కుల మత విభేదాలతో మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుల కోసం పలు పార్టీల నాయకుల ఆరాటం**




**తెలుగు వెలుగు వెల్దుర్తి మసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 26**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రం లోని 23 గ్రామ పంచాయతీలు ఉండగా ఈ నెల డిసెంబర్ నెలలో జరిగినటువంటి సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన పాలు పార్టీల సర్పంచ్ అభ్యర్థులు కలుపుకొని వెల్దుర్తి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులను ఎన్నుకోవాలని తమ పార్టీలకు సంబంధించినటువంటి సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన అభ్యర్థులను మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా ఎన్నుకోవాలని నిర్దేశ్యంతో మండల సర్పంచ్ ఫోరం ఎన్నుకున్నటువంటి విషయంలో పాలు పార్టీల నాయకులు ఎంతో రాజకీయం చేస్తూ బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన వారిని ఎవరికి వారే తోచే విధంగా వారిని వారి అనుసంధానంలో ఉంచుకుంటూ వెల్దుర్తి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా మా పార్టీకి చెందిన అభ్యర్థి ఉండాలి అనే ఉద్దేశంతోనే గత రెండు రోజుల నుండి గెలుపొందిన అభ్యర్థులను తమ ఆధీనంలో ఉంచి మా పార్టీ అభ్యర్థి మా మండల సర్పంచ్ల అభ్యర్థి ఉండాలనే ఉద్దేశంతో చాకచకంగా గత సర్పంచ్ ఎన్నికలు గెలిచిన సర్పంచ్లను వారి వారి ఆధీనంలో తీసుకువెళ్లి శుక్రవారం రాత్రి వరకు కూడా ఎటువంటి సమాచారాలు తెలియజేయకుండా వారి ఇష్టానుసారంగా గెలిచిన సర్పంచ్ అభ్యర్థులను తమ ఆధీనంలో ఉంచుకొని తమ పార్టీ అభ్యర్థి మండల కేంద్రం అయినటువంటి వెల్దుర్తి మండలం సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా ఎన్నిక కావాలని ఉద్దేశంతో రహస్యంగా సర్పంచ్ల మద్దతు తెలిపే విధంగానే పరిపాలన సాగిస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్ష పార్టీల మందుతో వెల్దుర్తి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుని ఎన్నుకొని విధంగానే ప్రయత్నం చేస్తున్నారని ఊహాగానాలు ఎట్టకేలకు అగ్రవర? నాయకులకు వెల్దుర్తి సర్పంచ్ ఫోరంలా అధ్యక్ష పదవిని అప్ప చెప్పే విధంగానే రాజకీయం చేస్తున్నారని పలువురు తెలియజేస్తున్నారు ఇకనైనా రాజకీయ నాయకులు రహస్యంగా రాజకీయం చేయడం కాదు బహిరంగంగా చేసిన నాయకుడే అసలైన నిజమైన నాయకుడని పలువురు తెలియజేస్తున్నారు

# కాంగ్రెస్ పార్టీ తరపునుండి గెలిచిన నూతన సర్పంచ్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న

**– మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు**
**– మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 26**
మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో నూతన సర్పంచ్లనుఇటీవల కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఘన విజయం సాధించిన నూతన సర్పంచుల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి హాజరై నూతన సర్పంచులు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించిన మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ . ముందుగా చల్మెడ కమాన్ నుంచి నిజాంపేట వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందరరేగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి గ్రామస్థాయిలో లభించిన ఆదరణకు ఇది నిదర్శనమని వారు పేర్కొంటూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా సర్పంచులు పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలు బలపడితేనే రాష్ట్రం బలపడుతుందన్న ద ృఢమైన నమ్మకంతో ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. సర్పంచులు గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ



పారదర్శకంగా, వివక్ష లేకుండా అందేలా ముందుండి క ృషి చేయాలని సూచించారు. ప్రజలు బీఆర్ఎస్ను నమ్మే స్థితిలో లేరని, గులాబీ పార్టీకి కాలం చెల్లిందంటూ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన సజావుగా సాగుతుందని గత అసెంబ్లీ ఎన్నికల ముందు వచ్చినటువంటి వాగ్దానాలను తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చే ప్రయత్నంలోనే ఉన్నారని ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపానులు చేస్తే తెలంగాణ రాష్ట్ర ప్రజలు నమ్మే విధంగా లేరని తెలంగాణ రాష్ట్ర మహిళలు నేడు వారు ఆర్టీసీ బస్సులో వారి గమ్యేస్తారాలకు చేరుకోవాలంటే ఉచిత ప్రయాణం ఎంతో అన్యోన్యతమైనదని మహిళలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆరాధ దైవంగా భావించి స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వారి గ్రామాల అభివ ృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్లను గెలిపించుకున్నారని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంతకాలం గ్రామాల అభివ ృద్ధి కోసమే తెలంగాణ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని రానున్న రోజుల్లో జెడ్పిటిసి ఎంపిటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థులను గెలిపించుకొని తమ గ్రామాల అభివ ృద్ధి కోసం పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ అంటే అభివ ృద్ధి చేసే పార్టీకాంగ్రెస్ పార్టీ అంటే అభివ ృద్ధి చేసే పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను వినిపించుకునే ప్రయత్నంలోనే ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కోరుకుంటున్నారుఈకార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు సుప్రభాత రావు, మహిపాల్ రెడ్డి, బ్లాక్, మండల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో నూతన సర్పంచులు పాల్గొనారు.

# జీడిమెట్ల నివాసితుల నిరసన - ఫాక్స్ సాగర్ నాలా వంతెన రూపకల్పనపై ఎంపీ ఈటల రాజేందర్ జోక్యం

**తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్ :డిసెంబర్ 26**
జీడిమెట్ల ప్రాంత ప్రజలు ఫాక్స్ సాగర్ నాలా వంతెన నిర్మాణ రూపకల్పనలో మార్పులు చేయాలని కోరుతూ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ ను కలిసి తమ సమస్యలను వినిపించారు. వంతెన ప్రస్తుత రూపకల్పన వల్ల స్థానికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని నివాసితులు ఆందోళన వ్యక్తం చేశారు.
ప్రజల అభ్యర్థనపై స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని ఫాక్స్ సాగర్ నాలా వంతెన ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనులు, వంతెన డిజైన్, రోడ్డు వెడల్పు, సర్వీస్ రోడ్ల పరిస్థితి వంటి అంశాలను క్షుణ?ంగా పరిశీలించి, స్థానిక ప్రజల అభ్యంతరాలు, సూచనలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.
ఈ సందరరేగా బ్రిడ్జి నిర్మాణం వల్ల పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎదురయ్యే రాకపోకల సమస్యలు, వాణిజ్య కార్యకలాపాలపై ప్రభావం, అత్యవసర వాహనాల రాకపోకలకు ఏర్పడే ఆటంకాలపై ఎంపీకి వివరించారు. ముఖ్యంగా అపార్ట్మెంట్లకు సరైన సర్వీస్ రోడ్లు లేకుండా పోతే ప్రజలు తీవ్రంగా నష్టపోతారని నివాసితులు ఆవేదన వ్యక్తం చేశారు.
అధికారులను అక్కడికక్కడే పిలిపించిన ఎంపీ
సమస్య తీవ్రతను గుర్తించిన ఎంపీ ఈటల రాజేందర్, బ్రిడ్జి వద్దకే సంబంధిత అధికారులను పిలిపించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా జీహెచ్ఎంసీ కమిషనర్ భాస్కర్ రెడ్డితో ఫోన్ ద్వారా మాట్లాడి వంతెన రూపకల్పన, వ్యయభారం, ప్రజలకు కలిగే ఇబ్బందులపై చర్చించారు.
మీడియాతో ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యలు





అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.
జీడిమెట్ల నుంచి షాపూర్ వరకు ఉన్న రోడ్డును పైప్లైన్ రోడ్గా పేర్కొంటూ, అది ఇప్పటికే 80 అడుగుల వెడల్పు ఉన్న రోడ్డు అని తెలిపారు. ఫాక్స్ సాగర్ నుంచి వచ్చే నాలాపై నిర్మిస్తున్న బ్రిడ్జి వెడల్పు 50 అడుగులు మాత్రమే ఉండాల్సిన అవసరం ఉందన్నారు.
అయితే అవసరం లేకపోయినా దాన్ని 80 అడుగుల ఫ్లైఓవర్లా నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని, దాంతో అనవసరంగా కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు అవుతోందని స్థానికులు తనకు తెలిపినట్టు అన్నారు. ఇది ప్రజలపై అదనపు భారం మోపే విధంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.
సర్వీస్ రోడ్ల సమస్యపై ఆందోళన
ప్రస్తుత రూపకల్పన ప్రకారం బ్రిడ్జి రెండు వైపులా ఉన్న అపార్ట్మెంట్లకు కేవలం 13 అడుగుల సర్వీస్ రోడ్డు కూడా మిగలకపోయే పరిస్థితి ఉందన్నారు. దీనివల్ల రెండో వాహనం వెళ్లే అవకాశం లేకుండా పోయి, రోజువారీ జీవితం తీవ్రంగా ప్రభావితమవుతుందని హెచ్చరించారు.
మాస్టర్ ప్లాన్లో 80 అడుగుల రోడ్డు ఉన్నప్పటికీ, బ్రిడ్జి మాత్రం 50 అడుగులుగా నిర్మించినా ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. పైగా కొత్తగా నిర్మించే బ్రిడ్జిని ఎలివేటెడ్ కాకుండా సాదా విధానంలో 50 అడుగుల వెడల్పుతో నిర్మించే అవకాశం ఉన్నా, ఎందుకు ఇంత భారీ ఖర్చుతో క్లిష్టమైన నిర్మాణం చేపడుతున్నారో అర్థం కావడం లేదన్నారు.
అభివ ృద్ధిలో ఆధునిక సాంకేతికత అవసరం
హైదరాబాద్ లాంటి మహానగరంలో డ్రైనేజీ, రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణాల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్లు పూర్తిగా మూసివేసి 2%--%3 సంవత్సరాలు పనులు చేయడం వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇది సరైన విధానం కాదని, తక్కువ సమయంలో పనులు పూర్తి చేసే టెక్నాలజీని వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు.
త్వరిత పరిష్కారానికి సూచనలు
అనుభవం ఉన్న కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి 3%--%4 నెలల్లో పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ భాస్కర్ రెడ్డితో మాట్లాడినట్టు తెలిపారు. ఈ అంశంపై మరోసారి సంబంధిత అధికారులతో, ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిష్కారం చూపుతామని ఎంపీ ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.
స్థానిక ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి, సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించిన ఎంపీ చర్యలను జీడిమెట్ల నివాసితులు స్వాగతిస్తూ, సమస్యకు త్వరిత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం

# కామేపల్లి మండల కేంద్రంలో క్రీడా జాతరలా కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీలు

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 26**
కరీంనగర్ జిల్లా కబడ్డీ జట్టుకు నాయకులు, కోచ్ల సంపూర? మద్దతు ఖమ్మం జిల్లా కామేపల్లి మండల కేంద్రం ఈ రోజుల్లో క్రీడాభిమానులతో కిటకిటలాడుతోంది. మూడు రోజులపాటు అట్టహాసంగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీలు కబడ్డీ ప్రేమికులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకుంటున్నారు. సంప్రదాయ కబడ్డీకి ఆధునిక హంగులు అద్దిన మోడ్రన్ కబడ్డీ రూపం యువతను మరింతగా క్రీడల వైపు ఆకర్షిస్తోందని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.
రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా పాల్గొంటున్న జట్లు
ఈ పోటీల్లో హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్, నల్గొండ, కరీంనగర్ తదితర జిల్లాల నుంచి వచ్చిన జట్లు పాల్గొంటూ గట్టి పోటీ ఇస్తున్నాయి. ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతూ ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన యువ క్రీడాకారులు అదుతేమైన ప్రదర్శనతో అందరి ద ృష్టిని ఆకర్షిస్తున్నారు.



కరీంనగర్ జిల్లా కబడ్డీ జట్టు ప్రత్యేక ఆకర్షణ
ఈ రాష్ట్ర స్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీల్లో కరీంనగర్ జిల్లా కబడ్డీ జట్టు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. జిల్లా తరఫున ఎంపికైన క్రీడాకారులు శారీరక ద ృఢత్వం, వేగం, వ్యూహాత్మక ఆటతీరుతో ప్రత్యర్థి జట్లకు గట్టి సవాల్ విసురుతున్నారు. ప్రతి మ్యాచ్లో సమన్వయంతో ఆడుతూ కరీంనగర్ జిల్లా కబడ్డీ శక్తిని రాష్ట్రానికి చాటుతున్నారు.
జట్టుకు నాయకుల సంపూర? మద్దతు
కరీంనగర్ జిల్లా కబడ్డీ జట్టుకు ఉత్సాహం నింపేందుకు మోడ్రన్ కబడ్డీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,
జిల్లా కార్యదర్శి మావునూరి అంజయ్య,
ఉపాధ్యక్షుడు తిరుపతి రెడ్డి,
గౌతమ్ రెడ్డి,
మరియు జట్టు కోచ్లు స్వయంగా కామేపల్లికి చేరుకుని క్రీడాకారులతో కలిసి ఉండటం విశేషం.
నాయకులు ఆటగాళ్లతో మమేకమై మాట్లాడుతూ, ప్రతి మ్యాచ్కు ముందు ధైర్యం చెబుతూ, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు తల్లిదండ్రుల మాదిరిగా భుజం తట్టి ప్రోత్సహించారు.
కబడ్డీ క్రీడ ప్రాముఖ్యతపై నాయకుల సందేశం
ఈ సందరరేగా జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ,
"కబడ్డీ అనేది భారతదేశానికి గర్వకారణమైన సంప్రదాయ క్రీడ. మోడ్రన్ కబడ్డీ రూపంలో ఇది అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటోంది. గ్రామీణ యువతకు ఇది జీవనోపాధి మార్గంగా కూడా మారుతోంది" అని అన్నారు.
జిల్లా కార్యదర్శి మావునూరి అంజయ్య మాట్లాడుతూ,
"కరీంనగర్ జిల్లాలో కబడ్డీకి గొప్ప చరిత్ర ఉంది. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడమే మా లక్ష్యం" అని తెలిపారు.
యువతకు క్రీడల ద్వారానే భవిష్యత్తు
నాయకులు మాట్లాడుతూ, నేటి యువత మొబైల్, సోషల్ మీడియా వ్యసనాలకు దూరంగా ఉండాలంటే క్రీడలే సరైన మార్గమని సూచించారు. కబడ్డీ వంటి క్రీడలు శారీరక ద ృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, జట్టు ఐక్యతను పెంపొందిస్తాయని వివరించారు.
కోచ్ల విశ్లేషణ
జట్టు కోచ్లు మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లా క్రీడాకారులు నెలల తరబడి కఠిన శిక్షణ పొందారని తెలిపారు. ఫిట్నెస్, స్టామినా, వ్యూహాత్మక ఆటతీరుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, ఈ పోటీల్లో మంచి ఫలితాలు సాధిస్తామన్న నమ్మకం వ్యక్తం చేశారు. ప్రతి మ్యాచ్లో ఆటగాళ్లు తమ శక్తిమేరకు ఆడుతూ జిల్లా ప్రతిష్టను నిలబెడుతున్నారని చెప్పారు.
ప్రేక్షకుల ఉత్సాహం %--% క్రీడా వాతావరణం
మూడు రోజులపాటు జరుగుతున్న ఈ పోటీలకు పరిసర గ్రామాల నుంచి భారీగా ప్రేక్షకులు తరలివస్తున్నారు. ప్రతి మ్యాచ్ సమయంలో చప్పట్లు, నినాదాలతో క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు. కామేపల్లి మండల కేంద్రం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.
రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందుతున్న మోడ్రన్ కబడ్డీ
ఈ పోటీల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో మోడ్రన్ కబడ్డీకి మరింత గుర్తింపు లభిస్తోందని క్రీడాభిమానులు అభిప్రాయపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల యువతకు తమ ప్రతిభను రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించేందుకు ఈ పోటీలు మంచి వేదికగా మారాయి.
భవిష్యత్ లక్ష్యాలు
కరీంనగర్ జిల్లా కబడ్డీ సంఘ నాయకులు మాట్లాడుతూ, భవిష్యత్తులో మరిన్ని జిల్లా, రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లు నిర్వహించి యువ క్రీడాకారులకు అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వం కూడా క్రీడలకు మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు.
జట్టు విజయం కోసం శుభాకాంక్షలు
మూడు రోజుల పాటు సాగనున్న ఈ రాష్ట్ర స్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీల్లో కరీంనగర్ జిల్లా కబడ్డీ జట్టు విజయం సాధించి ట్రోఫీని సొంతం చేసుకోవాలని జిల్లా కబడ్డీ సంఘ నాయకులు, క్రీడాభిమానులు, క్రీడా ప్రేమికులు ఆకాంక్షిస్తూ తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అక్రమ కేసు ఎత్తివేయాలని డిపో గేటు వద్ద ధర్నా!



**తెలుగు వెలుగు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (డిసెంబర్26,2025)** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా,రెబ్బెన మండలం దేవులగూడ వద్ద , ఆర్టీసి బస్సును వెనుక నుండి ఢీకొట్టిన సంఘటన లో ఆర్టీసి డ్రైవర్ పై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయడం దురదృష్టకరమని,ఈ విషయంలో డిపో మేనేజర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం సబబు కాదంటూ నిరసిస్తూ శుక్రవారం రోజున ఏ .ఐ .టీ యూ. సి, అద్వర్యం లో ఆర్టీసి డిపో గేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ ఐ టీ యు సి జిల్లా అద్యక్షుడు, దివాకర్ మాట్లాడుతూ ఆర్టీసి డ్రైవర్ పై అక్రమంగా కేసు పెట్టారని,కేసు విషయంలో పునః సమీక్షించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ డ్రైవర్ కు బెయిల్ ఇవ్వాలని కోరారు.ప్రమాదం లో బొలెరో వాహనం వెనుక నుండి డి కొట్టడం వలన , ఆర్టీసి డ్రైవర్ తప్పు ఏమీలేదని,అతడికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేని ఎడల ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# గోదావరి రోడ్ల నిర్మాణానికి రు. 5 కోట్లు మంజూరు చేసిన మంత్రి గారికి కృతజ్ఞతలు

## – మాజీ ఎంపీపీ బి.రాణిబాయి రామారావు.

**మంథని, తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 25:**



మంథని నియోజకవర్గం పరిధిలోని మహాదేవపూర్ మండలంలోని గోదావరి ఘాట్ రోడ్ల నిర్మాణానికి రు. 5కోట్లు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఐ టీ, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దిద్దిల్ల శ్రీధర్ బాబుకు మాజీ ఎంపీపీ బి.రాణిబాయి రామారావు కృతజ్ఞతలు తెలిపారు... మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఫకీర్ వాడ నుంచి గోదావరి ఘాట్ వరకు డాంబర్ (బీ టీ )రోడ్డు నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేశారు... ఈ రోడ్డు వల్ల మహాదేవపూర్, బ్రాహ్మణపల్లి రైతులకు, రైతుకులీలకు ముఖ్యంగా మరణించిన వారి అంతిమ యాత్రకు ఉపయోగ పడుతోంది. మండలంలోని బెగుళూరు గ్రామం నుంచి గోదావరి ఘాట్ వరకు బీ. టీ రోడ్డు నిర్మానానికి రెండు కోట్లు మంజూరు చేశారు. దీనివల్ల రైతులకు, కూలీలకు ప్రధానంగా గోదావరి తీరంలోని ఆంజనేయ స్వామి ఆలయ దర్శనం కోసం భక్తులకు సౌకర్యం కలుగుతుందని మాజీ ఎంపీపీ రాణి బాయి రామారావు పేర్కొన్నారు.. గోదావరి పుష్కరాలు సమిపిస్తున్న సమయం లో ఈ రోడ్ల నిర్మాణం వల్ల పుష్కర భక్తులకు సౌకర్యం కలుగుతుందని రోడ్లు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు...

# హెచ్-1 వీసాల్లో జాప్యంతో తీవ్ర ఆందోళన

## సమస్యను అమెరికా దృష్టికి తీసుకుని వెళ్లాం

**న్యూఢిల్లీ,డిసెంబర్26 తెలుగు వెలుగు**
అమెరికా హెచ్-1బీ వీసా అపాయింట్‌మెంట్ల షెడ్యూలింగ్‌లో జరుగుతున్న విపరీతమైన జాప్యం, ఆకస్మిక రద్దులపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. వేలాది మంది భారతీయ నిపుణులు, విద్యార్థులు ఈ సమస్య వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అమెరికా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లింది. శుక్రవారం జరిగిన విలేకరుల ఖసమావేశంలో విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. ఢిల్లీ, వాషింగ్టన్‌లోని అమెరికా అధికారులతో ఈ విషయంపై చర్చించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా వీసా పక్రియలో నెలకొన్న అనిశ్చితి వల్ల భారతీయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా డిసెంబర్ 15 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనల ప్రకారం.. వీసా దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్ చేయాల్సి రావడం, క్షుణ్ణమైన తనిఖీల వల్ల పక్రియ నెమ్మదించింది. దీనివల్ల గతంలో కొన్ని వారాల్లో పూర్తయ్యే స్టాంపింగ్ పక్రియ ఇప్పుడు ఏకంగా 2026 వరకు రీషెడ్యూల్ అవుతున్నాయి. ఈ జాప్యం వల్ల వందలాది మంది టెక్కీలు సెలవులపై భారత్‌కు వచ్చి, తిరిగి వెళ్లలేక ఇక్కడే చిక్కుకుపోయారు. కేవలం సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే కాకుండా వారి కుటుంబ సభ్యులు ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థులు కూడా ఈ జాప్యం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. అనేక మందికి ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉండగా, విద్యార్థుల విద్యా సంవత్సరం వృథా అయ్యే పరిస్థితి నెలకొంది. గూగుల్, ఆపిల్ వంటి దిగ్గజ సంస్థలు కూడా తమ భారతీయ ఉద్యోగులకు వీసా స్టాంపింగ్ లేనిదే ప్రయాణాలు చేయవద్దని ఇప్పటికే అంతర్గత హెచ్చరికలు జారీ చేశాయి. అమెరికా వీసా అపాయింట్‌మెంట్‌ల షెడ్యూలింగ్ లేదా రీషెడ్యూలింగ్‌లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తమకు అనేక ఫిర్యాదులు వచ్చినట్లు భారత విదేశాంగశాఖ పేర్కొంది. ఈ అంశం అమెరికా సార్వభౌమాధికార పరిధిలోనిదే అయినప్పటికీ.. తమ ఆందోళనలను అమెరికా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. కెనడాలో గుండెపోటు కారణంగా భారత సంతతి వ్యక్తి ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఘటనపైనా భారత్ స్పందించింది. ఆయన భారత సంతతి వ్యక్తే అయినప్పటికీ.. అతడికి కెనడా పౌరసత్వం ఉందని స్పష్టం చేసింది. ఆ విషయంలో కెనడా ప్రభుత్వానిదే బాధ్యత అని పేర్కొంది. తీవ్ర ఛాతీనొప్పితో తన భర్తను ఆసుపత్రిలో చేర్పించినప్పటికీ చికిత్స కోసం దాదాపు ఎనిమిది గంటలు వేచిచూడాల్సి వచ్చిందని, చివరకు ప్రాణాలు కోల్పోయారని బాధితుడి భార్య నిహారికా శ్రీకుమార్ ఆరోపించిన విషయం తెలిసిందే.

# అజేయమైనది కమ్యూనిజం..

**– అజరమరమైంది సోషలిజం...!**
**– డిసెంబరు 26 సి.పి. ఐ.ఆవిర్భావ దినోత్సవం.**

**తెలుగు వెలుగు కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిది (డిసెంబరు 26,2025)**
కొమరం భీమా శివా జిల్లా కేంద్రంలో బుధవారం రోజున, భారతీయ కమ్యూనిస్టు పార్టీ ఆ బీరువా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజి జిల్లా కార్యదర్శి బద్రి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరైనారు. పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ,
భారతదేశంలో మొట్టమొదటి రాజకీయ పార్టీ గా ,భారత కమ్యూనిస్టు పార్టీ1925 డిసెంబర్ 26న పుట్టి ప్రజల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూదని, ఎన్నెన్నో సమరాలు చేసిందనీ.మరెన్నో త్యాగాలు చేసిందనీ.నాటి నుండి నేటి వరకు అమరవీరుల ,అరుణ రక్తపు ధార సాక్షిగా ఎరుపెక్కిన ఎర్ర జెండా 100 ఏళ్లుగా రెపరేపలాడుతూనే ఉంది. దేశ స్వాతంత్ర ఉద్యమ ,



సంగ్రామంలో పలువురు విప్లవకారులు, దేశ భక్తులు కలిసి దేశ స్వాతంత్ర్యం మరియు కమ్యూనిజం స్థాపన లక్ష్యంగా కాన్పూర్ లో సమావేశమై భారత కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పాటు సభను నిర్వహించారు.అదే సి.పి. ఐ ఆవిర్భావ దినం. ప్రజా సమస్యలపై పాలకులపై పోరాటాలను నిర్వహించి అగ్రభాగాన నిలిచిన పార్టీ సీపీఐ అని ఆయన తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగించి,దొరల బురుజుల చుట్టూ బరిసెలతో బరిగిసింది. రజాకార్లతో నాడు రణం జేసి గెలిచింది.వెట్టి బతుకులను తట్టి లేపినది,శిస్తు కట్టబోమని కుస్తీ బట్టినది,నైజామోన్ని తరిమికొట్టినది.దున్నేవాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు భూమిలేని పేదలకు భూ పంపిణి చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ కి ఉన్నదని అన్నారు. అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం అశేష త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టులది. పీడిత ప్రజల కోసం వెలలేని త్యాగాలు చేసింది.దున్నేవాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచింది.బ్యాంకులను జాతీయం చేయడంలో ప్రధాన పాత్ర పోషించింది,ప్రభుత్వ సంస్థల ఏర్పాటులో అగ్రగామిగా నిలిచి నేడు సి.పి. ఐ .100వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి దివాకర్ గౌడ్, సిపిఐ జిల్లా నాయకులు పిడుగు శంకర్, సిపిఐ మండల కార్యదర్శి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిజం ద్వారానే పీడిత ప్రజలకు విముక్తి.

**– వీరోచిత త్యాగాలతో నిండిన ఎర్రజెండానే పేద ప్రజలకు అండ.**
**– పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహరావు.**

**హనుమకొండ డిసెంబర్ 26 తెలుగు వెలుగు .**
శుక్రవారం సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ చమాన్ సెంటర్, హన్మకొండ బస్టాండ్ సెంటర్ లో మాస్ లైన్ పార్టీజెండాలను ఆవిష్కరించడం జరిగింది.
ఈ సందర్భంగా మాస్ లైన్ వరంగల్ డివిజన్ సహాయ కార్యదర్శి అర్షం అశోక్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు లు మాట్లాడుతూ
భారతదేశంలో శ్రామిక, పీడిత వర్గాల విముక్తి కోసం, సోషలిజం స్థాపన లక్ష్యంతో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ 2025 డిసెంబర్ 26 నాటికి వంద సంవత్సరాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటోంది. నూరేళ్ల కమ్యూనిస్టు చరిత్ర ఎన్నో వీరోచిత పోరాటాలతో, అలుపెరగని సైద్ధాంతిక పోరాటాలతో నిండి ఉంది.1925 డిసెంబర్ 26,27,28 తేదీలలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ లో 500 మంది ప్రతినిధులతో మహాసభ జరిపి భారత కమ్యూనిస్టు పార్టీని లాంఛనంగా స్థాపించారు. ఈ సభలో పార్టీ కేంద్ర కార్యాలయం బొంబాయిలో ఉండాలని నిర్ణయించి, సింగార వేలును అధ్యక్షునిగా, ఆజాద్ సాహిని



ఉపాధ్య క్షునిగా, ఎస్.వి. ఘాటే, జానకీ ప్రసాద్ బాగెర్ హాట్లను ప్రధాన కార్యదర్శులుగా ఎన్నుకొన్నారు.చారిత్రక పోరాటాల నుండి బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుండి దేశాన్ని విముక్తి చేయడం, ఉత్పత్తి సాధనాలు సమాజానికి చెందేలా కార్మిక, కర్షక రాజ్యాన్ని స్థాపించడం పార్టీ ప్రధాన ఆశయంగా ప్రకటించింది. స్వాతంత్ర్యోద్యమంలో కమ్యూనిస్టులు అత్యంత క్రియాశీలక సాహసోపేత పాత్ర పోషించారు. కాన్పూర్, పెషావర్, మీరట్ కుట్ర కేసుల వంటి కఠిన నిర్బంధాలనూ, బ్రిటిష్ వలసవాదుల నిషేధాన్ని ఎదుర్కొంటూనే ఉద్యమాన్ని నడిపారు. ముఖ్యంగా నిజాం నిరంకు శత్వం, భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన 'తెలంగాణ సాయుధ పోరాటం', 'తెభాగా (బెంగాల్), 'వర్లీ' (మహారాష్ట్ర), 'పున్నప్ర-వాయలార్' (కేరళ) పోరాటాలు భారత చరిత్రలో చెరగని ముద్ర వేశాయి.
1942 'క్విట్ ఇండియా' ఉద్యమం వంటి కొన్ని కీలక సందర్భాలలో తీసుకున్న నిర్ణయాలు ప్రజల వాంఛలకు భిన్నంగా ఉండటంతో పార్టీ కొంత నష్టాన్ని చవిచూసింది. 1950ల తర్వాత ప్రవేశించిన మితవాద, అతివాద ధోరణుల ఫలితంగా 1964లో పార్టీ చీలిపోయింది. ఆ తర్వాత 1967 నక్సల్బరీ పోరాటం దరిమిలా 1969లో చారు మజుందార్ నాయకత్వంలో సీపీఐ (ఎం.ఎల్) ఏర్ప డింది. అయితే, వర్గశత్రు నిర్మూలన వంటి అతివాద దుస్సాహసిక పద్ధతుల వల్ల విప్లవ శిబిరం అనేక గ్రూపులుగా విడిపోయి, సైద్ధాంతిక పిడివాదంలో చిక్కుకుపోయింది.
నేటి భారతంలో పెట్టుబడిదారీ విధానం, గ్లోబల్ కార్పొరేట్ సామ్రాజ్యం కొత్త రూపాల్లో ప్రజలను దోపిడీ చేస్తున్నాయి. మతో న్మాద ఫాసిజం, కుల వివక్ష, ఆర్థిక అణచివేతల నుంచి ప్రజలను విముక్తి చేయడమే నేటి కమ్యూనిస్టుల ప్రథమ కర్తవ్యం.
ఈ వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమ అనుభవం-నక్సల్బరీ, శ్రీకాకుళ, గోదావరి లోయ, దండకారణ్య తదితర ఉద్యమాల అను భవం మనకు త్యాగాల దారినే కాదు. ఎన్నెన్నో గుణపాఠాలను, వైఫల్యాల పార్శ్వాలను అందించింది. ఆ అనుభవంతో భారత దేశంలో బలమైన ఐక్య విప్లవ కమ్యూనిస్టు పార్టీని సరైన సైద్ధాంతిక, రాజకీయ పునాదుల మీద నిర్మించడమే అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు మైదం పాణి,సంగినేని సతీష్, సాబిరీకాని మోహన్, సాగర్, రాష్ట్ర నాయకులు బి.అజయ్, మంద రమేష్, పి రాజు, గడ్డం మురళి ,ఇనుముల కృష్ణ
తదితరులు పాల్గొన్నారు.

# నిజ జీవిత కథలు పుస్తక ఆవిష్కరణ

**కరీంనగర్ , తెలుగు వెలుగు ప్రతినిధి, డిసెంబర్ 25**
38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ ,ఎన్టీఆర్ స్టేడియం హైదరాబాదులోని, కొంపల్లి వెంకట్ గౌడ్ వేదికలో, నిజ జీవిత కథలలో శంకర్ రాసిన "రాజు సామాజిక సేవా తత్పరుడు " అనే కథను" నిజ జీవిత కథలు" పుస్తకంలో ప్రచురించడం జరిగింది . కవి పబ్లికేషన్స్ హైదరాబాద్ వారు ఈ పుస్తకమును ప్రచురించడం జరిగింది . ఈ పుస్తకమును హైదరాబాద్ బుక్ ఫెయిర్ లో ఆవిష్కరించడం జరిగింది. ఇందుకుగాను వీరికి కుసుమ ధర్మన్న కళాపీఠం హైదరాబాదు వారు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బుక్ ఫేర్ కార్యదర్శి వాసు కుసుమ ధర్మన్న కళా పీఠం హైదరాబాద్ అధ్యక్షురాలు కుసుమ రాధా మాట్లాడుతూ ఈ పుస్తకములో రచనలు కథలు




నిజజీవితంలో అనుభవించిన కథలు చాలా చక్కగా రచయితలు రాశారని ఇవి ఎందరికో ఆదర్శంగా ఉన్నాయని మాట్లాడారూ, పుస్తక సంపాదకులు కవితా భేటీ ,ప్రసన్న కిరణ్, పురుషోత్తం సతీష్, కవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ ను లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు గిరిధర్ రావు, శాతవాహన కాలనీ అధ్యక్షులు రాములు,




మేల్కొనవతారం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు అడ్వకేట్ బిరుదుల ప్రవీణ్ కుమార్,అనుపురం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి విట్టల్, ఉపాధ్యాయులు రమేషు, దేవేందర్, రవీందర్, రమేష్, లయన్స్ క్లబ్ సభ్యులు, శాతవాహనం కాలనీ సభ్యులు కవులు, రచయితలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేయడం జరిగింది.

# అర్హులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాల్సిందే..

**– అందుకోసమే ఐక్య పోరాటాలు**
**– డబ్ల్యూజే రాష్ట్ర నేతలు కరుణాకర్, ప్రమోద్ కుమార్**
**– డబ్ల్యూజేఐ లో చేరిన కొడిమ్యాల పాత్రికేయులు**

**జగిత్యాల జిల్లా, తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్, 26**
అక్రిడిటేషన్ల విషయంలో రాష్ట్రంలోని జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని
ప్రతిఘటిస్తామని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివవనాద్రి ప్రమోద్ కుమార్ తెలిపారు.
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన పలువురు జర్నలిస్టులు
శుక్రవారం వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియాలో చేరిన సందర్భంగా
వారిని స్వాగతించారు.
జస్టిస్ కుమారయ్య వేడుకల మందిరంలో జరిగిన కార్యక్రమంలో డబ్ల్యూజెఐ నేతలు మాట్లాడుతూ...
నూతన అక్రిడిటేషన్లకు సంబంధించి
ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు



అసమంజసంగా, అసంబద్ధంగా
ఉన్నాయని ఆరోపించారు. ఈ విషయంలో రాష్ట్రంలోని జర్నలిస్టులకు న్యాయం జరిగేంతవరకు తమ పోరు ఆగబోదని స్పష్టం చేశారు.
కలసి వచ్చే అన్ని జర్నలిస్టు సంఘాలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తామని స్పష్టం చేశారు.
గ్రామీణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో తమ సంఘం నిబద్ధతగా పనిచేస్తుందని
చెప్పారు. జర్నలిస్టులను తమ స్వప్రయోజనాల కోసం వాడుకొని వదిలేసే సంఘాల నాయకత్వ తీరు చూసి అనేకమంది తమతో కలిసి రావడానికి ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. వారి ఆశలు ఆకాంక్షలు నెరవేర్చే దిశగా తమ సంఘం పనిచేస్తుందని చెప్పారు.
పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టులు తమ సమస్యల పరిష్కారం కోసం దశాబ్ద కాలానికి పైగా ఎదురుచూపులు చూడడం దురదృష్టకరం అన్నారు.కేవలం ఒక సంఘ నాయకుని సలహాలు, సూచనలు ప్రభుత్వం పాటించడం ప్రస్తుతం రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న దుస్థితికి కారణం అన్నారు.
అలాంటి వ్యక్తులను, సంఘాలను దూరం పెట్టని పరిస్థితుల్లో యావత్ జర్నలిస్టు సమాజం ప్రభుత్వానికి దూరమయ్యే ప్రమాదం ఉంటుదని గుర్తు పెట్టుకోవాలన్నారు. దీనిని ప్రభుత్వంలోని పెద్దలు పరిశీలించి
ఇప్పటికైనా దిద్దుబాటు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.
అనంతరం కొడిమ్యాల మండల
వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా
ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని
ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నూతన కార్యవర్గానికి యూనియన్ నేతలు కరుణాకర్, ప్రమోద్ కుమార్, కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు దారం జగన్నాథరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చిదురాల నగేష్ అడుగులు

## – నమ్మకమే నాగన్న

**తెలుగు వెలుగు ఇల్లంతకుంట ప్రతినిధి డిసెంబర్ 26, 2025**

కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం రాచపల్లి గ్రామపంచాయతీ రాజకీయాల్లో మాటలు ఎక్కువ.. పనులు తక్కువ అన్న విమర్శలు వినిపించే ఈ రోజుల్లో ఆ మాటలను తప్పుగా నిరూపిస్తూ ముందుకు సాగుతున్న నాయకుడు రాచపల్లి గ్రామపంచాయతీ 7వ వార్డు మెంబర్ నగేష్ . ప్రజల సమస్యలను భుజాన వేసుకుని, పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్న ప్రజాప్రతినిధిగా ఆయన పేరు గ్రామంలో మార్మోగుతోంది.

ఎంతోమంది నాయకులు పార్టీలు మారినా మా నాయకుడు కేసీఆర్ అని అదే పార్టీలో కొనసాగుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్న నగేష్

గతంలో కూడా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన నమ్మకమైన విశ్వాసమైన నాయకుడు నాగన్న, వృద్ధాప్య పెన్షన్లు, వితంతు పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు, గ్యాస్ కలెక్షన్లు,సీఎం రిలీఫ్ ఫండ్స్, ఎల్ఓసిలు, అనేక సంక్షేమ పథకాలను అందించిన నగేష్




**– పదవికి కాదు ప్రజలకు విలువ**

వార్డు మెంబర్ పదవిని అధికారానికి ఉపయోగించుకునే నాయకులు చాలామంది.కానీ నగేష్ ఆ పదవిని ప్రజల సేవకు ఒక సాధనంగా మలచుకున్నారు.ప్రజల మధ్యే ఉండటం, వార్డు సమస్యలపై నిరంతరం దృష్టి పెట్టడం ఆయన పని విధానానికి నిదర్శనం.

**– వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమ**

రాచపల్లి ఏడవ వార్డులో మౌలిక సదుపాయాల కొరతపై ఆయన దృష్టి సారించారు పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించాలనే పట్టుదలతో ముందుకు వెళ్తున్నారు.త్రాగునీటి సరఫరాలో లోపాలపై చర్యలు డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చలు,వీధిదీపాల ఏర్పాటు,మరమ్మతులు,పారిశుద్ధ్య పనుల్లో వేగం



పెంచేలా ఒత్తిడి ఈ అన్ని అంశాలపై ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

**– ప్రజల మధ్యే ఉండే నాయకత్వం**

నగేష్ నాయకత్వం ప్రత్యేకంగా కనిపించేది ఇక్కడే. ఆఫీసుల చుట్టూ మాత్రమే తిరిగే నాయకుడు కాదు ప్రజల వీధుల్లో తిరిగే ప్రజాప్రతినిధి.వృద్ధుల ఇళ్లకు వెళ్లి సమస్యలు తెలుసుకోవడం, మహిళల ఇబ్బందులను వినడం, యువత అభిప్రాయాలకు విలువ ఇవ్వడం ఆయనకు సహజంగా మారింది.

**– అధికారులను కదిలించే ధైర్యం**

సమస్య తెలిసినా మౌనంగా ఉండే నాయకత్వం కాదు ఆయనది. వార్డు సమస్యల విషయంలో సంబంధిత శాఖల అధికారులను నేరుగా సంప్రదిస్తూ, అవసరమైతే పదేపదే గుర్తు చేస్తూ, పనులు జరిగే వరకు వదలని పట్టుదల ఆయన బలం.పంచాయతీ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు సమస్యలను తీసుకెళ్లడంలో వెనుకాడటం లేదు.

**– పేదల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ**

పేదలు, నిరుపేదల సమస్యలు వచ్చేసరికి నగేష్ స్పందన మరింత వేగంగా ఉంటుంది.ప్రభుత్వ పథకాల విషయంలో అర్హులైన వారికి న్యాయం జరిగేలా సహకరిస్తారు ప్రభుత్వ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా, నిజంగా ప్రజలకు చేరాలనే ఆలోచన ఆయనలో స్పష్టంగా కనిపిస్తుంది.

**– యువతకు దిశ చూపుతున్న నాయకుడు**

నేటి యువత రాజకీయాలపై ఆసక్తి కోల్పోతున్న తరుణంలో నగేష్ లాంటి నాయకులు ఒక నూతన దారి చూపిస్తున్నారు. రాజకీయాలు అంటే సేవ,నాయకత్వం అంటే బాధ్యత ప్రజలతో ఉండటమే అసలైన బలం ఈ భావనను తన ప్రవర్తనతోనే యువతకు నేర్పుతున్నారు.

**– రాచపల్లి అభివృద్ధిలో కీలక పాత్ర**

గ్రామ అభివృద్ధి అనేది దీర్ఘ ప్రయాణం.ఆ ప్రయాణంలో నిజాయితీగా నడిచే నాయకుడు ఉంటే ఫలితం తప్పకుండా కనిపిస్తుంది. రాచపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రయాణంలో 7వ వార్డు మెంబర్ నగేష్ ఒక కీలక పాత్రధారిగా నిలుస్తున్నారు.

**– ప్రజల విశ్వాసమే అసలైన గుర్తింపు**

పదవులు వస్తాయి పోతాయి కానీ ప్రజల విశ్వాసమే నాయకుడి అసలైన సంపద.ఆ విశ్వాసాన్ని ప్రతి రోజు తన పనితో పెంచుకుంటూ రాచపల్లి గ్రామం,7వ వార్డులో నగేష్ ప్రజల నమ్మకానికి ప్రతీకగా మారుతున్నారు.

రాచపల్లి గ్రామంలో ఉన్న ఏడో వార్డునే కాకుండా రాచపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని తన మిత్రులు శ్రేయోభిలాషులు కూడా కోరుకుంటున్నారు.

# రైతు పంటలకు లాభసాటి ధర చెల్లించాలి

**– కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి. సుగుణాకర్ రావు**

**కరీంనగర్ ,తెలుగు వెలుగు ప్రతినిధి , డిసెంబర్ 25:**

రైతు పంటలకు లాభసాటి ధర రాని కారణంగా చాలామంది రైతులు వ్యవసాయాన్ని వదిలి ఇతర వృత్తుల లోకి జీవనో పాది కొరకు తరలివెళ్ళు తున్నారు. మన దేశంలో ఇప్పటికీ వ్యవసాయం ఆధారంగా దాదాపు 70 శాతం మంది ప్రజలు తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని 50% పైగా జనాభా కి ప్రత్యేక ఉపాధి కల్పిస్తున్నారని ఇలాంటి ప్రాముఖ్యత గల రంగాన్ని విస్మరించడం దురదృష్టకరమని వివరించారు దేశంలోనే 70 శాతం మంది ప్రజల ఆర్థిక పరిస్థితి జీవన ప్రమాణాలు పెరిగిందే వికసిత్ భారత్ సాధ్యం కాదని తెలిపారు దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ రైతు ఆత్మహత్య చేసుకోవడం చాలా విచారకరమని తెలిపారు ఇలాంటి అనేక సమస్యలకు పరిష్కారం రైతు పంటకు లాభదాటి ధర ఆ పంట రైతుకు దక్కేందుకు దానికి చట్టబద్ధత ఏర్పరచవలసిన అవసరం ఉందని తెలిపారు. కేవలం నినాదాలకు పరిమితం కాకుండా రైతాంగ సమస్యల పరిష్కారం ఆచరణాత్మక ప్రణాళికలు రచించాలని దానికి ప్రధానం రైతు పంటకు లాభ సాటిదారు పొందటమే మార్గమని తెలిపారు

ప్రముఖ రైతు నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అధిక క్రిమిసంహారక ఎరువుల వాడకం



వల్ల భూసారం తగ్గిపోతుందని మన పంటల్లో వాటి అవశేషాలు మిగిలి అనేక అనారోగ్యాలకు దారితీస్తుందని క్యాన్సరు కిడ్నీ ఫెయిల్యూర్ హార్ట్ ఎటాక్ హైపర్ టెన్షన్ లాంటి అనేక జబ్బులకు కారణం అవుతుందని అందుకనే మనం సేంద్రియ ఎరువును వాడవలసిన అవసరం ఉందని తెలిపారు .మరొక ప్రముఖ రైతు నాయకులు నరసింహనాయుడు మాట్లాడుతూ రైతులు సంఘటితమై ఉద్యమించింది ప్రభుత్వాలు దిగిరావని మేము నిజామాబాద్ జిల్లాలో సంఘటితంగా పసుపు బోర్డు సాధించుకున్నామని అలాగే రైతుకున్న అనేక సమస్యలకు సంఘటితమై ఉద్యమించటమే ఒకటే మార్గం అని తెలిపారు కె.వికే శాస్త్రవేత్త వేణుగోపాల్ మాట్లాడుతూ హార్టికల్చర్ పూలతోటల పెంపకం వల్ల రైతులకు అనేక లాభాలు ఉన్నాయని వాటికి సహకారం అందించడానికి మేము అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రముఖ డాక్టర్ బి.ఎన్ రావు మాట్లాడుతూ రైతులు అష్ట కష్టాల్లో ఉన్నారని వారు ఆదుకోవాల్సిన మన బాధ్యత ఉందని తెలిపారు. రైతు నాయకులు మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి వల్ల లాభాలు



పొందవచ్చని తెలిపారు. అధ్యక్షులు నేలమడుగు శంకరయ్య మాట్లాడుతూ తాము చింతకుంటలో ఎక్కువగానే విజయవంతంగా నడుపుతున్నామని అదే దారిలో మిగతా గ్రామ రైతులు కూడా సంఘటితం కావాలని తెలిపారు కార్యక్రమంలో ఎఫ్ఈఓ అధ్యక్షులు పలువురు రైతు నాయకులు పాల్గొని రైతునుద్దేశించి అనేక సలహాలు సూచనలు ఇచ్చారు

ఈరోజు కిసాన్ గ్రామీణ మేల రైతు సాధికారకతకై రైతు పంటలకు లాభ సాటి ధర ఆ ధర రైతు పొందుటకై చట్టబద్ధత అలాగే రైతు పంట నష్టపోతే ఆ పరిణామంలో పరిహారం అలాగే ప్రతి గ్రామంలో కూడా ఒక ఎఫ్ఈఓ ఏర్పాటు చేసి రైతులను సంగతి తపరచడం మరియు వృద్ధాప్య రైతులకు ఎలాంటి షరతులు లేకుండా పెన్షన్ చెల్లించడం లాంటి తీర్మాలను ఈరోజు కిసాన్ గ్రామీణ మేళాలో రైతులు ఆమోదించారు.

ఈ కార్యక్రమంలో దాదాపు 20 ఎపిఓల అధ్యక్షులు ఉత్తర తెలంగాణకు సంబంధించిన పలువురు రైతు నాయకులు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.

## జనగణన తొలి విడతకు రంగం సిద్ధం

**తెలుగు వెలుగు ఢిల్లీ ప్రతినిధి డిసెంబర్ 26, 2025**

**ఏప్రిల్ నుంచి ఇళ్ల వివరాల సేకరణ**

దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో జరగనున్న జనగణనకు రంగం సిద్ధమైంది. జనాభా లెక్కింపునకు సంబంధించిన ప్రీ-టెస్ట్ ప్రక్రియ ముగిసింది. జనగణన తొలి విడతలో భాగంగా 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు దేశంలోని ఇళ్ల వివరాలను సేకరించనున్నారు. దీన్ని ‘గృహాల లిస్టింగ్, గణన’ ప్రక్రియ అంటారు. యావత్ దేశంలోని ఇళ్ల వివరాలను ఎలా సేకరించాలి? ఇందుకోసం ఏ విధమైన మార్గదర్శకాలను అనుసరించాలి? మానవ వనరులను ఎలా మోహరించాలి? అనే దానిపై ప్రీ-టెస్ట్‌లో ముమ్మర కసరత్తు చేశారు. పారదర్శకంగా ఇళ్ల వివరాల సేకరణకు అనుసరించాల్సిన మార్గాలపై అన్ని రాష్ట్రాలు, జిల్లాలు, ఉప జిల్లాల స్థాయిలోని అధికార వర్గాలతో లోతుగా చర్చించారు. ఇళ్ల సమాచారాన్ని సేకరించడానికి లక్షలాది మానవ వనరులను మోహరించడంపైనా సమగ్ర ప్రణాళికను సిద్ధం చేశామని అధికార వర్గాలు వెల్లడించాయి. డిసెంబరు ప్రారంభంలోనే ప్రీ-టెస్ట్ ముగిసిందని తెలిపాయి. దీన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరినీ భారతదేశ రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ అభినందించారని పేర్కొన్నాయి.

### తొలి విడతకు కార్యాచరణ ప్రణాళిక

‘గృహాల లిస్టింగ్, గణన’ కోసం ఏప్రిల్ నుంచి దేశంలోని ప్రతీ ఇంటిని క్షేత్రస్థాయి సిబ్బంది ఎలా చేరుకోవాలి? ఇంటి యజమానులను ఏయే ప్రశ్నలు అడిగి, ఎలాంటి సమాచారం సేకరించాలి? మొబైల్ యాప్‌ను ఎలా వాడాలి? డిజిటల్‌గా సమాచారాన్ని నమోదు చేసే క్రమంలో దోహదపడే భద్రతా ఫీచర్లు ఏమిటి? సిబ్బందిని రాష్ట్ర, జిల్లా, ఉప జిల్లా స్థాయుల్లో ఎలా వినియోగించాలి? అధికారులు ఎలా సమన్వయం చేసుకోవాలి? అనే అంశాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవడానికి ఇటీవలే జరిగిన ప్రీ-టెస్ట్ ప్రక్రియ దోహదపడిందని అధికార వర్గాలు తెలిపాయి.

### ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఆర్‌జీఐ కీలక నిర్ణయాలు

ప్రీ-టెస్ట్ సందర్భంగా చాలా అంశాలపై ఫీడ్‌బ్యాక్‌ను సేకరించారు. అన్ని స్థాయిల అధికారులు తమ ఫీడ్‌బ్యాక్‌ను ఇచ్చారు. వాటన్నింటిపై అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సెన్సస్ డైరెక్టర్ల సమక్షంలోనే సమీక్ష జరిగింది. అందరి నుంచి సలహాలు, సూచనలను స్వీకరించారు. ‘గృహాల లిస్టింగ్, గణన’ ముగిశాక రెండో విడత జనగణన మొదలవుతుంది. ఇందులో భాగంగా మనదేశంలోని మంచుమయ ప్రాంతాల్లో జనాభా లెక్కల ప్రక్రియను 2026 సెప్టెంబరు నుంచి అక్టోబరు 1 వరకు నిర్వహిస్తారు. మంచుమయ ప్రాంతాల జాబితాలో జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ ఉన్నాయి. దేశంలోని అన్ని ఇతర ప్రాంతాల్లో జనగణన 2027 ఫిబ్రవరి నుంచి మార్చి 1 వరకు జరుగుతుంది.

# వేగంగా గురుకుల ప్రవేశాలు

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 26,2025**

**– ఐదోతరగతికి దరఖాస్తు గడువు జనవరి 21**

రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాల్లో 2026-27 ప్రవేశాలను విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి చేయాలని సంక్షేమ గురుకుల సొసైటీలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. పాఠశాల, ఇంటర్, డిగ్రీ కళాశాలల ప్రవేశాల్లో గతంలో మాదిరి జాప్యం లేకుండా ఫలితాలు వెలువడిన వెంటనే వేగంగా ప్రవేశ ప్రక్రియ చేపట్టనున్నాయి. ఈమేరకు కార్యాచరణ సిద్ధం చేశాయి. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకుల సొసైటీల పరిధిలో 637 గురుకుల పాఠశాలల్లో ఐదోతరగతిలో 51,408 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటు 6, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీ కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్ష గురుకుల సెట్-2026 వెలువడింది. ఈ దరఖాస్తుల గడువు జనవరి 21. ఎస్సీ గురుకుల సొసైటీ ఇప్పటికే దరఖాస్తులు స్వీకరిస్తోంది. పాఠశాలలు, కళాశాలల్లో సీట్ల భర్తీకి ప్రకటన జారీ




చేసేందుకు మైనార్టీ గురుకుల సొసైటీ సిద్ధమైంది. మొత్తం ప్రవేశాలన్నీ మే నెలాఖరు లేదా జూన్ రెండోవారం నాటికి పూర్తి చేయాలని సొసైటీలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.

**– మార్కుల ఆధారంగా ఇంటర్‌లోకి..**

ఐదోతరగతిలో ఒకసారి ప్రవేశం పొందితే విద్యార్థుల ప్రతిభ, సీట్ల సంఖ్య ఆధారంగా పది తర్వాత ఇంటర్, డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సులు కూడా ఉచితంగా చదువుకునే అవకాశం లభిస్తుంది. ఐదోతరగతి ప్రవేశ పరీక్షను 2026 ఫిబ్రవరి 22న నిర్వహించనున్నారు. మార్చిలో ఫలితాలు వెల్లడించి, పూర్వజిల్లాను యూనిట్‌గా తీసుకుని సీట్లు భర్తీ చేయనున్నారు. ఈ సొసైటీల్లోని దాదాపు 70వేల ఇంటర్ సీట్లను పదోతరగతి మార్కుల ప్రాతిపదికన భర్తీ చేయాలని నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో పదోతరగతి పూర్తిచేసిన విద్యార్థులకు ఆప్షన్లు ఇచ్చి, మార్కుల ఆధారంగా సీట్లు కేటాయించనున్నారు. ఇలా భర్తీ చేయగా మిగిలిన సీట్లను ఇతర విద్యార్థులకు మెరిట్ ప్రాతిపదికన కేటాయిస్తారు. డిగ్రీ గురుకుల కళాశాలలో సీట్లను ప్రవేశ పరీక్షతో భర్తీ చేయాలని సొసైటీలు నిర్ణయించాయి.

## పరకామణి చోరీ కేసులో కీలక పరిణామం

## నిందితుడు రవికుమార్ ఆస్తులపై హైకోర్టుకు ఎసిబి నివేదిక

**తెలుగు వెలుగు అమరావతి,డిసెంబర్26**

తిరుమల తిరుపతి దేవస్థానం పరకామణిలో జరిగిన చోరీ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించిన నిందితుడు రవికుమార్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులపై ఏసీబీ ఒక మధ్యంతర నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికను ఏసీబీ డీజీ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సమర్పించారు. ఈ నివేదికను స్వీకరించిన ఏపీ హైకోర్టు, దానిని సవివరంగా పరిశీలించిన అనంతరం తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేసింది. అలాగే ఈ

వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవసరం ఉందా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని సీఐడీకి న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. పరకామణిలో జరిగిన చోరీ వ్యవహారంపై హైకోర్టులో ఈరోజు విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు చాలా వరకు పూర్తి అయ్యిందని, అయితే కొన్ని అంశాలపై ఇంకా విచారణ మిగిలి ఉందని పేర్కొన్నారు. అలాగే సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం, ఈ కేసులో పరిస్థితుల ఆధారంగా మరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవకాశం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ అంశాన్ని కూడా సీఐడీ పరిశీలించాలని సూచించింది. కేసుకు సంబంధించిన తదుపరి విచారణను జనవరి 5వ తేదీకి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. అప్పటికి ఏసీబీ నివేదికపై పూర్తి స్థాయిలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ఈ పరిణామాలతో టీటీడీ పరకామణి చోరీ కేసు మరింత కీలక మలుపు తిరగనుంది. రాబోయే రోజుల్లో చట్టపరంగా మరిన్ని నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది.

# రష్యాలో క్లీనర్లుగా భారత సాఫ్ట్ వేర్ ఇంజినీర్లు!

**తెలుగు వెలుగు ఇంటర్నెట్ డెస్క్ డిసెంబర్ 26,2025**

పెద్ద కంపెనీల్లో ఉద్యోగం మానేసి రష్యాలో మన దేశానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజినీర్లు చీపురు చేతబట్టి రోడ్లు ఊడుస్తున్నారు. అదేంటని ఆశ్చర్యపోతున్నారా? మీరు చదివింది నిజమే. సాఫ్ట్ వేర్ ఇంజినీర్ ఉద్యోగం కన్నా క్లీనర్ గా చేస్తేనే ఎక్కువ జీతం వస్తున్నదని, అందుకే పని ఏదైతేనేం.. పైసలు ముఖ్యం అని వారు తెగేసి చెబుతున్నారు. రష్యాలో క్లీనర్ ఉద్యోగాలకు భారీగా కొరత ఉండటంతో పుతిన్ సర్కారు భారీగా వేతనాలు అందిస్తున్నది. వీధుల్లో చీపురుతో ఊడుస్తూ కన్పించిన 26 ఏండ్ల ముఖేశ్ మండల్ ను మీడియా ప్రశ్నించగా, మైక్రోసాఫ్ట్ అనుబంధ సంస్థలో సాఫ్ట్ వేర్ డెవలపర్ గా పనిచేస్తున్న తాను ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి స్వీపర్ గా చేరానని తెలిపాడు. ఎందుకంటే స్వీపర్ గా తనకు నెలకు రూ.1.1 లక్షల జీతం వస్తున్నదని, ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తుండటంతో తన జీతమంతా మిగిలిపోతున్నదని తెలిపాడు. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ జీతం కన్నా ఇది ఎక్కువని పేర్కొన్నాడు. తనతో పాటు భారత్ నుంచి వచ్చిన 19-43 ఏండ్ల వయసు గల 17 మంది కూడా ఇక్కడ క్లీనర్లుగానే పనిచేస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

తెలుగు-వెలుగు

శనివారం డిసెంబర్ 27 2025

# పాక హనుమంతు (గణేష్ ఉయికె) 2022 నవంబర్ లో తల్లికి రాసిన ఉత్తరం

(డిసెంబర్ 25న ఒడిషాలోని కాంథమాల్ అటవీ ప్రాంతంలో పోలీసులు హత్య చేసిన మావోయిస్టు కేంద్ర నాయకుడు పాక హనుమంతు అముద్రిత రచన ఇది. ఆయన మరణానంతరం అభ్యమైంది. 2022 సెప్టెంబర్‌లో తన తండ్రి మరణించాడనే వార్త విని ఆయన ఈ రచన చేసినట్లు ఇందులోని ఆధారాలనుబట్టి తెలుస్తోంది. ఆయన తల్లి కూడా ఆ తర్వాత దుర్భర దారిద్ర్యంలో, అనారోగ్యంతో, వయో భారంతో మరణించింది. ఇంతకూ ఈ లేఖ జీవించి ఉన్నప్పుడు ఆ తల్లికి చేరిందో లేదో తెలియదు. కొడుకు ఉత్తరంతో సుదీర్ఘ నిరీక్షణ భారం నుంచి ఆమెకు సాంత్వన కుదిరిందో లేదో తెలియదు. ఆయన మరణ సందర్భంలో కూడా ఒక ప్రముఖ దిన పత్రిక దీన్ని ప్రచురించకుండా తిరస్కరించినప్పటికీ, పాఠకులకు ఇది చేరాలని భావిస్తూ.. అవని )

**ప్రియమైన అమ్మా**

%ఈ విషాద సమయం ఇలా వస్తుందనుకోలేదు. 90 సంవత్సరాల వయసులో నాన్న సెప్టెంబర్ 30, 2022న మనల్ని వదిలి వెళ్లిపోయాడనే దుఃఖకరమైన సమాచారాన్ని పేపర్లో చూశాను. నేను మిమ్మల్ని విడిచి విప్లవ పథంలో అడుగు పెట్టాక నాన్న మరణ వార్తతో నాకు నాలుగు దశాబ్దాల కిందటి విషయాలన్నీ గుర్తుకు వచ్చాయి. నీతో, నాన్నతో, మన కుటుంబసభ్యులతో, ఊళ్లో వాళ్లతో గడిపిన రోజులన్నీ నా మనసులోకి వచ్చాయి. నేను విప్లవంలోకి రావడానికి ముందు మీ అందరి ప్రేమతో, వాత్సల్యంతో జీవించడం వల్లే ఇప్పుడు ఇలా నేను ఎంచుకున్న మార్గంలో నడవగలుగుతున్నానని అనిపించినప్పుడల్లా మీ అందరి మీదా మరింత గౌరవం కలుగుతోంది. ముఖ్యంగా నాన్న నా కోసం, నా తోబుట్టువుల కోసం, మన ఇంటి కోసం ఎంతో కష్టపడ్డాడు. ఈ దేశంలో సగటు మానవులందరూ అలా జీవిస్తున్నవారే. అందులోని బాధ్యత, ప్రేమ, శ్రమ చేసే సుగుణం చాలా గొప్పవి.

చిన్నప్పుడు మా తాత పుల్లయ్య, నాయనమ్మ పెద్దమ్మ ఒడిలో ఆటలాడుకున్న రోజులు నా బాల్యమంత సజీవమైనవి. నాన్న మోటగొట్టి, పొలం, చెలక దున్ని, పెంటకొట్టివిత్తనాలు వేసి పంటలు పండించేవాడు కదా. ఆయన చేసిన కష్టమంతా నీదే. మీ ఇద్దరు కడు బీదతనంతో మమ్మల్ని సాదడానికి అప్పులు చేసి ఎన్ని కష్టాలు పడ్డారో కదా. అంత శ్రమ చేసినా ఆ రోజుల్లో మన కుటుంబమంతా పస్తులు వున్న రోజులూ ఉన్నాయి. నాకు అవన్నీ చెరగని జ్ఞాపకాలే. ఈ దేశంలో మన లాంటి ఎన్నో కుటుంబాలు అట్లా బతుకుతున్నవే. మీరు కడుపు కట్టుకొని మమ్మల్ని సాదిన తీరు నాకు ఎప్పుడూ గుర్తు వస్తుంటుంది. తల్లిదండ్రులందరూ ఎవరైనా, ఎక్కడైనా ఇట్లాగే ఉంటారని నాకు ఆ తర్వాత చాలాసార్లు అనుభవంలోకి వచ్చింది. అంత కష్టంలో కూడా మీకు భవిష్యత్‌పై గొప్ప ఆశ ఉండేది. బహుశా మన సొంత జీవితంలో మీరు చూసిన ఆశే నాకు మానవాళి మీద, ఈ దేశ చరిత్ర మీద ఆశావాదంగా మారింది కావచ్చు. అందుకే నీవూ, నాన్నా ఆ రోజుల్లో చెప్పిన మాటలు నేనెన్నటికీ మరువలేను.

ఇంటి పెద్దకొడుకుగా నాపై మీరు చూపిన అమితమైన ప్రేమ, వాత్సల్యం, నమ్మకం నన్ను నా విప్లవ పంథాలో సదా రాటుదేలుస్తున్నాయి. ఆ రోజుల్లో నేను చదువుకోడానికి మన ఊరు నుండి నల్లగొండ టౌన్‌కు వెళ్లడానికి బస్ కిరాయికి కూడా డబ్బులు లేకపోతే నీవు రెండు రోజులు నాట్ల కూలికి పొయ్యి తెచ్చి ఇచ్చిన డబ్బులతో నేను బయల్దేరాను. నేను పై చదువులు చదివి ఏదైనా కొలువు చేసి కుటుంబాన్ని సాదుతానని మీరు అందరు అమ్మనాన్నల్లాగే అనుకున్నారు. కానీ, నేను విప్లవ మార్గం ఎంచుకున్నాను. అయితే నేను ఆ బాధ్యతల నుండి తప్పుకోలేదని, సరైన దారిలోనే ఉన్నానని మీరు ఆ తర్వాతైనా అర్థం చేసుకున్నారని తెలిసి చాలా సంతోషించాను.

నేను ప్రాథమిక చదువులు చదువుతున్న రోజుల్లో తాత పుల్లయ్య తాను నలభయ్యవ దశకంలో నల్లగొండ జిల్లలో జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న అనుభవాలను చెప్పేవాడు. ఆ రోజుల్లో గ్రామాల్లో కొనసాగుతున్న దొరల దౌర్జన్యాలను, దోపిడి పీడనలను, వెట్టిచాకిరీని ఆయన కళ్ళకుకట్టినట్టుగా చెప్పేవాడు కదా. ఆనాడు కమ్యూనిస్టు గెరిల్లాలను అణచడానికి నైజాం పోలీసు బలగాలు, రజాకార్ల దాడులు, నెహ్రూ, పటేల్ నాయకత్వంలోని భారత సైన్యం నల్లగొండ జిల్లాను ఎట్లా చుట్టుముట్టినవో చెప్పేవాడు. గ్రామాలలో పేదల ఇండ్ల దహనం, లూటీలు, దౌర్జన్యాలు, మహిళలపై కొనసాగించినఅత్యాచారాలు ఒక్కొక్క ఘటనను వివరంగా చెప్పేవాడు.

మన పల్లెల్లో తాతలాగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న అనుభవం ఉన్న పెద్దలు ఎంతో మంది ఉన్నారని నాకు కాస్త పెద్దయ్యాక తెలిసింది. అట్లాగే ఆనాటి విప్లవ వారసత్వాన్ని, వేలాది మంది అమరుల త్యాగాలనూ ఎత్తి పడుతూ నక్సల్బరి, శ్రీకాకుళ పోరాట యోధులు కొనసాగుతున్నారని తెలుసుకున్నాను. అంతగా తాత తన పోరాట అనుభవాలతో నా మీద చెరగని ముద్ర వేశాడు.

ఆయన మాటల వల్ల నా యవ్వన కాలంలో నేను సమాజంలో జరుగుతున్న దోపిడి, అసమానతల గురించి సీరియస్‌గా ఆలోచించే అవకాశం కలిగింది. విప్లవ రాజకీయాలతో ప్రభావితమై రాడికల్ విద్యార్థి సంఘంలో సభ్యుడిగా చేరి జిల్లా కమిటీలో వుంటూ పనిచేశాను. 1981లో కాలేజీలో డిగ్రీ చదువుతూ కాలేజీ చదువులను మధ్యలో వదిలేసి, మనలాంటి పేద ప్రజల బతుకులు బాగుపడాలని, కోట్లాది పేద రైతులను, మీలాంటి తల్లి దండ్రులను, ప్రజలను దోపిడి పీడనల నుండి, మహిళలను పితృస్వామ్యం అణిచివేతల నుండి అత్యాచారాల నుండి, విముక్తి చెయ్యాలనే ఒక న్యాయమైన ఆలోచనతో విప్లవోద్యమంలోకి వెళ్లాను. నీవూ నాన్న అందించిన నిజాయితీ, శ్రమ చేసే తత్వం, తాత అందించిన పోరాట అనుభవాలు నన్ను ఇప్పటికీ నడిపిస్తున్నాయి. మీరు నేర్పిన మానవీయ విలువలు సామాజిక విలువలుగా, విప్లవ ఆదర్శాలుగా, విప్లవాచరణగా నాలో మారాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను. స్వార్థం లేకుండా జీవించాలనే విలువ నా విప్లవ ప్రస్థానాన్ని నిత్యం గట్టిబరుస్తున్నాయి.

ఈ నలభై ఏళ్లలో పోలీసు బలగాలు అనేకసార్లు మన యింటిపై దాడులు చేసి మిమ్మల్ని ఇబ్బంది పెట్టినట్లు నేను తెలుసుకున్నాను. ముఖ్యంగా నాన్నను చండూర్ పోలీసు స్టేషన్ తీసుకెళ్లి నా ఆచూకి కోసం అవమానపరుస్తూ హింసించారు. నన్ను లొంగిపొమ్మని పత్రికా ముఖంగా ప్రకటించాలని నాన్నను ఎన్నోసార్లు వేధించినప్పటికీ ఆయన తలవంచలేదు. ఒక విషయంలో స్పష్టత ఉంటే ఎన్ని కష్టాలు వచ్చినా దాని కోసం నిలబడి ఉండాలనే విలువను ఆయన తన సొంత జీవితంలో పాటించాడు. నా వల్ల వచ్చిన నిర్బంధాన్ని తట్టుకొనే విషయంలోనూ కొనసాగించాడు. కార్మికులు, రైతులు, దళితుల, మహిళల విముక్తి కోసంవిప్లవకారునిగా నా కొడుకు పని చెయ్యడాన్ని గర్వంగా భావిస్తున్నానని ధైర్యంగా చెప్పేవాడని తెలుసుకొని నేను ఉప్పొంగిపోయాను. మీవంటి తల్లిదండ్రులు ఈ దేశంలో వేల, లక్షల మంది ఉన్నారు. దేశవ్యాపితంగా విప్లవోద్యమం పురోగమించడంలో వీలాంటి తల్లిదండ్రుల ఆకాంక్షలు కూడా భాగం. అలాంటి ఆలోచనలతోనే నాన్న తన తుది శ్వాస వదిలి ఉంటాడని నేను ఊహించగలను.

ఈ రోజు అనేక మంది విప్లవకారులు తమ ప్రియమైన తల్లిదండ్రులను తోడబుట్టిన వాళ్లను తలచుకోవడమే తప్ప కలుసుకోలేని విధంగా దోపిడీ రాజ్యం నిర్బంధం విధించింది. విప్లవకారులను హత్య చెయ్యడానికి తహతహలాడుతూ తలలకే కాదు మేం ధరించిన ఆయుధాలకూ బహుమతులు ప్రకటించింది. అనేక కుట్రలు, కూహకాలతో దేశవ్యాప్తంగా ఆల్‌ఔట్ వార్ కొనసాగిస్తున్నది. బీహార్-జార?ండ్ మొదలుకొని దండకారణ్యం, ఒడిశా, తెలంగాణ వరకూ దాదాపు 7 లక్షల పోలీసు, కమాండోలు, అర్ధ సైనిక బలగాలను మోహరించి కార్పెట్ సెక్యూరిటీని విస్తరింప చేస్తూ దేశవ్యాప్తంగా విప్లవోద్యమాన్ని 2022 వరకు సమూలంగా నిర్మూలించాలని ఆపరేషన్ సమాధాన్ పేరుతో బహుముఖ దాడులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాయి. పట్టణ ప్రాంతాల్లో ప్రజాస్వామిక, అభ్యుదయ, విప్లవ ప్రజాసంఘాల నాయకులపై మేధావులపై, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అణచివేత ప్రయోగిస్తున్నది. తెలంగాణ ప్రభుత్వంతో సహా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంతో మిలాఖత్ అయి అర్బన్ నక్సలైట్ల పేరుతో వాళ్లను నిర్బంధిస్తున్నాయి. దేశీయ, విదేశీ కార్పొరేట్ సంస్థల దోపిడీ కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఈ విధానాలను వ్యతిరేకిస్తూ పోరాడుతున్న ఆదివాసుల మీద అర్ధ సైనిక బలగాలను, పోలీసు కమాండోలు యుద్ధం చేస్తున్నాయి. డ్రోన్ల ద్వారా బాంబులను గుమ్మరిస్తున్నారు. ఈ ఫాసిస్టు నిర్బంధం మూలంగా రక్తసంబంధీకులు మరణించిన సందర్భంలో కూడా మేం మిమ్మల్ని కలవలేకపోతున్నాం. విప్లవకారులు అమరులైనప్పుడూ, వాళ్ల రక్త సంబంధీకులు చనిపోయినప్పుడూ ఎందరో ప్రజలు, ప్రజాసంఘాల సభ్యులు కలిసి అంతిమ వీడ్కోలు పలికే సంప్రదాయం చాలా ఏళ్లుగా కొనసాగుతున్నది. నాన్నను కూడా అట్లే గౌరవంగా సాగనంపారని తెలిసి ఈ విషాదంలో కూడా సంతోషం కలిగింది. వాళ్లందరికీ విప్లవాభివందనాలు తెలియజేస్తున్నాను. ఉంటాను..

**నీ బిడ్డ**
**పి. హనుమంతు**
**కేంద్ర కమిటీ సభ్యుడు**
**15 నవంబర్, 2022**

# ఎపిలో పలువురు మున్సిపల్ కమిషనర్ల బదిలీ

## 11మందికి కొత్తగా పోస్టింగ్‌లు ఇచ్చిన ప్రభుత్వం

**తెలుగు వెలుగు అమరావతి,డిసెంబర్ 26:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపల్ పరిపాలన విభాగంలో కీలక బదిలీలు చోటుచేసుకున్నాయి. ఏపీ సర్కార్ మొత్తం 11 మంది మున్సిపల్ కమిషనర్లకు సంబంధించిన బదిలీలు, కొత్త పోస్టింగ్స్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కూటమి సర్కార్ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీలతో పలు పట్టణాల్లో పరిపాలనా మార్పులు అమల్లోకి వచ్చాయి. ఈ బదిలీలతో మున్సిపల్ పరిపాలనలో సమర్థత పెంచడం, పట్టణ అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. వివిధ పట్టణాల్లో కొత్త అధికారుల నియామకంతో పరిపాలనా వ్యవస్థలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. కొత్త బదిలీల్లో భాగంగా పార్వతీపురం మున్సిపల్ కమిషనర్‌గా డి. పావనిని నియమించింది.. అనంతపురం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌గా ఎం. అంజయ్యకు పోస్టింగ్ ఇచ్చింది.

తిరుపతి అదనపు మున్సిపల్ కమిషనర్‌గా యు. శారదాదేవిని నియమించింది. పెడన మున్సిపల్ కమిషనర్‌గా డి. కొండయ్య బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రొద్దుటూరు మున్సిపల్ సహాయ కమిషనర్‌గా ఎం. మంజునాథ్ గౌడ్‌ను నియమించింది. చీరాల మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న అబ్దుల్ రషీద్‌ను బదిలీ చేసింది. ఆయన స్థానంలో డేనియల్ జోషెఫ్‌ను చీరాల మున్సిపల్ కమిషనర్‌గా నియమించింది.

నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ ఎస్. బేబీని మత్స్యశాఖ రెవెన్యూ విభాగానికి కేటాయించింది. నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్‌గా జి. వెంకటరామిరెడ్డిని నియమించింది. కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా పి. శ్రీధర్‌ను నియమించింది. ప్రస్తుతం కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న పి. కృష్ణమోహన్ రెడ్డిని జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ లో రిపోర్ట్ చేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# సంక్రాంతికి రైతుభరోసా!

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 26,2025**

**- యాసంగి పెట్టుబడి సాయానికి రూ.9 వేల కోట్లు**
**- జనవరిలో సాగు ముమ్మరం అప్పుడే నగదు బదిలీ**
**- సరైన సమయంలో సాగు ఖర్చులకు పనికొచ్చేలా పంపిణీ**
**- రైతులు, పంటల డేటా సిద్ధం చేస్తున్న వ్యవసాయశాఖ**
**- ఉపగ్రహ చిత్రాల ద్వారా సాగు భూముల పరిశీలన**
**- సాగుకు యోగ్యం కాని భూములను పథకం నుంచి మినహాయించే అవకాశం**
**- అసెంబ్లీ సమావేశాల సమయంలో రైతు భరోసాపై మరింత స్పష్టత!**

యాసంగి రైతు భరోసా సాయం పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. గత వానాకాలం సీజన్‌లో 9 రోజుల్లోనే సుమారు రూ.9 వేల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి రికార్డు సృష్టించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఇప్పుడూ అదే తరహాలో పంపిణీ చేసేందుకు సిద్ధమవుతోంది. డిసెంబరు నెలలో కొన్ని జిల్లాల్లో యాసంగి సాగు ప్రారంభమైనా జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా సాగు ముమ్మరం కానుంది. ఈ క్రమంలో సరైన సమయంలో సాగు ఖర్చులకు పనికొచ్చేందుకు వీలుగా.. సంక్రాంతి కానుకగా పెట్టుబడి సాయం అందించాలని భావిస్తోంది. రైతుభరోసా పథకం కోసం ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.18 వేల కోట్లు కేటాయించింది. రాష్ట్రవ్యాప్తంగా కోటిన్నర ఎకరాల మేర వ్యవసాయ భూములుండగా.. రెండు పంటలకు కలిపి ఎకరానికి రూ.12 వేల చొప్పున అందజేయనుంది. వానాకాలం సీజన్‌లో 69.40 లక్షల మంది రైతులకు రూ.8,744 కోట్లు పంపిణీ చేసింది. ఇప్పుడు యాసంగిలోనూ కాస్త అటూఇటూగా ఇదే స్థాయిలో నిధులు అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడి, ఆర్థిక శాఖకు ఆదేశాలు రాగానే చెల్లింపులు ప్రారంభించేలా కసరత్తు చేస్తున్నారు. జనవరి రెండో వారం నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేసి సంక్రాంతి పండుగ సమయంలో రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేసేలా చర్యలు చేపడుతున్నారు. ఈ నెల 29 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు మొదలవుతున్న నేపథ్యంలో.. సమావేశాలు ముగిసేలోపు రైతుభరోసా ఇచ్చే తేదీపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

### రైతులు, పంటల సాగు డేటా సేకరణ

వ్యవసాయశాఖ ఎప్పటికప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సాగు లెక్కలు నమోదు చేస్తోంది. వ్యవసాయ విస్తరణాధికారులు క్రాప్ బుకింగ్ పోర్టల్‌లో వివరాలు అప్‌లోడ్ చేస్తున్నారు. గత యాసంగి, వానాకాలం సాగు లెక్కలు, రైతుభరోసా చెల్లింపుల వివరాలను పరిశీలించడంతోపాటు.. ప్రస్తుత యాసంగి సీజన్‌లో ఎంత మంది రైతులకు, ఎన్ని ఎకరాలకు రైతుభరోసా చెల్లించాల్సి వస్తుంది? ఎకరానికి రూ.6 వేల చొప్పున మొత్తం అవసరమైన నిధులెన్ని అన్న వివరాలపై కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే వివరాలన్నీ ఆర్థిక శాఖకు సమర్పించేందుకు సిద్ధం చేస్తున్నారు.

### ఉపగ్రహ చిత్రాల ద్వారా పంటల సర్వే..

రాష్ట్రంలో కోటిన్నర ఎకరాలకుపైగా వ్యవసాయ భూముల జాబితాలో ఉన్నాయి. అందులో కొండలు, గుట్టలు, రాళ్లు, రప్పలతో కూడిన బీడు భూములు, స్థిరాస్తి వెంచర్లు కూడా ఉన్నాయి. పంటల సాగుకు వీలుకాని ఈ భూములను రైతు భరోసా నుంచి మినహాయించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి సంబంధించి గతంలోనే మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుచేసి... రైతులు, రైతుసంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, వ్యవసాయరంగ నిపుణుల నుంచి అభిప్రాయాలు కూడా సేకరించింది. అయినా గత వానాకాలం సీజన్‌లో దాదాపు మొత్తం విస్తీర్ణానికి రైతుభరోసా చెల్లించింది. అందులో సాగు యోగ్యంకాని సుమారు 5 లక్షల ఎకరాలకు పెట్టుబడి సాయం అందినట్టు అంచనా. ఈ క్రమంలో సాగు భూములను, సాగు యోగ్యంకాని భూములను పక్కాగా ధ్రువీకరించడానికి ఉపగ్రహ చిత్రాల(శాటిలైట్ ఇమేజ్ మ్యాపింగ్) ద్వారా సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. జయశంకర్ వ్యవసాయ వర్సిటీకి ఈ బాధ్యత అప్పగించింది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక రైతుభరోసా నిధులను జమ చేయనున్నట్టు తెలిసింది.

# ‘సంక్షేమం’లో సర్కారోళ్లు!

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 26,2025**

**» ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూనే అక్రమంగా సంక్షేమ పథకాల ఫలాలు**
**» అనర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నట్టు తేల్చిన ఆధార్ లింకేజీ**
**» ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇళ్ల సోషల్ ఆడిట్ వివరాలు, ఉద్యోగుల ఆధార్‌తో సరిపోలిన వైనం**
**» నాలుగు పథకాల్లోనే ఇలా 37 వేల మంది పథకాలు అందుకున్నట్లు వెలుగులోకి..**
**» జాబితాలో లెక్చరర్లు, అర్చకులు, వీఆర్వో, వీఆర్ఏలు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు**
**» చేయూత పథకంలోనే 15 వేల మందికి పైగా లబ్ధిదారులు**
**» పలు పథకాల్లో లక్షల సంఖ్యలో లబ్ధి పొందుతున్నట్లు అంచనా...**
**» ఈ వ్యవహారంపై ప్రభుత్వానికి ఆర్థిక శాఖ నివేదిక**
**» ఆదాయ పరిమితికి లోబడి పథకాలు పొందిన వారి విషయంలో నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి**
**» అన్ని పథకాలపై ఆడిట్ నిర్వహణకు ప్రభుత్వం ఆదేశించే అవకాశం**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అనర్హులకు చేరుతున్నాయా? వేల సంఖ్యలో సంపన్నులు కూడా లబ్ధిదారుల జాబితాలో ఉన్నారా? అందులో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారా? అంటే అవుననే సమాధానం వస్తోంది. ఇటీవల వెల్లడైన నివేదికలు ఈ అనుమానాలను బలపరుస్తున్నాయి. ఇటీవల ప్రభుత్వం సేకరించిన ప్రభుత్వ ఉద్యోగుల ఆధార్ వివరాలు.. ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాల లబ్ధిదారుల వివరాలతో సరిపోలినట్లు తేలింది. 800 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు సంక్షేమ పథకాలను కూడా తీసుకుంటున్నారని నామమాత్రపు సర్వేలో వెల్లడైన నేపథ్యంలో అన్ని సంక్షేమ పథకాలపై నిశిత పరిశీలన జరిపేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సామాజిక పింఛన్లతోపాటు ఇతర అన్ని సంక్షేమ పథకాలపై ఆడిట్ నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

### నాలుగు చోట్ల.. నిశిత ఆడిట్

వివిధ వర్గాల పేదలు, నిర్దేశిత కేటగిరీలకు చెందిన నిజమైన లబ్ధిదారులకు దక్కాల్సిన సంక్షేమ పథకాల ఫలాలు పలువురు ప్రభుత్వ అధికారులు మొదలు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఇంటికి చేరుతున్నాయి. ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయి జీతాలు, అలవెన్స్‌లు పొందుతున్న 478 మంది రెగ్యులర్ ఉద్యోగులు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ వేతనాలు పొందుతున్న 338 మంది సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నట్టు తాజాగా గుర్తించారు. ఈవిధంగా పలు సంక్షేమ పథకాల ప్రయోజనం పొందుతున్న వారిలో అధిక మొత్తాల్లో వేతనాలు, అలవెన్స్‌లు పొందుతున్న అధికారులు, ఉద్యోగులతోపాటు లగ్జరీ కార్లు, మూడంతస్తుల భవనాలు, పెట్రోల్ బంక్‌ల యజమానులు కూడా ఉండటం ఆశ్చర్యం గొలుపుతోంది. అదికూడా కేవలం కరీంనగర్, సూర్యాపేట మున్సిపల్ కార్పొరేషన్లు, ఆదిలాబాద్ జిల్లా మావల గ్రామం, వనపర్తి జిల్లా ఆత్మకూరులో ప్రభుత్వపరంగా నిర్వహించిన ‘పైలెట్ ఆడిట్’లోనే ఇంతమంది అనర్హులు సంక్షేమ పథకాల ప్రయోజనం పొందుతున్నట్టు తేలింది.

### మరింత లోతుగా పరిశీలన చేస్తే...

ప్రధానంగా సామాజిక పెన్షన్ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న అవకతవకలు మచ్చుకు కొన్ని బయటపడ్డాయి. మొత్తంగా.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల డేటాను వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల డేటాతో లింక్ చేసి ఆధార్ సమాచారాన్ని ‘క్రాస్ వెరిఫై’ చేసినప్పుడు... 37 వేల మందికిపైగా ఉద్యోగులు (రెగ్యులర్, గ్రాంట్ ఇన్ ఎయిడ్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఇతరులు కలిపి) ప్రయోజనం పొందుతున్నట్టుగా వెల్లడైంది.ప్రభుత్వ ఉద్యోగుల (కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సహా) ఆధార్ వివరాలను వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల డేటాబేస్‌తో సరిచూసినప్పుడు ఈ ఉద్యోగుల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇటీవల నిర్వహించిన ‘పైలెట్ ఆడిట్’ కేవలం ఉపరితలాన్ని మాత్రం స్పృశించినట్టుగా కొంత సమాచారం మాత్రమే బయటకు వచ్చిందని, మరింత లోతుగా పరిశీలన జరిపితే ఇతర పథకాల ద్వారా కూడా పలువురు ఉద్యోగులు ప్రయోజనాలు పొందే విషయం వెలికితీసే అవకాశం ఉందని అంటున్నారు.

### అక్రమంగా ‘చేయూత’

ఆధార్ కార్డుల పరిశీలన అనంతరం చేయూత పథకం సామాజిక పింఛన్ లబ్ధి పొందుతున్న ఉద్యోగుల వివరాలను కేటగిరీల వారీగా ప్రభుత్వానికి పంపారు. ఈ పథకంలో అంగన్ వాడీ హెల్పర్లు (1521), టీచర్లు (487), ఏఎన్ఎం (100), అర్చకులు (178), ఆర్టిజన్ (167), ఆశావర్కర్లు (1,280), కుక్‌లు (3,667), ఆయాలు (33), కండక్టర్లు (42), కాంట్రాక్టు టీచర్లు (35), డాటా ఎంట్రీ ఆపరేటర్లు (98), డ్రైవర్లు (68), ఫీల్డ్ అసిస్టెంట్లు (84), హోంగార్డులు (110), జూనియర్ లెక్చరర్లు (30), కామాటి (61), మౌజాం, ఇమాంలు (514), మల్టీపర్పస్ వర్కర్లు (2,263), అటెండర్లు (289), పబ్లిక్ హెల్త్ మేనేజర్లు (629), శానిటరీ సిబ్బంది (1145), పీజీటీలు (47), ఎస్‌జీటీ, టీజీటీలు (71), సెక్యూరిటీ గార్డులు (119), స్వీపర్లు (288), వీవోఏ (645), వీఆర్ఏ (164), వాచ్‌మెన్ (90) మంది కూడా ఉన్నారు. అలాగే, చాలా తక్కువ సంఖ్యలో వొకేషనల్ టీచర్లు, స్టాఫ్ నర్సులు, స్పెషల్‌పోలీస్ అధికారులు, స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ (సెకండ్ క్లాస్), లెక్చరర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, గెస్ట్ ఫ్యాకల్టీలు, డిగ్రీ లెక్చరర్లు, ప్రిన్సిపాళ్లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, ఆరోగ్య మిత్రలు కూడా ఉన్నారని వెల్లడైంది.

### వీరిలో ఎవరికి ఇవ్వాలి?

ఇలా పథకాలు పొందుతున్న వారిలో ఎక్కువ మంది ఆదాయ పరిమితికి లోబడి సంక్షేమ పథకాల్లో లబ్ధిదారులుగా ఎంపికైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఆయా పథకాలను పొందేందుకు అవసరమైన మేరకు వారి వేతనం లేని కారణంగా వీరు లబ్ధి పొందేందుకు అర్హులేననే చర్చ ప్రభుత్వ వర్గాల్లో జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆర్థిక శాఖ ప్రభుత్వానికి నివేదిక పంపింది. ఇందులో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, దినసరి కార్మికులు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, అర్చకులు, ఆర్జిజన్లు, కుక్‌లు, ఆశా వర్కర్లు, హోంగార్డులు, మౌజం, ఇమాంలు, వీఏవో, వీఆర్‌వోలు, ఎస్‌పీవోలు, పార్ట్‌టైం ఉద్యోగుల విషయంలో ఏం చేయాలో నిర్ణయం తీసుకోవాలని కోరింది.గ్రాంట్‌ఇన్ ఎయిడ్ రెగ్యులర్, మినిమమ్ టైమ్ స్కేల్, రాష్ట్ర ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగులు, టైంస్కేల్ పొందుతున్న ఇతర కేటగిరీల ఉద్యోగులకు మాత్రం ఆయా పథకాలను వెంటనే నిలిపివేయాలని కోరింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కూడా సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయించాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే ఆసరా పింఛన్లపై సోషల్ ఆడిట్ నిర్వహణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించగా, మిగిలిన సంక్షేమ పథకాలపైనా ఆడిట్ నిర్వహించే దిశలో ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది.

### ఉల్లంఘనలు ఇలా...

**» నెలకు రూ.లక్షకు పైగా జీతం పొందుతున్న అధికారులు, ఉద్యోగుల తల్లిదండ్రుల్లో కొందరు చేయూత పింఛన్లు పొందుతున్నారు.లి**
**» కార్లు, ట్రాక్టర్లు, సొంతిళ్లు ఉన్నవారూ ప్రయోజనాలు అందుకుంటున్నారు.**
**» డిజేబిలిటీ పింఛన్లు... వైకల్యం లేకపోయినా కొందరికి అందుతున్నాయి.**
**» 50 ఏళ్లు దాటని వారు కూడా వృద్ధాప్య పింఛన్లు పొందుతున్నారు.**